అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 12-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 328 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

రాజ్యాంగ విలువలపై

ఆర్ఎస్ఎస్ చీఫ్ దాడి

మోహన్ భగవత్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : సీపీఐ(ఎం)



న్యూఢిల్లీ : ముస్లింలపై విద్వేషాన్ని వెళ్లగక్కుతూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యల్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఆర్ఎస్ఎస్ వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ...9లో

తెలంగాణ తొలి మహిళా సీఎస్‌గా

శాంతికుమారి..

బీఆర్‌కే భవన్‌లో బాధ్యతల స్వీకరణ

- సీఎం సహా మంత్రులు, పలువురు ఉన్నతాధికారుల శుభాకాంక్షలు
- ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెడతా : శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ శాంతి కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. తద్వారా తెలంగాణ తొలి సీఎస్‌గా ఆమె ఘనత సాధించారు. సోమేశ్ కుమార్ ఉదంతం నేపథ్యంలో సీఎస్‌గా ఆమెను నియమిస్తూ సాధారణ పరిపాలనాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వెంటనే మధ్యాహ్నం 3.15 గంటలకు ఆమె బాధ్యలను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. 1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శాంతి కుమారి... ఎమ్మెస్సీ మెరైన్ బయాలజీ చదివి, అమెరికాలో ఎంబీఏ కూడా పూర్తి చేశారు. గత మూడు దశాబ్దాలుగా ఐఏఎస్‌గా పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్య రంగాలు, స్కిల్ డెవలప్‌మెంట్, అటవీశాఖల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల్లో రెండేండ్లపాటు పనిచేశారు. గతంలో నాలుగేండ్లపాటు సీఎం కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా, టీఎస్ ఐపాస్‌లో ఇండస్ట్రీ ఛేజింగ్ సెల్ స్పెషల్ సెక్రటరీగా కూడా ...2లో

కేంద్రం పెట్టదు..

అడుకోనివ్వదు

సాగునీటి ప్రాజెక్టులకు సహాయ నిరాకరణ పార్ట్-1

- పోయే పన్నులెక్కువ..వచ్చే రొక్కం తక్కువ
- కేసీఆర్ ప్రభుత్వం గరంగరం
- అప్పులకూ మోడీ సర్కారు ససేమిరా

కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని మోడీ సర్కారు వైఖరితో రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నది. తెలంగాణ నుంచి పోయే పన్నులెక్కువ కాగా, ఢిల్లీ నుంచి వచ్చే రొక్కం మాత్రం చాలా తక్కువగా ఉంటున్నది. అంతేగాక సాధారణ కేటాయింపులు సైతం అత్తెసరే. దీంతో గులాబీ ప్రభుత్వం కేంద్రంపై గుర్రుమంటున్నది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేంద్రం ఉత్తచేయి చూపిస్తుండటంతో సీఎం కేసీఆర్ తీవ్ర అసహనంలో ఉన్నారు.



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రతిష్టాత్మంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, ఇతర పథకాలకు ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలంటూ పలుమార్లు స్వయంగా సీఎం, మంత్రులు ప్రధాని మోడీతోపాటు ఇతర కేంద్ర మంత్రులనూ కలిశారు. పదే పదే వినతులూ ఇచ్చారు. అయినా కేంద్రం కనికరించలేదు. ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి ప్రతియేటా వచ్చే నిధులకు గండి కొట్టింది. రాష్ట్రాల ఆదాయాన్ని తన నియంత్రణలోకి తీసుకుని సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీసింది. కేంద్రం ఇవ్వకపోగా, అప్పులు చేయడానికి సైతం ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల పేర ఆటంకాలు సృష్టిస్తూ రాజకీయ కక్షకు ...9లో

ప్రాజెక్టులు-వ్యయం(రూ.కోట్లలో)

సంవత్సరం	కేటాయింపులు	ఖర్చు
2014-15	6489	8014.54
2015-16	11271.42	10933.57
2016-17	26625.32	15723.72
2017-18	25008.69	1 2994.27
2018-19	25000	956684
2019-20	8476.17	10521.44
2020-21	11043.36	11358.15
2021-22	16919.94 (రివైజ్డ్)	16919.94(రివైజ్డ్)
2022-23	22675.07	22675.07
మొత్తం	153508.97	118647.48

కేరళ తరహా సంక్షేమ బోర్డు

ఏర్పాటు చేయాలి

మోటర్ వాహన చట్టం-2019 రద్దు చేసి ఆర్టీసీని పరిరక్షించాలి

- పెండింగ్ వేతన ఒప్పందం అమలు చేయాలి
- రవాణా రంగ కార్మికులు ఐక్యంగా పోరాడితే హక్కులు సాధ్యమే
- సంగారెడ్డిలో సంఘర్ష యాత్ర ముగింపు
- పట్టణంలో భారీ ర్యాలీ
- ముగింపు సభలో మాట్లాడిన చుక్క రాములు, ఎస్.వీరయ్య



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి


రవాణా రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికుల సంక్షేమం కోసం కేరళ తరహా సంక్షేమ బోర్డును తెలంగాణలోనూ ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. ఆల్‌ఇండియా పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ...9లో

నూతన విద్యావిధానంతో

జాతివిభజన

రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా బీజేపీ ఏకపక్ష నిర్ణయం

- నవతెలంగాణతో టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి



నూతన విద్యావిధానం(ఎన్ఈపీ)-2020ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతివిభజన కోసమే ఏకపక్షంగా తెచ్చిందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ప్రధాన కార్యదర్శి చావ రవి విమర్శించారు. ఎన్ఈపీ రాజ్యాంగ విలువలకు విరుద్ధమని చెప్పారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ఆధునిక కాలంలో తిరోగమన పోకడలతో విద్యావిధానాన్ని రూపొందించడం సరైంది కాదన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, నానో టెక్నాలజీ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్ వంటి కోర్సులు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో సంస్కృతం, జ్యోతిష్యం వంటి కోర్సులు చదవాలనడం తిరోగమన విధానమేనని విమర్శించారు. విద్యాకేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణ, కార్పొరేటీకరణ కోసమే ఎన్ఈపీని తెచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి కేంద్రంపై బీఆర్ఎస్ పోరాడాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. అయితే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ కేంద్రం ప్రకటించడం దుర్మార్గమని విమర్శించారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) చట్టాన్ని రద్దు చేయాలనీ, లేదంటే నిబంధనలను సవరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 13,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా సాగర్ రోడ్ మన్నెగూడలో ఉన్న బీఎంఆర్ సార్థా కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ...9లో

పీఎల్‌జీఏ అగ్రనేత హిడ్మా హతం?

- బీజాపూర్-తెలంగాణ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్
- ధృవీకరించని పోలీసులు

నవతెలంగాణ-చర్ల

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు పీఎల్‌జీఏ అగ్రనేత మడవి హిడ్మా బీజాపూర్-తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్టు సరిహద్దులో ప్రచారం జరిగింది. తెలంగాణ గ్రేహౌండ్స్, సీఆర్పీఎఫ్ కోబ్రా జాయింట్ ఆపరేషన్ నిర్వహించిందని, అందులో హిడ్మా మృతి ...2లో



జాతీయ యువ దినోత్సవం

స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా ప్రతి ఏట జనవరి 12న "జాతీయ యువ దినోత్సవం" ఘనంగా నిర్వహిస్తున్నాం. దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలు, యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించుకోవడం, ఆధునిక నైపుణ్యాలను అందించడం లాంటి పలు అంశాలను చర్చించే వేదికలుగా జాతీయ యువ దినోత్సవాలు వినియోగపడుతాయి. భారత ప్రభుత్వం 1984లో తీసుకున్న తీర్మానం ప్రకారం 12 జనవరి 1985 నుంచి ప్రతి ఏట స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా "జాతీయ యువ దినం (నేషనల్ యూత్ డే)" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. వివేకానందుడి జీవితం లోంచి స్ఫూర్తిని నింపాలనే సదుద్దేశంతో దేశ నలుమూలల విస్తరించి ఉన్న విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, పౌర సమాజంలో యువతకు సంబంధించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, సెమినార్లు, యోగాసనాలు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, అవయవదాన ప్రతిజ్ఞలు, ప్రదర్శనలు, సంగీత వేదికలు, ధ్యానాలు, ప్రాణాయామాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు, చర్చాగోష్టులు, యువజనోత్సవాలు, రేడియో ఉపన్యాసాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు.

నరేంద్రనాథ్ దత్త లేదా స్వామి వివేకానందుడు 12 జనవరి 1863న బెంగాలీ కుటుంబంలో భువనేశ్వరి దేవి-విశ్వనాథ దత్త దంపతులకు కలకత్తాలో జన్మించారు. రామకృష్ణ పరమహంస శిష్యరికంలో భారతీయ ఆత్మను, హిందూమత సారాన్ని, వసుదైక కుటుంబ భావనలను విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ మానవాళిని కుల మతాలకు అతీతంగా ఏకం చేసే ప్రయత్నాలు కొనసాగించారు. మత సామరస్యాన్ని కోరుకున్నారు.. నిస్వార్థ యువశక్తి వినియోగంతోనే దేశ భవిత సుసాధ్యమని గట్టిగా నమ్మి దేశ యువతను జాగృత పరిచారు. తన 39వ ఏట 4 జూలై 1902న మరణించిన వివేకానందుడు భారత జాతిని నిరంతరం జాగృత పరుస్తూనే ఉంటారు.

సామాజిక పునరుజ్జీవనం, ఆధునిక భావనలను ప్రచారం చేయడంలో సఫలీకృతమైన వివేకానందుడి బోధనలు విశ్వజనీనాలు, నిత్య ప్రేరణలుగా నిలుస్తూనే ఉంటాయి. వాటిని అందిపుచ్చు కోవడం నేటి యువత బాధ్యత.

భారత దేశానికి మాత్రమే అందుబాటులో ఉన్న అపూర్వ వనరు అత్యధిక యువశక్తి అని మనకు తెలుసు. దేశ జనాభా(దాదాపు 140 కోట్లు)లో 15-59ఏండ్ల ఉత్పత్తి సామర్థ్య జనాభా దాదాపు 62శాతం ఉండడం, 25ఏండ్ల లోపు జనాభా 54శాతం ఉండడంతో మన దేశానికి యువ భారతం అని పేరుంది. భారతీయుల సగటు వయస్సు 29ఏండ్లు ఉండగా, అమెరికన్లకు 40ఏండ్లు, యూరోపియన్లకు 46ఏండ్లు, జపనీయుల సగటు వయస్సు 47ఏండ్లు ఉండటం గమనించాలి. యువ శక్తి అధికంగా ఉన్నప్పటికీ 73ఏండ్ల స్వతంత్ర భారతాన్ని పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, లింగ అసమానతలు, మతవిద్వేషాలు, అనారోగ్యాలు, అత్యాచార హత్యలు, హింసలు, పోషకాహార లోపం, అవినీతి, ఆర్థిక-సామాజిక-రాజకీయ అసమానతలు లాంటి పలు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 130వ ర్యాంకు, హ్యూమన్ కాపిటల్ ఇండెక్స్‌లో 115వ ర్యాంకు, గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 100వ ర్యాంకు, వరల్డ్ హాపినెస్ ఇండెక్స్‌లో 122వ ర్యాంకు, ఇన్‌క్లూజివ్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 62వ ర్యాంకు, జెండర్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 141వ ర్యాంకు, గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజెస్‌లో 145వ ర్యాంకులో ఉండడం అత్యంత విచారకరం. దేశం ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నింటికీ యువశక్తే సరైన సమాధానాన్ని వెదకాలి. యువత నాయకత్వం వహించి సమతా భారతిని నిర్మించాలి. శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను ప్రోది చేసుకుంటూ, వివేకానందుడి వారసులుగా మతోన్మాదాన్ని ఎండగట్టాలి. భరతమాత ముద్దు బిడ్డలుగా మానవీయ విలువలతో కూడిన ఆధునిక భారతాన్ని సుసాధ్యం చేయాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పదేపదే పాకిస్థాన్‌తో పోలికెందుకు?

"గోధుమ పిండి ధర కిలో రూ.150కి పెరిగింది. వంట గ్యాస్ 11.8కిలోల బండ ధర రూ.2,550. విద్యుత్ ఉత్పత్తి తగినంత లేక దుకాణాలను ముందుగానే మూసివేయాలని ఆదేశిస్తున్న అధికారులు. లీటరు పాల ధర రూ.108.71, కిలో బియ్యం రూ.245, డజను గుడ్ల ధర రూ.240, కోడి మాంసం కిలో రూ.548, కిలో ఉల్లి రూ.86, బ్రెడ్ రూ.108." పాకిస్థాన్ నుంచి వస్తున్న వార్తలివి. అక్కడ విద్యుత్ కొరత ఉంది. (మన గుజరాత్‌లో కూడా గత వేసవిలో గంటల కొద్దీ ఇండ్లకు, వారానికి ఒకసారి పరిశ్రమలకు కోత విధించారు) అక్టోబరులో సవరించిన ధరల ప్రకారం 50 యూనిట్లకు రూ.2 నుంచి 700 వరకు శ్లాబుల వారీ పెరుగుతూ రూ.20.82, అంతకు మించితే ప్రతియూనిట్‌కు రూ.23.92, ఇవి గాక ఇతర పన్నులు అదనం. అక్కడి ధరలతో పోల్చుకొని మన దేశంలో ధరలను చూడండి, నరేంద్రమోడీ పాలన జనాలకు మంచి రోజులు తెచ్చిందా లేదా అని భక్తులు రెచ్చిపోతున్నారు, అడ్డు సవాళ్లు విసురుతున్నారు. పాకిస్థాన్ తీవ్ర మైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నమాట నిజం. అక్కడ పరిస్థితులన్నీ సజావుగా ఉన్నట్లు, జరుగు తున్నదంతా సరైనదే అని ఎవరూ చెప్పటం లేదు. అవసరమూ లేదు. అలాంటి దేశం గురించి ఎక్కువగా చెబుతున్నదీ, పోలుస్తున్నదీ ఎవరంటే బీజేపీ నేతలు, మద్దతుదారులే. ఎందుకంటే అంతకంటే మెరుగైన దేశంతో పోల్చుకొనేందుకు వారి దగ్గర ఏమీ లేకపోవటమే. అక్కడ పెట్రోలు, డీజిలు ధరలు తక్కువ అంటే వెళ్లి అక్కడి నుంచి తెచ్చుకోవాలని ఎద్దేవా చేస్తారు.

పాకిస్థాన్ కంటే మన దేశంలోనే ధరలు తక్కువగా ఉన్నాయి కదా! అని ఎవరికైనా సందేహం కలుగుతుంది. నిజమే కనిపించేదాన్ని కాదని ఎలా అంటాం? ఎఎన్ఐ వార్తా సంస్థ జనవరి 7న పేర్కొన్నదాని ప్రకారం పాక్ పంజాబ్‌లో 15కిలోల గోధుమ పిండి సంచి ధర రూ.2,250 (కిలో 130 నుంచి 150వరకు ఉంది), అదే వార్తలో మండ్ గోధుమల ధర రూ.5,000కు తాకినట్లు కూడా పేర్కొన్నది. మండ్ అంటే 37 కిలోల 324 గ్రాములకు సమానం. ఈ లెక్కన కిలో గోధుమలకు అక్కడి రైతులు రూ.134 పొందుతున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక పేర్కొన్న ప్రకారం అదే మన రైతులు పొందుతున్నది రూ.28.50 మాత్రమే! ఇది ఘోరం అని అనిపించటం లేదూ! పాక్ రైతులు అంత మొత్తం పొందుతుండగా మన రైతులకు ఎందుకు ఇవ్వటం లేదు? మన రైతుల్ని పాకిస్థాన్ వెళ్లి అమ్ముకోమంటారా?

ఒక డాలరుకు మన కరెన్సీ రూపాయి విలువ జనవరి 8న రూ.82.27 ఉంది. పాకిస్థానీ రూపాయి విలువ రూ.227.25గా ఉంది. మన ఒక రూపాయి 2.76 పాక్ రూపాయలకు సమానం. మన దేశ బహిరంగ మార్కెట్‌నుంచి పాకిస్థాన్ ఒక క్వింటాలు గోధుమలను దిగుమతి చేసుకుంటే వారు చెల్లించాల్సిన మొత్తం రూ.7,866 అవుతుంది. (మన బహిరంగ మార్కెట్ ధర కిలోకు రూ.28.50, దాన్ని పాక్ కరెన్సీలోకి మారిస్తే రూ.78.66, ఆ లెక్కన క్వింటాలు ధర రూ.7,866. కానీ పాక్ రైతులకు కిలోకు 134 వంతున 13,400 దక్కుతున్నట్లు ఎఎన్ఐ వార్తా సంస్థ పేర్కొన్నది. పాక్‌లో గ్యాస్ కిలో ధర రూ.216. మన దేశంలో రూ.76.20. గ్యాస్‌ను మనమూ దిగుమతి చేసుకోవాలి, పాకిస్థాన్ కూడా దిగుమతి చేసుకోవాల్సిందే. అందువలన తక్కువగా ఉన్న పాక్ కరెన్సీ విలువను చూపి అక్కడ ఎంతో ఎక్కువగా ఉన్నట్లు చిత్రించటాన్ని ఏమనాలి? రెండు కరెన్సీల పేర్లూ రూపాయి కావటంతో మభ్య పెట్టేందుకు వీలు కలుగుతోంది.

మన దేశంలో తక్కువ ఆదాయం వచ్చే వారు పెరిగిన ధరలతో ఎలా ఇబ్బందులు పడుతున్నారో పాకిస్థాన్‌లో కూడా మన కంటే ఎక్కువగా ద్రవ్యోల్బణం పెరుగుదల ఉన్నందున అక్కడి పేదలు కూడా ఒకింత ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్లనే పెట్రోలు, డీజిలు ధరలకు పన్నులు వడ్డిస్తే భారం మరింతగా పెరుగుతుంది కనుక మన మాదిరి పన్నులు లేనందున, దాని కరెన్సీ విలువ ఎంత తగ్గినా మనతో పోలిస్తే తక్కువ ధరలకు పెట్రోలు, డీజిలు అందుబాటులో ఉంటున్నది. విదేశీ చెల్లింపుల సంక్షోభం, రుణ భారంతో శ్రీలంక తీవ్ర



పరిస్థితి ఎదుర్కొన్నట్లుగానే పాకిస్థాన్ కూడా అదే బాటలో ఉన్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. దివాలా కోరు విధానాలను అనుసరిస్తే ఏ దేశమైనా అదే విధంగా మారుతుంది. ప్రస్తుతం అస్థిరమైన జీడీపీ వృద్ధి రేటు, కరెన్సీ విలువ రికార్డు స్థాయికి పతనం, దానితో పాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం, విస్తృతం అవుతున్న కరంట్ ఖాతా లోటు ఉంది. ప్రజల జీవనం తీవ్రంగా ప్రభావితం అవుతున్నది. వ్యవస్థాగతమైన ఆర్థిక సమస్యలేమిటో నిర్ధారించ కుండా రాజ్యం రెంటియర్ ఆర్థిక వ్యవస్థను తయారు చేసింది. (దీని అర్థం ఏమంటే కొత్త నిర్మాణాలేమీ లేకుండానే ఉన్న ఇండ్లకు అద్దె వసూలు చేసుకోవటం, బతకటం) సమాజంలో ఆర్థికంగా ఉన్నతులైన వారందరూ అనేక సబ్సిడీలు పొందటంలో నిమగ్నమయ్యారు. దీంతో ఉన్న అప్పులకు తోడు మరింతగా పెరిగాయి. అప్పులు పెరిగినప్పుడు పెట్టుబడులను ఆకర్షించటం, నవీకరణలు ప్రోత్సహించటం పాకిస్థాన్‌కు పెద్ద సవాలుగా ఉంది. చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కోవటానికి ఒక కారణం నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయటం. 1993-2020 సంవత్సరాలలో పాకిస్థాన్ కేవలం రెండు సార్లు ఆరుశాతం కంటే ఎక్కువగా వృద్ధి రేటును సాధించగా భారత్‌లో పద్దెనిమిది సార్లు ఉంది.

పాకిస్థాన్ ఇప్పుడు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నమాట వాస్తవం. దీంతో వెంటనే దీనికి కారణం చైనా నుంచి తీసుకున్న అప్పులే అనే ప్రచారం మొదలైంది. డాన్ పత్రికలో రాసిన విశ్లేషణ ప్రకారం పాక్ పాలకులు అనుసరించిన విధానాలే ప్రస్తుత స్థితికి కారణం. గతంలో 22సార్లు ఐఎంఎఫ్ ఎందుకు రుణాలిచ్చి ఆదుకున్నట్లు? అప్పుడేమీ చైనా నుంచి ప్రాజెక్టు రుణాలు లేదా ఇతర రుణాలేమీ లేవు కదా? పాక్ అవసరాలకు లేదా అభివృద్ధికి పశ్చిమ దేశాలు తగినన్ని అప్పులిచ్చి పరిస్థితిని మెరుగుపరచి ఉంటే చైనా ప్రవేశానికి అవకాశం ఉండేది కాదు కదా! అవెందుకు ఇవ్వలేదు అంటే పాకిస్థాన్ లేదా మరొక దేశం అభివృద్ధి చెందితే వాటి మీద ఆధారపడటం లేదా దిగుమతులను తగ్గించు కుంటే వాటికి ఒరిగేదేమీ ఉండదన్న ఆలోచన తప్ప మరొకటి కాదు. మరి చైనా ఎందుకు పెట్టుబడులు పెడుతోంది, అప్పులు ఇస్తోంది అంటే పరస్పరం లబ్ధి చేకూరుతుంది గనుక.

చైనా -పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ (సిపిఇసి) 2015 నుంచి ఉనికిలోకి వచ్చింది. గల్ఫ్ దేశాల నుంచి చైనా దిగుమతి చేసుకుంటున్న ఇంధన ఓడలు మలేషియా - ఇండోనేషియా మధ్యన ఉన్న మలక్కా జల సంధి గుండా రాకపోకలు సాగించాలి. ఏ కారణంతోనైనా వాటికి ఆటంకం కలిగితే చైనా ఆర్థిక రంగం మీద తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. అందువలన ప్రత్యామ్నాయ మార్గ అన్వేషణలో వచ్చిందే సిపిఇసి. అట్లాంటిక్ - పసిఫిక్ సముద్రాలను కలుపుతూ పనామాలో 82కిలోమీటర్ల పొడవున ఒక కాలువను తవ్వితే కొన్ని వేల కిలోమీటర్ల మేరకు ఓడల ప్రయాణ దూరం, ఖర్చు తగ్గుతుందన్న ఆలోచకు ప్రతి రూపమే అది. అదే ప్రాతిపదికన సూయజ్ కాలువను కూడా తవ్వారు. పశ్చిమాసియా నుంచి పన్నెండువేల కిలోమీటర్లు ప్రయాణించి చమురు ఓడలు చైనా వస్తున్నాయి. అరేబియా సముద్రతీరంలోని పాకిస్థాన్ గ్వాదర్ వద్ద రేవు నిర్మాణం చేసి అక్కడి నుంచి చైనాలోని షింజియాంగ్ వరకు రైలు మార్గం నిర్మాణం చేస్తే కేవలం 2,395 కిలోమీటర్ల దూరంతోనే చమురును తెచ్చుకోవచ్చు. దీనివలన చైనాకు ఏటా 200 కోట్ల డాలర్లు ఆదా అవుతుంది. ఈ మార్గంలో అనుబంధంగా అనేక పథకాలను ఏర్పాటు చేస్తే అది పాకిస్థాన్‌కూ లబ్ధి చేకూరుస్తుంది. మౌలిక సదుపాయాలు వృద్ధి చెందుతాయి. ఇవన్నీ శాశ్వతంగా ఉండేవి, రాబడిని పెంచేవి. ఈ పథకంలో చైనా 25.4బి.డాలర్ల పెట్టుబడులు పెడుతుందని, పాకిస్థాన్‌కు 2.12 బి.డాలర్ల మేరకు పన్ను ఆదాయం, లక్షా 92వేల మందికి ఉపాధి దొరుకుతుందని చైనా రాయబారి చెప్పాడు. గతంలో 22సార్లు రుణం ఇచ్చిన ఐఎంఎఫ్ ఇతర దేశాలు ఇచ్చిన రుణాలతో ఇలాంటి మౌలిక సదుపాయాలును అభివృద్ధి చేసి ఉంటే చైనా ప్రవేశానికి అవకాశం ఉండేదా? పాక్ పాలకులు గానీ ఐఎంఎఫ్ సలహాదారులు గానీ ఆ దిశగా గతంలో ఎందుకు ఆలోచించలేదు? ఇప్పుడు చైనా మీద తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నట్లు?

> మన దేశంలో తక్కువ ఆదాయం వచ్చే వారు పెరిగిన ధరలతో ఎలా ఇబ్బందులు పడుతున్నారో పాకిస్థాన్‌లో కూడా మన కంటే ఎక్కువగా ద్రవ్యోల్బణం పెరుగుదల ఉన్నందున అక్కడి పేదలు కూడా ఒకింత ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్లనే పెట్రోలు, డీజిలు ధరలకు పన్నులు వడ్డిస్తే భారం మరింతగా పెరుగుతుంది కనుక మన మాదిరి పన్నులు లేనందున, దాని కరెన్సీ విలువ ఎంత తగ్గినా మనతో పోలిస్తే తక్కువ ధరలకు పెట్రోలు, డీజిలు అందుబాటులో ఉంటున్నది. విదేశీ చెల్లింపుల సంక్షోభం, రుణ భారంతో శ్రీలంక తీవ్ర పరిస్థితి ఎదుర్కొన్నట్లుగానే పాకిస్థాన్ కూడా అదే బాటలో ఉన్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి.

ఇప్పుడు పాకిస్థాన్ విదేశీ చెల్లింపుల సమస్యను ఎదుర్కొంటోంది. పారిస్ క్లబ్, ఇతర సంస్థలు ఇచ్చిన రుణాల చెల్లింపు గడువు దగ్గరపడింది తప్ప చైనా రుణాలు కాదు. పారిస్ క్లబ్ పేరుతో ఉన్న 22 ధనిక దేశాలు వంద దేశాలకు 610 బి.డాలర్లు రుణాలిచ్చాయి. పాకిస్థాన్‌కు పది బి.డాలర్లు వాటిలో ఉంది. ఇప్పటి వరకు రెండు సార్లు పారిస్ క్లబ్ రుణాల చెల్లింపు గడువును పెంచి వెసులు బాటు కల్పించింది. ఉగ్రవాదం మీద పోరులో అమెరికాతో కలసి పాకిస్థాన్ పోరాడింది కనుక రుణాలు చెల్లించలేనందున 15ఏండ్ల పాటు కిస్తీ గడువు పెంచింది. తరువాత కరోనా కారణంగా మరో ఐదేండ్లు పెంచింది. ఇప్పుడు మరోసారి ఆ పని చేసి ఆదుకోవాలని పాక్ కోరుతోంది. డిసెంబరు నాటికి కిస్తీ సొమ్ము 110కోట్ల డాలర్లు చెల్లించాల్సి ఉంది. ఇలాంటి రుణాలను తీర్చేందుకు, దిగుమతుల అవసరాల కోసం ఐఎంఎఫ్‌తో మరింత అప్పు కోసం పాక్ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది.

- సత్య, 8331013288

లఖింపూర్ ఖేరి హింస విచారణ ఐదేండ్లు ..

- సుప్రీంకోర్టుకు తెలిపిన సెషన్స్ జడ్జి

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా నిందితుడిగా ఉన్న లఖింపూర్ ఖేరి హింస కేసు విచారణ ముగియడానికి ఐదేండ్లు పడుతుందని కేసు విచారణను నిర్వహిస్తున్న అదనపు సెషన్స్ జడ్జి సుప్రీంకోర్టుకు తెలియజేశారు. ఈ కేసులో 208 మంది ప్రాసిక్యూషన్ సాక్షులు, 171 డాక్యుమెంట్లు, 27 ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నివేదికలు ఉన్నట్టు అత్యున్నత న్యాయస్థానానికి రాసిన లేఖలో సెషన్స్ జడ్జి తెలిపారు. లఖింపూర్ ఖేరిలో 2021 అక్టోబర్‌లో నిరసన తెలుపుతున్న రైతులపై కారునడిపిన కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆశిష్ మిశ్రా వేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. దీనిపై న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.సుబ్రమణియన్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఇతర కేసులు, కోర్టు ప్రాధాన్యతాంశాలను వాయిదా వేయకుండా సాధారణ క్రమంలో కేసు విచారణ పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతుందని గత నెలలో సెషన్స్ కోర్టును సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దీనిపై సెషన్స్ కోర్టు ఇచ్చిన వివరణను న్యాయమూర్తులు ప్రస్తావిస్తూ విచారణ పూర్తి కావడానికి కనీసం ఐదేండ్లు పట్టవచ్చని అదనపు సెషన్స్ జడ్జి తెలియజేశారని అన్నారు.

నిద్రిస్తున్న రైతులను చావబాదిన పోలీసులు

- బీహార్‌లో అమానుషం



పాట్నా: రైతులపై పోలీసులు కర్కశంగా విరుచుకుపడ్డారు. అర్ధ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న వారిని దారుణంగా కొట్టారు. బ్రిటీష్ వారిని తల దన్నేలా పోలీసులు తమ క్రూరత్వాన్ని చూపారు. బీహార్‌లోని బక్సర్ జిల్లాలో నిర్మిస్తున్న విద్యుత్ ప్లాంట్ కోసం బనార్‌పూర్ గ్రామ రైతుల నుంచి భూములు సేకరించారు. ఈ భూములకు మెరుగైన ధర చెల్లించాలని నిరసనకు దిగిన రైతులపై వీరంగం సృష్టించారు. ఈ భూములు బీహార్ రాజధాని పాట్నాకు 140 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. 1320 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ గత ఏడాది నుంచి నిర్మాణంలో ఉంది. ఆ ప్లాంట్ కోసం సేకరించిన భూములకు 12 ఏండ్ల క్రితం నిర్ణయించిన ధరలను సవరించాలని రైతులు ఈ నిరసన చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ఈ వీడియోలో పోలీసులు తలుపులు బద్దలుకొట్టి దూసుకు రావడంతో పాటు మహిళలపై కూడా దాడిచేసినట్లు కనిపిస్తోంది. ముఫాసిల్ పోలీసు స్టేషన్‌లోని సీనియర్ అధికారి అమిత్ కుమార్ ఈ దాడికి సూత్రధారుడని రైతులు పేర్కొన్నారు. యథావిధిగా బుధవారం కూడా పవర్ ప్లాంట్ ఎదుట శాంతియుతంగా నిరసన చేపట్టామని రైతులు పేర్కొన్నారు. మార్కెట్ ధరలను అనుసరించి తమ భూముల ధరలను సవరించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

తెలంగాణ తొలి మహిళా సీఎస్‌గా శాంతికుమారి..

(మొదటి పేజీ తరువాయి)

సేవలందించారు. బుధవారం వరకూ అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన ఆమె... కేసీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో మెదక్ కలెక్టర్‌గా పనిచేశారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం.. శాంతి కుమారి ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. తనను సీఎస్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్‌తోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఆమెకు అభినందనలు తెలిపారు. సోమేశ్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు మంగళవారం సమర్థించిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడిన కొన్ని గంటల వ్యవధిలోనే.. తెలంగాణ నుంచి సోమేశ్‌కుమార్ రిలీవ్ కావాలంటూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది. దీంతో కొత్త సీఎస్ నియామకం అనివార్యమైంది. ఆ అంశంపై సీఎం కేసీఆర్ కసరత్తు చేసి శాంతికుమారి పేరును ఖరారు చేశారు. ఆమె ఆ పదవిలో 2025 వరకు కొనసాగనున్నారు.

రైల్వేలో 3.12 లక్షలకుపైగా ఉద్యోగ ఖాళీలు

సిబ్బంది కొరతతో ఉద్యోగులపై పని ఒత్తిడి

న్యూఢిల్లీ : భారతీయ రైల్వేలో 3.12లక్షలకు పైగా ఉద్యోగ ఖాళీలు ఏర్పడ్డాయని, దీంతో రైల్వేలో సిబ్బంది కొరత తీవ్రస్థాయిలో ఉందని కేంద్ర ప్రభుత్వ గణాంకాల్ని ఊటంకిస్తూ ఆంగ్ల దినపత్రిక ఒకటి వార్తా కథనం వెలువరించింది. సిబ్బంది కొరత వల్ల రైల్వేలో ఉద్యోగులపై పని ఒత్తిడి తీవ్రస్థాయిలో ఉందని, ఓవర్‌టైమ్ పనిచేయాల్సి వస్తోందని తెలిపింది. ఉద్యోగ ఖాళీలను సాకుగా చూపుతూ ఔట్‌సోర్సింగ్ విధానంలో సిబ్బందిని నియమిస్తున్నారని రైల్వే ఉద్యోగ, కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. రైల్వే ఉద్యోగాలు భర్తీచేయాలంటూ దేశవ్యాప్తంగా యువత ఆందోళనబాట పట్టినా, పరిస్థితిలో మార్పు రావటం లేదని, మోడీ సర్కార్ ఖాళీల భర్తీ చేపట్టడం లేదని వార్తా కథనం పేర్కొంది. రైల్వే శాఖ ప్రకటించిన 40వేల ఉద్యోగాల భర్తీ ఎప్పుడు పూర్తవుతుందా? అని 10లక్షల మంది అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని తెలిపింది. భారతీయ రైల్వేలో పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఖాళీలు ఏర్పడ్డాయని గతేడాది మార్చిలో రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ఈ ప్రకటన చేసి ఏడాది గడుస్తున్నా..పరిస్థితిలో మార్పు రాలేదని వార్తా కథనం విమర్శించింది. డిసెంబర్ 1, 2022నాటికి దేశంలోని 18 రైల్వే జోన్లలో 3.12 లక్షలకు పైగా ఉద్యోగ ఖాళీలు ఏర్పడ్డాయి. ఇవన్నీ నాన్ గెజిటెడ్ పోస్టులు. నార్తర్న్ జోన్‌లో 38,754, వెస్టర్న్ జోన్‌లో 30,476, ఈస్టర్న్ జోన్‌లో 30,141, సెంట్రల్ జోన్‌లో 28,650 నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంజనీర్లు, టెక్నీషియన్లు, క్లర్కులు, స్టేషన్ మాస్టర్స్, టికెట్ కలెక్టర్..తదితర ఉద్యోగ ఖాళీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఖాళీలు ఉండటం వల్ల ప్రస్తుత సిబ్బందిపై పని ఒత్తిడి తీవ్రస్థాయిలో ఉందని, ఓవర్ టైమ్ చేయాల్సి వస్తోందని సమాచారం.

అమెరికాలో స్తంభించిన విమాన సర్వీసులు

- భద్రతా పరమైన హెచ్చరికలు ఇచ్చే కంప్యూటర్ వ్యవస్థలో సమస్యలు
- విమానాశ్రయాల్లో గంటలకొద్దీ పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు

వాషింగ్టన్: అమెరికాలో విమానయాన సర్వీసులన్నీ హఠాత్తుగా స్తంభించి పోయాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ)లో సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో అమెరికా అంతటా సేవలు నిలిచిపోయాయి. బుధవారం రోజంతా విమానాలన్నీ ఎయిర్‌పోర్టులకే పరిమితమయ్యాయి. విమానాశ్ర యాల్లో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విమానాలు తిరిగే మార్గాల్లో మార్పులు చేర్పులు, వాతావరణ సమస్యలు, ప్రమా దాల గురించి విమాన సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేసేందుకు ఎఫ్ఏఏ.. ఎయిర్‌లైన్లకు ఇచ్చే నోటమ్ (నోటీస్ టు ఎయిర్ మిషన్స్) వ్యవస్థలో సాంకేతిక సమస్య తలెత్తిం దని ఎఫ్ఏఏ ట్విట్టర్‌లో వెల్లడించింది. దీన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్ని స్తున్నట్టు తెలిపింది.

అయితే ఇది ఎప్పటికి పరిష్కారమవుతుందనేది ఇప్పుడే చెప్పలేమని ఎఫ్ఏఏ పేర్కొంది. ఈ సమస్య కారణంగా నేషనల్ ఎయిర్‌స్పేస్ వ్యవస్థ కార్యకలాపాలకు ఆటంకం కలిగినట్టు తెలిపింది. సమస్య కారణంగా అమెరికా వ్యాప్తంగా విమాన సేవలు స్తంభించిపోయాయి. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం ఉదయానికి దేశవ్యాప్తంగా 400లకు పైగా విమానాల రాకపోకలకు ఆటంకం కలిగినట్టు ఫ్లైట్ అవేర్ డేటా వెల్లడించింది. దీంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాము గంటల తరబడి ఎయిర్‌పోర్టుల్లోనే పడిగాపులు కాస్తున్నామని, అధికారుల నుంచి ఎలాంటి సమాచారమూ లేదని సోషల్‌మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిస్టమ్‌ను పునరుద్ధరిం చేందుకు ఎంత సమయం పడుతుందనేది అంచనా వేయలేమని, హాట్‌లైన్‌ను యాక్టివేట్ చేసినట్టు అమెరికా రెగ్యులేటర్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. సాంకేతిక లోపం తలెత్తిన పరిస్థితులను అమెరికా రవాణా మంత్రి ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్‌కు వివరించారని శ్వేతసౌధం వెల్లడించింది. సైబర్ దాడి జరిగిందనడానికి ఆధారాలు లేవని, అయితే సమస్యకు గల కారణాలపై పూర్తి విచారణ జరపాలని ఆయన ఆదేశించినట్టు శ్వేతసౌధం ప్రెస్ కార్యదర్శి ట్విట్టర్‌లో తెలిపారు.

పీఎల్‌జీఏ అగ్రనేత హిడ్మా హతం?

(మొదటి పేజీ తరువాయి)

చెందాడని అటు ఛత్తీస్‌గఢ్ ఇటు తెలంగాణ మీడియాలో బ్రేకింగ్ న్యూస్ వేస్తున్నారు. అయితే మావోయిస్టు కేంద్ర కమిటీ రాత్రి వరకు హిడ్మా మృతిని ధృవీకరించలేదు. గతంలోనూ హిడ్మా చనిపోయాడని, పోలీసులకు లొంగిపోయాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ తర్వాత మావోయిస్టులు హిడ్మా బతికే ఉన్నట్టు ప్రకటన జారీ చేశారు. అంతేకాకుండా హిడ్మా లొంగుపోయారంటూ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వ సైకలాజికల్ వార్ చేస్తున్నదని దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ అప్పట్లో ఓ ప్రకటన జారీ చేసింది. 43 ఏండ్ల హిడ్మా దాదాపు దశాబ్ద కాలంగా దండకారణ్యంలో పెద్ద సంఖ్యలో పోలీసులను హతమార్చాడు. దక్షిణ బస్తర్ ప్రాంతంలోని సుక్మా జిల్లా పువర్తి గ్రామం ఆదివాసీ తెగకుచెందిన వ్యక్తి హిడ్మా. 1996-97లో తన 17వ ఏట మావోయిస్టు పార్టీలో చేరిన అతను శత్రువులను మట్టు పెట్టుడంలో దిట్ట.

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో 'ఆపరేషన్ హిడ్మా' :

తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు అడవుల్లో పోలీసు బలగాలు ఇటీవల "ఆపరేషన్ హిడ్మా" చేపట్టింది. బలగాలకు మావోయిస్టు మోస్ట్ వాంటెండ్‌గా మడవి హిడ్మా ఉన్నాడు. ఆయన ప్రస్తుతం మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) ఒకటో బెటాలియన్ కమాండర్‌గా ఉన్నాడు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందేందు కు తెలంగాణ సరిహద్దు ప్రాంతానికి హిడ్మా వచ్చా రని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీంతో బలగా లు అడవులను జల్లెడ పట్టాయి. మడవి హిడ్మా చదివింది 7వ తరగతి వరకే అయినా మావోయిస్టు అగ్రనేతగా అంచెలంచెలుగా ఎదిగారు. అటవీ ప్రాంతంలో పోలీసులను, సీఆర్పీఎఫ్ జవాన్లను టార్గెట్ చేయడంతో అతను పోలీసుల హిట్ లిస్టులో ఉన్నాడు. సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లోని ఉర్పల్ మెట్లలో 2007లో జరిగిన 24 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతి ఆ రోజుల్లో దేశమంతా సంచలనం సృష్టిం చింది. అదేవిధంగా తాడిమెట్లలో 2011లో జరిగిన దాడిలో 76 మంది, 2017లో 12 మంది జవాన్లు మృతి ఘటనల్లో మావోయిస్టు మాస్టర్ మైండ్ హిడ్మా కీలకపాత్ర పోషించాడని తెలిసింది. మావోయిస్టు పార్టీలో మూడు విభాగాల్లో పనిచేసిన హిడ్మాపై ప్రభుత్వం రూ.45 లక్షల రివార్డు ప్రకటించింది.

హిడ్మాపై విష ప్రయోగం:

హిడ్మాపై స్లో పాయిజన్ ద్వారా విష ప్రయోగం జరిగిందన్న ప్రచారమూ జరిగింది. కాగా, అతను వైద్యం కోసం తెలంగాణకు వచ్చాడని కొన్ని వర్గాలు తెలిపాయి. ఆర్‌కే మృతికి కారణాలను ఆరా తీసేందుకు వచ్చాడని మరికొన్ని వర్గాలు అన్నాయి. పలిమెల, మహాదేవపూర్, మహాముత్తారంతోపాటు.. ములుగు జిల్లా కన్నాయిగూడెం, తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట అడవుల్లో హిడ్మా తలదాచుకునే అవకాశాలున్నట్టు అప్పట్లో నిఘా వర్గాలు అంచనా వేశాయి. అయితే పీఎల్‌జీఏ అగ్రనేత అయిన హిడ్మాకు నాలుగంచెల భద్రత ఉంటుందని, అంటే కనీసం పాతిక మంది సాయుధులైన మావోయిస్టులు అతనికి అంగ రక్షకులుగా ఉంటారని తెలుస్తోంది. ఏదేమైనాప్పటికీ హిడ్మా ఎన్‌కౌంటర్‌ను పోలీసులు బుధవారం రాత్రి వరకు ధృవీకరించలేదు.

నిరుపేదలకు అండగా నవతెలంగాణ

- క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

నవతెలంగాణ దినపత్రిక.. నిత్యం సమస్యలను వెలికి తీస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి బుధవారం ఆమె నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షాన పోరాడుతోందన్నారు. సమస్యలపై వార్తలు రాస్తూ ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, ఎంసీ విఠల్, ముకుందారెడ్డి, లక్ష్మణ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు లక్ష్మి దుర్గారెడ్డి, నవతెలంగాణ రిపోర్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గుంట భూమి వదిలిపెట్టం

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

మాస్టర్‌ప్లాన్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, నేడు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ముసాయిదా ప్రతిపాదనను రద్దు చేస్తున్నట్టు తీర్మానించాలని రైతులు డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని, ఇకపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రాణం పోయినా గుంట భూమి కూడా వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కాగా ధర్నాలో పాల్గొనకుండా పలువురు రైతులను పోలీసులు తెల్లవారుజాము నుంచే ముందస్తుగా అరెస్టు చేశారు. ముందే అనుమతి తీసుకున్నా అరెస్టులు చేయడం పట్ల పోలీసుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్నా సమయానికి ముందే మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ స్థాయిలో చేరుకున్నారు. ర్యాపిడ్ ఫోర్స్‌ను రంగంలోకి దించారు. కార్యాలయ గేటును మూసివేశారు. మున్సిపల్ సిబ్బంది, మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలు తెలిపే రైతులు, ఇతర ఎమర్జెన్సీ పనులు ఉన్నవారిని మాత్రమే పోలీసులు లోపలికి అనుమతించారు. అల్లర్లు జరిగితే అరెస్ట్ చేయడానికి సిద్ధమయ్యారు. అందుబాటులో రెండు డీసీఎం వ్యానులనూ ఉంచారు. ఇటీవల కలెక్టరేట్ వద్ద జరిగిన ఘటనలు జరగకుండా ఉండేందుకు పక్కాగా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే రైతులు శాంతియుతంగా నిరసన చేపట్టి అనుకున్న సమయానికి విరమించారు. ధర్నాలో అడ్లూర్ ఎల్లారెడ్డి టీఆర్ఎస్ నాయకులు సైతం పాల్గొన్నారు.

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.రమేశ్, శ్రీకాంత్‌మిశ్రా -కోశాధికారిగా బిఎస్.రవి



వి.రమేశ్,



శ్రీకాంత్ మిశ్రా,



బీఎస్ రవి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.రమేశ్, శ్రీకాంత్ మిశ్రా, కోశాధికారిగా బీఎస్ రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారితో పాటు 18 మంది ఆఫీస్‌బేరర్లుగా (9 మంది ఉపాధ్యక్షులు, 9 మంది సహాయ కార్యదర్శులు) ఉండనున్నారు. కలకత్తా నగరంలో ఆ అసోసియేషన్ 26వ అఖిల భారత మహాసభలు బుధవారం ముగిశాయి. అందులో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.రమేశ్, శ్రీకాంత్ మిశ్రా మీడియాతో మాట్లాడారు. తమ అసోసియేషన్ మహాసభల్లో ఉద్యోగుల, వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితం కాకుండా దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులను కూడా చర్చించామని తెలిపారు. మహాసభలో 1,500 మంది ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొన్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా నిలిచిన ప్రభుత్వ రంగాల రక్షణ కోసం నిరంతర క్యాంపెయిన్ చేసేలా ఉద్యోగులను చైతన్యపర్చాలని తీర్మానించామని చెప్పారు. ఇన్సూరెన్స్ రంగంలో అపరిష్కృతంగా ఉన్న ఫ్యామిలీ పెన్షన్ పెంచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ, నిరుద్యోగ యువతకు ఉపాధి తక్షణమే కల్పించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రెండు గంటల సమ్మె కూడా చేయాలని పిలుపునిచ్చారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా రాబోయే రెండేండ్లల్లో ఉద్యోగులను, ప్రజలను చైతన్య పరుస్తూ సదస్సులు, సమావేశాలు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ రంగాల్లో వాటాల ఉపసంహరణకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు.



పోరాడితేనే బతుకు

ఆ దిశగానే విద్యుత్ ఉద్యోగుల కార్యాచరణ ఉండాలి

- టీఎస్‌యూఈఈఈ డైరీ ఆవిష్కరణలో నవతెలంగాణ ఎడిటర్ ఆర్ సుధాభాస్కర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థల పరిరక్షణ కోసం మిలిటెంట్ పోరాటాలే శరణ్యమనీ, అప్పుడే ఉద్యోగులు, వ్యవస్థ బతకగలుగుతాయని నవతెలంగాణ దినపత్రిక సంపాదకులు ఆర్ సుధాభాస్కర్ అన్నారు. పోరాటాలు ఉంటేనే యూనియన్లూ బలపడతాయని చెప్పారు. తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈఈ) ఆధ్వర్యాన బుధవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 2023 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. దీనికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై డైరీ ఆవిష్కరించి, మాట్లాడారు. విద్యుత్ శాఖలో ఒకప్పుడు అధికారులు కాంట్రాక్ట్ కార్మికులతో టిఫిన్ బాక్సులు కడిగించేవారనీ, వారంతా సంఘటితం అయ్యాక ఆపని చేయించేందుకు ఎవరూ సాహసించట్లేదనీ, సంఘానికి ఉండే బలం అదేనని ఉదహరించారు. విద్యుత్‌రంగంలో 1996 నుంచి ప్రయివేటీకరణ విధానాలు ప్రారంభమయ్యాయనీ, 2001లో విద్యుత్ చట్టం తయారైతే, 2003లో అప్పటి ప్రధాన మంత్రి వాజ్‌పేయి ప్రభుత్వం దాన్ని ఆమోదించిందనీ, చట్ట సవరణల పేరుతో ఇప్పుడు మోడీ ప్రభుత్వం దాని అమలును మరింత వేగవంతం చేసిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం విద్యుత్ చట్టాన్ని వ్యతిరేకించట్లేదనీ, సవరణ బిల్లు-2022ను మాత్రమే వ్యతిరేకిస్తున్నదనే విషయాన్ని గమనించాలని సూచించారు. మహారాష్ట్రలో ఎన్రాన్ వంటి బహుళజాతి సంస్థలు ప్రజాధనాన్ని లూటీ చేసి, బోర్డులు తిప్పేస్తే, ఆ విద్యుత్‌ప్లాంట్లను గెయిల్, ఎన్టీపీసీ వంటి ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహణ చేపట్టాయని గుర్తుచేశారు. ప్రయివేటు పెట్టుబడిదారుల వల్ల ఇలాంటి దుష్పరిణామాలు ఉంటాయనే అనుభవం ఉన్నా, కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకొనే దిశగా ఎలాంటి ప్రయత్నం చేయట్లేదని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లులో 'ఆవరణ' (ప్రెమిసెస్) అనే పదాన్ని విస్తరించి, దాన్ని దేశవ్యాప్తం చేశారని చెప్పారు. ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో ఎక్కడ తక్కువ ధరకు కరెంటు దొరికితే, అక్కడి నుంచి పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు ఎక్కడికైనా విద్యుత్‌ను తెప్పించుకొనే సౌకర్యం కల్పించారని తెలిపారు. దీనివల్ల ఆయా రాష్ట్రాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) పరిధి కుదించుకుపోతుందనీ, ఇక ఉద్యోగులు, హక్కులు, రెగ్యులరైజేషన్, వేతన సవరణలు వంటి వాటికి ఆస్కారం ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఈ ప్రమాదాలను విద్యుత్ ఉద్యోగులు గుర్తించాలని హెచ్చరించారు. మహారాష్ట్రలో ఓ ప్రాంత విద్యుత్ పంపిణీని అదానీకి అప్పగించే ప్రయత్నం చేస్తే, అక్కడి ఉద్యోగులు పోరాటాల ద్వారా తిప్పికొట్టగలిగారనీ, ఛత్తీస్‌గఢ్, పాండిచ్చేరిలోనూ ఇలాంటి ఉద్యమాలే ప్రభుత్వ విద్యుత్ సంస్థల్ని కాపాడాయని గుర్తుచేశారు. టీఎస్‌యూఈఈఈ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ గోవర్ధన్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు పరిష్కరించుకోవాల్సిన సమస్యలు, సాధించాల్సిన హక్కులు అనేకం ఉన్నాయని చెప్పారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమం భవిష్యత్ ఉద్యమ రూపానికి వేదిక అనీ, విద్యుత్ ఉద్యోగులు మెడపై ప్రయివేటీకరణ కత్తి వేలాడుతూనే ఉన్నదని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంటు స్టాండింగ్ కమిటీకి పంపిందనీ, ఆ కమిటీలో మెజారిటీ సభ్యులు బీజేపీకి చెందినవారే ఉన్నందున, అక్కడ ఆ బిల్లును తిరస్కరిస్తారనే భ్రమలు తమకేం లేవని స్పష్టం చేశారు. కేంద్రం మొండిగా ఆ బిల్లును చట్టరూపంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తే దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు మెరుపు సమ్మె చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు కూడా ఈ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. కార్మికులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలు కలిసికట్టుగా కొట్లాడితేనే కేంద్రం మెడలు వంచి, ఈ బిల్లును తిప్పికొట్టగలమని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులకు 2022 పీఆర్సీ బకాయి ఉన్నదన్నారు. సంస్థల పరిరక్షణ, హక్కుల సాధనలో భాగంగా ఈనెల 17న రాష్ట్రంలోని అన్ని ఎస్ఈ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 10 నుంచి 24వ తేదీ వరకు అన్ని విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగులను చైతన్యపరుస్తూ జీపు జాతాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి టీఎస్‌యూఈఈఈ రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వరరావు అధ్యక్షత వహించి, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వీ కుమారచారి తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ స్వామి, ఉపాధ్యక్షులు కే మధు, వెంకటేశ్వర్లు, టీఎస్ఎస్పీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ చంద్రారెడ్డి, కే సత్యం, టీఎస్-ఎన్పీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మనువాదుల ఆటలు సాగనివ్వం

నవతెలంగాణ-కోటగిరి



'కొందరు రాష్ట్రాన్ని మరో ఉత్తరభారతం చేయాలని తెలంగాణలో కలలు కంటున్నారని, తెలంగాణ ఉద్యమాల గడ్డ. ఎందరో వీరుల త్యాగాల వలన తెచ్చుకున్న తెలంగాణలో మనువాదుల నాటకాలు ఇక్కడ సాగనివ్వబోమని, మను ధర్మానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడి టీచర్ మల్లికార్జునకు అండగా ఉంటామని వామపక్ష, బహుజన, విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టంచేశారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్‌ను కులంపేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి అవమానించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల, బహుజన, విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం చలో కోటగిరికి తరలివెళ్లారు. కోటగిరి కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం న్యాయవాది ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. దళితుడైన మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించి దాడి చేయడంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టినా నిందితులను ఇప్పటికీ అరెస్ట్ చేయకపోవడం సరికాదన్నారు. నాలుగు నెలల కిందట వినాయక చందా కోసం వచ్చిన వారికి చందా ఇవ్వలేదన్న కారణంతో.. ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌ను అవమానించి దేవాలయంలోకి తీసుకువెళ్లడం ఎంతవరకు సమంజసమని ముక్తకంఠంతో ఖండించారు. రాజ్యాంగ హక్కుల కోసం, భావప్రకటన స్వేచ్ఛ కోసం నిరంతరం పోరాడుతూనే, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేలా శాస్త్రీయ దృక్పథం అలవర్చేలా విద్యను బోధించడం మంచిది కాదా అని ప్రశ్నించారు. మతోన్మాద శక్తులకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, ఆర్టికల్ 24 ప్రకారం భావ ప్రకటన హక్కును కాలరాసే హక్కు ఎవరిచ్చారని 48 గంటల్లో గాండ్ల శ్రీను తదితరులను అరెస్టు చేయకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మల్లికార్జున్‌పై ఈగ వాలితే చూస్తూ ఊరుకోమని, రుద్రూర్ నాయకులు మల్లికార్జున ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేశాడని, వెంటనే అతన్ని అరెస్టు చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు, సీపీఐ ప్రజాపంథా నాయకులు ప్రభాకర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, అధ్యక్షులు శంకర్ గౌడ్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు యేశాల గంగాధర్, బహుజన సమాజ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నీరడి ఈశ్వర్, కుల నిర్మాణ రాష్ట్ర నాయకులు అభినవ్, మానవ హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ సరిత, అట్రాసిటీ పరిరక్షణ నాయకులు చెన్నయ్య, దళిత నాయకులు బంగారు సాయిలు, స్వేరోస్ రాష్ట్ర నాయకులు కలిగోడు సాయన్న, సేవ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు లింబూర్ లక్ష్మణ్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్, బీఎస్పీ జిల్లా కోశాధికారి గణేష్, జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు గైక్వాడ్ రాం చందర్, చిలుక శ్రీనివాస్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు, మాల మహానాడు మండల అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైఫిల్ ఇప్పించండి సారూ..

- గురి తప్పిన జాతీయ ట్రయల్స్,
- షూటర్ మారియాకు అవస్థలు
- గురుకులం నుంచి జాతీయ స్థాయికి చేరిన వైనం
- ఆమె ఖాతాలో అనేక పతకాలు



నేడు యూత్ డే

నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ ట్రయల్స్‌లో పాల్గొనే అర్హత సాధించాలంటే ఆషామాషి కాదు.. మొదట జిల్లా స్థాయిలో.. తదుపరి రాష్ట్ర స్థాయి ఆ తర్వాత జాతీయ స్థాయిలో అర్హత పాయింట్లు సాధిస్తేనే, జాతీయ జట్టు కోసం నిర్వహించే ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశం దక్కుతుంది. ఇలాంటి అవకాశం కోసం రైఫిల్ షూటింగ్ క్రీడాకారులు ఏండ్ల కొద్దీ సాధన చేసి ఒక్కొక్క క్రీడాకారుడు నాలుగు నుంచి ఆరు సార్లు జాతీయ పోటీల్లో పాల్గొని అర్హత సాధించిన సందర్భాలు ఎన్నో. అలాంటి పరిస్థితుల్లో ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్న తెలంగాణ బిడ్డ రైఫిల్ షూటర్ మారియా గురుకులం నుంచి జాతీయ స్థాయికి ఎదిగింది. ఇప్పటి వరకు సెకండ్ హ్యాండ్ రైఫిల్‌తోనే నెట్టుకొచ్చినా.. ఇకపై అది సరిలేక జాతీయ స్థాయి ట్రయల్స్‌లోనే పాల్గొనే అవకాశం కోల్పోయింది.



తెలంగాణ రైఫిల్ షూటర్ మారియా తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 2018లో తన రైఫిల్ షూటింగ్ ప్రస్థానం మొదలుపెట్టి.. జిల్లా స్థాయిలో బంగారు పతకం, రాష్ట్ర స్థాయిలో వెండి పతకం సాధించింది. 2019లో భోపాల్‌లో జరిగిన 63వ జాతీయ పోటీలలో అడుగుపెట్టిన మారియా, జాతీయ స్థాయి 508వ ర్యాంక్‌లో నిలిచింది. అంచెలంచెలుగా తన శిక్షణను మెరుగుపరచుకుంటూ, 2021లో ఢిల్లీలో జరిగిన 64వ జాతీయ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో 286వ ర్యాంక్ సాధించింది. మారియా ప్రతిభను ప్రోత్సహించిన తండ్రి ఖదీర్ ఉత్తమ శిక్షణ కోసం పూణేలోని బాలివాడి శిక్షణా కేంద్రంలో చేర్పించారు. 2022 సెప్టెంబర్‌లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన ఇండియన్ పబ్లిక్ స్కూల్స్ ఛాంపియన్ షిప్(ఐపీఎస్‌సీ) పోటీల్లో వ్యక్తిగత రజత పతకం, టీమ్ బంగారు పతకం సాధించింది. 2022 డిసెంబర్, కేరళలోని తిరువనంతపురంలో జరిగిన 65వ జాతీయ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జాతీయ స్థాయి 116వ ర్యాంక్ సాధించిన మారియా జనవరి 16వ తేదీ నుంచి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరగనున్న ట్రయల్స్‌లో పాల్గొనే అర్హత సాధించింది, కానీ తన



రైఫిల్ తరచూ మొరాయిస్తూ సహకరించనందున ట్రయల్స్ స్థాయి పోటీలకు ఆడలేక పోతున్నానని అంటోంది మారియా. మారియా తండ్రి ఖదీర్ ప్రయివేటు ఉపాధ్యాయుడు. నేటి వరకు ఎవరి ఆర్థిక సహాయ సహకారం లేకుండానే నెట్టుకొస్తున్నారు. మారియాకు సెకండ్ హ్యాండ్ రైఫిల్ షూటింగ్ కిట్, ప్రతి నెలా పదిహేను రోజులు పూణేలోని బాలివాడి శిక్షణా కేంద్రంలో ప్రముఖ శిక్షకులు సుందర్ ఘాటే వద్ద శిక్షణ, ఫిజియో, మొదలగు సౌకర్యాలు కల్పించి మూడుసార్లు జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు.

కానీ కరోనా తదుపరి ఉదరంలో హెర్నియా శస్త్రచికిత్స కారణంగా ఆర్థిక పరిస్థితులు బాగా దెబ్బతిన్నందున, మారియాకు శిక్షణ, కొత్త రైఫిల్ కొనలేక పోయాననీ తండ్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి విన్నపం ద్వారా అభ్యర్థించాననీ, ప్రభుత్వం సహకరిస్తే మారియా జాతీయ జట్టులో స్థానం దక్కించుకుని, దేశం కోసం ఆడుతుందని ఖదీర్ వేడుకుంటున్నారు.

ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలి

- బీజేపీ ఆగడాలను అడ్డుకోవాలి: విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలన్నారు. మిగిలిన వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ఈ ఏడాది రైతుబంధు కింద రూ.4600 కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఇంకా రూ.3000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వాటిని విడుదల చేసి రైతులందరికీ న్యాయం చేయాలన్నారు.

పోడు భూముల విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ పట్టాలివ్వాలని కోరారు. లిఫ్టుల పరిస్థితి అధ్వానంగా ఉందని, ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని మరమ్మతులు చేపట్టి ప్రాజెక్టు అంతర్భాగంగా చూడాలన్నారు. ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని పోయి దాన్ని అడ్డుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డా.మల్లుగౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతిరామ్మూర్తి, లక్ష్మీనారాయణ,పాల్వాయి రాంరెడ్డి ఉన్నారు.

సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా నూతన కార్యదర్శివర్గం ఎన్నిక



నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కమిటీ నూతన కార్యదర్శివర్గ సభ్యులుగా 11 మందిని మంగళవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికైన వారిలో మల్లు నాగార్జునరెడ్డి(కార్యదర్శి), నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, ధీరావత్ రవినాయక్, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, నగరపు పాండు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చెరుకు ఏకలక్ష్మి, కోటగోపి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులకు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సీపీఐ(ఎం) బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు



నవతెలంగాణ- భువనగిరిరూరల్

బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామ రైతులకు 2013భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలకు 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం రిజర్వాయర్ కట్టమీద 44 రోజులుగా దీక్షలు చేస్తున్న తిమ్మాపురం గ్రామ నిర్వాసితులకు వ్యకాస జిల్లా కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ.. తరాల నుంచి గ్రామాన్ని ఏర్పాటు చేసుకొని అనేక కష్టనష్టాలకోర్చి జీవనం సాగిస్తున్నారనీ, ఇప్పుడు సర్వం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిమ్మాపురం నిర్వాసితులకు అండగా ఉండాల్సిందిపోయి ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామస్తులు 44 రోజులుగా దీక్షలు చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గ్రామస్తులు భూములు, గూడు, ఆస్తులన్నీ ప్రాజెక్టుకు ఇవ్వకపోతే ఎలా కట్టగలరని ప్రశ్నించారు. తిమ్మాపురం గ్రామ నిర్వాసితులకు ఎకరానికి రూ.50 లక్షలు ఇచ్చినా తక్కువేనన్నారు. కూత వేటు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్‌కు నిర్వాసితుల బాధ తెలియడం లేదా, వారితో మాట్లాడటానికి తీరిక లేదా అని నిలదీశారు. ఇప్పటికైనా బస్వాపురం రిజర్వాయర్‌లో సర్వం కోల్పోతున్న తిమ్మాపురం గ్రామస్తులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని చదువుకున్న యువతీయువకులకు ఇరిగేషన్ డిపార్టుమెంటులో, యాదాద్రి టెంపుల్లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడారు. నిర్వాసితుల విషయంలో ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అన్నంపట్ల కృష్ణ, సందెల రాజేష్, సర్పంచ్ పిన్నం లలిత రాజు, ఎంపీటీసీ ఉడత శారద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

కావాల్సింది అంకుశాలే...

ఇప్పుడు వాతావరణ రీత్యా శీతాకాలం నడుస్తోంది. దాంతోపాటు బడ్జెట్ల కాలం ముందుకొస్తున్నది. ఈ సీజన్ ఇటు రాజకీయ పరంగా.. అటు ఆర్థిక పరంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కీలకం. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు ఎంత బలంగా ఉంటే కేంద్రం అంత బలంగా ఉంటుందంటూ మన పెద్దలు ఏనాటి నుంచో చెబుతూ వస్తున్నారు. కానీ

> 'రాష్ట్రాలను చిన్న చూపు చూస్తున్న మత్తగజం లాంటి కేంద్రం మెడలు వంచాలంటే చిన్న చిన్న సూదులు, దబ్బణాలు సరిపోవు. దాన్ని వంచి, మన నిధులను మనం దక్కించుకోవాలంటే పెద్ద పెద్ద అంకుశాలకు పని చెప్పాల్సిందే...' ప్రజలను సమీకరించి, ప్రతిపక్షాలను కలుపుకుని పెద్ద పెద్ద పోరాటాలు చేయటమే ఆ అంకుశాలు తప్ప వేరేమీ కాదు.

నేటి మోడీ సర్కారు ఆ వాస్తవాన్ని విస్మరించి రాష్ట్రాలను బిచ్చగాళ్ల కంటే హీనంగా చూస్తూ అడుక్కు తినేలా చేస్తోంది. నిధుల విషయంలో అనేక కొర్రీలు వేస్తూ ఆర్థికంగా ఇబ్బందుల పాల్జేస్తున్నది. తెలంగాణ విషయంలోనూ ఇదే తంతు నడుస్తున్నది. గత ఎనిమిదిన్నరేండ్లుగా రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్, బడ్జెటేతర నిధులు, గ్రాంట్లు, వెనుకబడిన ప్రాంతాలు, జిల్లాలకు ప్యాకేజీలు, ఇతర ఆర్థిక సాయాల విషయంలో ఉద్దేశపూర్వక నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. ఇది అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నదంటూ పలువురు మంత్రులు ఆవేదన వ్యక్తం చేయటం సత్యదూరమేమీ కాదు.

నిధుల విషయంలో తెలంగాణ పట్ల మోడీ సర్కారు కొనసాగిస్తున్న వివక్ష ఇటీవల మరింత పరాకాష్టకు చేరిందని చెప్పొచ్చు. పంట పొలాల్లో ఉపాధి హామీ నిధుల ద్వారా కల్లాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నది. ఫలితంగా వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు పనులు దొరకగా.. రైతులకు ఈ కల్లాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. అయితే వాటి నిర్మాణం కోసం వెచ్చించిన రూ.150 కోట్ల నిధుల్ని తిరిగి తమకు ఇచ్చేయాలంటూ కేంద్రం హుకూం జారీ చేయటం అత్యంత దారుణం. దీంతోపాటు గతంలో ఉపాధి కింద చేసిన పనులకు గాను కూలీలకు ఇవ్వాల్సిన రూ.వెయ్యి కోట్లను ఇప్పటిదాకా రాష్ట్రానికి విడుదల చేయకుండా తాత్సారం చేయటం ద్వారా మోడీ ప్రభుత్వం అత్యంత కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. ఇది రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష సాధింపే గాకుండా పేద కూలీల పొట్టగొట్టడం కూడా. ఇది రాష్ట్రాల పట్ల బీజేపీ అనుసరిస్తున్న వైఖరికి ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. చెప్పుకుంటూ పోతే ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.



ఇక రాష్ట్ర సర్కారు వైపు నుంచి చూస్తే... తెలంగాణలోని పరిశ్రమలు, వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక వసతులు, ఉపాధి కల్పన, ఐటీ, చేనేత, జౌళి, పురపాలక, పట్టణాభివృద్ధి తదితర రంగాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలంటూ ప్రభుత్వ పెద్దలు అనేకసార్లు కేంద్రానికి మొరపెట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రతీయేడాది సెంట్రల్ బడ్జెట్ సందర్భంగా ఆయా రంగాలపై శ్రద్ధ వహించాలంటూ కోరుతూ వస్తున్నా... మనకు అందింది సున్నా. ఆయా రంగాల కోసం కేంద్రం తెలంగాణకు అందించిన ప్రోత్సాహాలు, రాయితీలేవీ లేకపోవటం ఆందోళనకరమే. మంత్రి కేటీఆర్ ఇదే విషయమై ఇటీవల లేఖల మీద లేఖలు రాసిన సంగతి విదితమే. అయినా ఢిల్లీ పెద్దలకు చీమ కుట్టినట్టయినా లేకపోవటం అత్యంత శోచనీయం. వచ్చే ఏడాది (2024)లో లోక్‌సభకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి... మోడీ సర్కారు ఈ యేడాది మార్చిలో ప్రవేశపెట్టబోయేదే పూర్తి స్థాయి బడ్జెట్ అవుతుంది. ఆ తర్వాత 2024లో సమర్పించబోయేది ఓటాన్ అకౌంట్ మాత్రమే. అందువల్ల ఈ యేడాది నిర్మలమ్మ ప్రవేశపెట్టబోయే పద్దు... అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా దేశానికి, తెలంగాణకు అత్యంత కీలకమైన బడ్జెట్. అందులో ఏమైనా రాయితీలు, ప్రోత్సాహకాలు, అదనపు నిధులు, గ్రాంట్లు వస్తే వచ్చినట్టు, లేకపోతే లేదు.

ఇక్కడే మనం ఒక విషయాన్ని పరిశీలించాలి. గత ఎనిమిదిన్న రేండ్లుగా కేంద్రం రాష్ట్రం పట్ల తీవ్ర వివక్షను, నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నా బీఆర్ఎస్ గానీ, కేసీఆర్ సర్కారు గానీ అంతగా పట్టించుకున్న దాఖలాల్లేవు. మోడీ సర్కారు వైఖరిపై సీఎం నుంచి అమాత్యుల వరకూ ప్రకటనల్లో తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించటం, ప్రెస్‌మీట్లలో పరుష పదజాలంతో విరుచుకుపడటం తప్పితే ఇతమిద్ధంగా కార్యాచరణ ప్రకటించిందీ లేదు.. పోరాటం సల్పిందీ లేదు. ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేయటం, జాతీయ రహదారులను దిగ్బంధించటం మినహా కేంద్రం చర్యలపై పోరాడింది లేదు.. ఇదే విషయమై ఒక మంత్రినీ, మరో ఎంపీనీ ప్రశ్నించినప్పుడు... 'మమ్మల్ని ఏం చెయ్యమంటవ్.. కేంద్రం మీద బాంబులెయ్యమంటవా...' అంటూ ఛలోక్తి విసిరి తప్పించుకున్నారే తప్ప స్పష్టమైన సమాధానం చెప్పలేకపోవటం విషాదకరమైన అంశం. కానీ ఆ అమాత్యుడు, లోక్‌సభ సభ్యుడే కాదు... సీఎం కేసీఆర్ సాబ్ కూడా గుర్తించాల్సింది ఏమంటే... 'రాష్ట్రాలను చిన్న చూపు చూస్తున్న మత్తగజం లాంటి కేంద్రం మెడలు వంచాలంటే చిన్న చిన్న సూదులు, దబ్బణాలు సరిపోవు. దాన్ని వంచి, మన నిధులను మనం దక్కించుకోవాలంటే పెద్ద పెద్ద అంకుశాలకు పని చెప్పాల్సిందే...' ప్రజలను సమీకరించి, ప్రతిపక్షాలను కలుపుకుని పెద్ద పెద్ద పోరాటాలు చేయటమే ఆ అంకుశాలు తప్ప వేరేమీ కాదు.

రాష్ట్రాల హక్కులన్నీ కేంద్రం అధీనంలోకే...



సారంపల్లి మల్లారెడ్డి

రాష్ట్రాల ఆదాయాన్ని క్రమంగా కేంద్రం తన నియంత్రణలోకి తీసుకున్నది. పన్నులు వసూలు చేసి వినియోగించుకోవడం రాజ్యాంగ రీత్యా రాష్ట్రాల బాధ్యతలో ఉంది. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అధికారానికి వచ్చిన 2014 నుండి క్రమంగా రాష్ట్రాల ఆర్థిక హక్కులపై దాడిచేసి తమ స్వాధీనంలోకి తెచ్చుకుంటోంది. ఆర్థిక హక్కులు కోల్పోయిన రాష్ట్రాలను కేంద్రం తమ జేబు సంస్థలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నది. ఫలితంగా ఆర్థిక స్వాతంత్ర్యత కోల్పోయిన రాష్ట్రాలు, రాజకీయ స్వాతంత్ర్యతను కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రాలు అన్ని రంగాల్లో కేంద్రంపై ఆధారపడే విధంగా ప్రస్తుత కేంద్ర విధానాలు అమలు జరుగుతున్నాయి.

రాజ్యాంగం ప్రకారం కేంద్రానికి 4 ప్రధాన బాధ్యతలున్నాయి. 1. కరెన్సీ ప్రింటింగ్ 2. ఎగుమతి - దిగుమతుల అమలు 3. విదేశాంగ విధానం 4. దేశ రక్షణ. వీటితోపాటు విశ్వ విద్యాలయాల నిర్వహణ ఉన్నప్పటికీ ప్రాథమిక ఉన్నత విద్య రాష్ట్రాల జాబితాలో కూడా ఉంది. కానీ నేడు కేంద్రం రాష్ట్రాల హక్కులైన 1. వ్యవసాయం 2. విద్యుత్ 3. పన్నులు 4. నీటి వనరులు 5. విద్య మొదలగు వాటినన్నిటినీ పార్లమెంటులో చట్టాలు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకుంటోంది. కేంద్ర విధానాలను వ్యతిరేకించిన

> సబ్సిడీలన్నిటికీ క్రమంగా కోత పెట్టడంతో బలహీనవర్గాల కొనుగోలు శక్తి తగ్గింది. నేటికీ 140 కోట్ల జనాభాలో 80కోట్ల మంది అర్థాకలితో ఉన్నట్లు దారిద్ర్య నివేదికలు చెబుతున్నాయి. 37 కోట్ల మంది కటిక దారిద్ర్యంలో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం దారిద్ర్యం నిర్మూలనకు కృషి చేయకపోగా, ఇలాంటి పరిస్థితుల్లో కూడా కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడానికే విధానాలు రూపొందించి అమలు చేస్తున్నది.

రాష్ట్రాలను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టడమేగాక, రాజకీయంగా ఫిరాయింపులను ప్రోత్సహించి పాలన కొనసాగిస్తున్నది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో మత సామరస్యాన్ని కొనసాగించడానికి బదులు దాన్ని విచ్ఛిన్నం చేసి మత తగాదాలను సృష్టిస్తున్నది. మనువాద సిద్ధాంతాన్ని అమలుచేసి దేశాన్ని 2వేల సంవత్సరాల వెనక్కి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నది.

ఆర్థిక హక్కులు కాజేయడం

ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి, దాని స్థానంలో నిటి అయోగ్ తెచ్చింది. ప్రణాళికా బద్ధంగా దేశాన్ని అభివృద్ధి చేయడానికి 1951 నుండి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక ప్రణాళికను రూపొందించి, ప్రణాళికలో రూపొందించిన కార్యక్రమాలను అమలు జరుపుతూ అభివృద్ధిలోకి రావడం జరిగింది. ప్రతీ ప్రణాళికకు నిధులు కేటాయించి ఆయా రంగాలను అభివృద్ధి పర్చడం జరిగింది.

నిటి అయోగ్ ఏర్పడిన తర్వాత రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాజేయడం మొదలైంది. ప్రణాళికా బోర్డు రద్దుతో క్రమంగా దేశాభివృద్ధి కుంటుబడింది. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టడం మొదలైంది. ప్రస్తుతం 120 భారీ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అమ్మివేశారు. లక్షల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు వారికి అప్పజెప్పడంతో ఆ సంస్థల యజమానులు ప్రపంచ ధనికవర్గంలో చేరిపోయారు. ప్రజలు మాత్రం దారిద్ర్యంలో మునిగిపోతున్నారు. అయినా ఆ అమ్మకపు ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.

జీఎస్టీ ఏర్పరచి రాష్ట్రాల పన్నుల ఆదాయాన్ని తగ్గించడం

మార్చి 1998 నుండి మే 2004 వరకు అటల్ బీహారీ వాజ్‌పాయ్ ప్రధానిగా ఉన్న కాలంలో జీఎస్టీ ప్రతిపాదన తెచ్చారు. ఒకేదేశం - ఒకేపన్ను విధానాన్ని రూపొందించి బహు పన్నుల విధానాన్ని రద్దు చేయాలని సెలవిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. ఇప్పుడు తమ మందబలంతో బిల్లును ఆమోదింపజేసుకుని, జీఎస్టీ కౌన్సిలు ఏర్పాటుచేసి ముఖ్యమంత్రులను, రాష్ట్రాల ఆర్థిక మంత్రులను సభ్యులుగా చేశారు. 2015 నుండి జీఎస్టీని కౌన్సిల్ నిర్వహించి అమలు చేస్తున్నారు. 3శాతం, 5శాతం, 8శాతం, 12శాతం, 28శాతంగా కేటగిరీలను నిర్ణయించారు. గతంలో వచ్చే ఆదాయం తగ్గినచో ఆ రాష్ట్రాలకు ఐదు సంవత్సరాల వరకు పరిహారం చెల్లిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. కానీ ఆ హామీని అమలు జరపడానికి నిధుల కొరతను కారణంగా చూపుతున్నారు. ప్రతిపక్ష పార్టీల పాలనలోని రాష్ట్రాలకు నిధుల విడుదలలో జాప్యం చేయడంవల్ల ఆ రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవా కార్యక్రమాలు ఆగిపోతున్నాయి. జీఎస్టీలో కేంద్రం పన్ను, రాష్ట్రాల పన్ను, సమగ్ర పన్నుల పేర్లతో వసూళ్ళు సాగిస్తున్నారు. కేంద్రంతో సమానంగా రాష్ట్రాల పన్నును వసూలు చేస్తున్నప్పటికీ కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఆదాయం తగ్గింది.

ఆర్థిక కమిషన్లు

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక కమిషన్లు వేసి తమకు వచ్చే పన్నుల్లో కొంతభాగాన్ని రాష్ట్రాలకు గతంలో నుండి ఇస్తున్నది. ప్రస్తుతం 15వ ఆర్థిక కమిషన్ (2021-2026) అమలు జరుగుతున్నది. ఈ ఆర్థిక కమిషన్ ముందస్తుగానే రాష్ట్రాలకు పన్నుల వాటా నిర్ణయిస్తుంది. 13వ ఫైనాన్స్ కమిషన్‌లో (2010-15) రాష్ట్రాలకు 32శాతం వాటా ఉండగా, 14వ ఫైనాన్స్ కమిషన్‌లో (2016-2020) 42శాతంగా పెంచారు. 15వ ఫైనాన్స్ కమిషన్‌లో తిరిగి తగ్గించి 41శాతంగా నిర్ణయించారు. ఉదాహరణకు 13వ ఫైనాన్స్ కమిషన్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 7.37 శాతం వాటా ఉండగా, రాష్ట్రం విడిపోయిన తర్వాత 14వ ఫైనాన్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్‌కు 4.305 శాతం, తెలంగాణాకు 2.437 శాతానికి తగ్గించారు. 15వ ఫైనాన్స్ కమిషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 4.047శాతం, తెలంగాణకు 2.102శాతానికి మళ్ళీ తగ్గించారు. ఈ విధంగా తగ్గింపులు చేయడంతో రాష్ట్రాల ఆదాయం భాగా తగ్గిపోయింది. రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రాలకు 15వ ఫైనాన్స్ కమిషన్ కాలానికి రూ.2,94,514 కోట్లు కేటాయించాలని కమిషన్ సూచించింది. అలాగే స్థానిక సంస్థలకు, ఆరోగ్యానికి, ప్రకృతి వైపరీత్యాలకు, పాఠశాల, ఉన్నత విద్యకు, వ్యవసాయ సంస్కరణలకు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కలిపి రెవెన్యూ లోటుతో సహా రూ.10,33,062 కోట్లు కేటాయించింది. అంటే ఏడాదికి రూ.2.60 లక్షల కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారు. ప్రస్తుతం కేంద్రానికి ఏటా రూ.27,57,820 కోట్లు పన్నుల రూపంలో వస్తున్నది. ఇందులో 10శాతం కూడా రాష్ట్రాలకు కేటాయించ లేదు. ఈ విధంగా ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాల కేటాయింపులను తగ్గిస్తూ రావడంతో స్థానిక సంస్థలకు (గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు) నిధుల కొరత ఏర్పడింది. దీనికితోడు



ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు కూడా తగ్గించింది.


ఉపాధి హామీ పథకాన్ని రూ.1,11,171 కోట్ల నుండి రూ.73 వేల కోట్లకు తగ్గించడం జరిగింది. కేంద్రం ఆర్భాటంగా ప్రకటించిన సబ్సిడీలన్నిటికీ క్రమంగా కోత పెట్టడంతో బలహీనవర్గాల కొనుగోలు శక్తి తగ్గింది. నేటికీ 140 కోట్ల జనాభాలో 80కోట్ల మంది అర్థాకలితో ఉన్నట్లు దారిద్ర్య నివేదికలు చెబుతున్నాయి. 37 కోట్ల మంది కటిక దారిద్ర్యంలో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం దారిద్ర్యం నిర్మూలనకు కృషి చేయకపోగా, ఇలాంటి పరిస్థితుల్లో కూడా కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడానికే విధానాలు రూపొందించి అమలు చేస్తున్నది.

> ఇప్పటికే కార్పొరేట్లకు 12లక్షల కోట్ల రుణాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అంతేకాక, ప్రభుత్వ రంగ సంస్థలను బుక్ వాల్యూ కన్నా తక్కువ ధరకు కార్పొరేట్ సంస్థలకు అంటగడుతున్నది. భారీ పరిశ్రమలైన జీవిత భీమా, గనులు, విద్యుత్, ఓఎన్‌జీసీ లాంటి ఆయిల్ సంస్థలను సైతం అడ్డగోలుగా వాటాల ఉపసంహరణల పేరుతో ప్రయివేటు వ్యక్తులకు అమ్మివేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని భూములతో సహా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి బహిరంగ ప్రయత్నాలే సాగుతున్నాయి. ఈ విధంగా రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాజేసి వాటిని దివాళా తీయించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఉపాధిని కూడా దెబ్బ తీస్తున్నారు.

అందులో భాగంగానే 27 బ్యాంకులను 12 బ్యాంకులుగా కుదించి నిధులను ఒకచోట పోగేసి, గతంలో అప్పులు తీసుకుని ఎగవేసిన వారికి తిరిగి రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకులను కేంద్రం పురమాయిస్తున్నది. బహిరంగంగా ఆర్థిక వేత్తలు నిరంతరం చర్చ జరుపుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం రుణాలు ఎగవేసిన వారికే మద్దతు తెలుపుతున్నది. ఇప్పటికే కార్పొరేట్లకు 12లక్షల కోట్ల రుణాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అంతేకాక, ప్రభుత్వ రంగ సంస్థలను బుక్ వాల్యూ కన్నా తక్కువ ధరకు కార్పొరేట్ సంస్థలకు అంటగడుతున్నది. భారీ పరిశ్రమలైన జీవిత భీమా, గనులు, విద్యుత్, ఓఎన్‌జీసీ లాంటి ఆయిల్ సంస్థలను సైతం అడ్డగోలుగా వాటాల ఉపసంహరణల పేరుతో ప్రయివేటు వ్యక్తులకు అమ్మివేస్తున్నారు. రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కూడా అమ్మివేసి ఉద్యోగులను తగ్గించడమో, జీతాలు తగ్గించడమో చేస్తున్నారు. కార్మికుల హక్కులను మొత్తంగాను కాజేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని భూములతో సహా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి బహిరంగ ప్రయత్నాలే సాగుతున్నాయి. ఈ విధంగా రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాజేసి వాటిని దివాళా తీయించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఉపాధిని కూడా దెబ్బ తీస్తున్నారు. విద్యా, వైద్యానికి దూరం చేస్తున్నారు. రాష్ట్రాల యూనియన్‌గా ఉన్న దేశాన్ని కేంద్రం హస్తగతం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండించాలి. ప్రజాస్వామ్య విధానాన్ని అమలు జరిపి ఫెడరల్ ప్రభుత్వంగా కొనసాగించడానికి ప్రజలందరూ సమాయత్తం కావాలి.

సెల్:949009866

వివరం	సంవత్సరం	కేటాయింపు	సంవత్సరం	కేటాయింపు
ఆహార సబ్సిడీ	2020-21	5,41,330	2022-23	2,06,831
ఎరువులు	2020-21	1,27,922	2022-23	1,05,222
పెట్రోల్ - గ్యాస్	2020-21	38,455	2022-23	5,813
ఇతరములు	2020-21	50,459	2022-23	37,773
	మొత్తం	7,58,165		3,55,639



అతడొక ప్రశ్నించే అక్షరం

"ప్రజలే నేను, ప్రజల వైపే నేను" అని ప్రకటించిన నిఖార్సైన ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్. "కలబడి నిలబడు... సంతకాలపై కాదు, సొంత కాళ్లపై" అంటూ యువతకు సందేశం ఇచ్చి "పాలరాతి బొమ్మయినా పార్లమెంట్ భవనమైనా వాడు చుడితేనే శ్రీకారం... వాడు కడితేనే ఆకారం" అంటూ శ్రమజీవి గొప్ప తనం చాటిన కవితా శిఖరం, అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్.

జగిత్యాలలో 1954 జనవరి 12న చిన్న రాజ్యం, లక్ష్మి దంపతులకు సాధారణ మధ్యతరగతి కుటుంబంలో అలిశెట్టి ప్రభాకర్ జన్మించాడు. చిన్నతనం నుండి తన చుట్టూ ఉన్న సమాజాన్ని అధ్యయనం చేసాడు. తండ్రి ఉద్యోగ రీత్యా కరీంనగర్‌లో ఉండటం వల్ల పదవ తరగతి వరకు అక్కడే విద్యాభ్యాసం. తండ్రి మరణానంతరం తిరిగి కుటుంబం జగిత్యాల చేరుకుంది.

ప్రభాకర్ మొదట్లో పెన్సిల్‌తో బొమ్మలు వేసేవాడు. మిత్రుల సలహాతో కవితలకు ఇండియన్ ఇంక్‌తో బొమ్మలు వేయడం నేర్చాడు. కవితాతృష్ణ గల ప్రభాకర్ తెలుగు కవితా వినీలాకాశంలోకి రాకెట్ లా దూసుకొచ్చాడు. 1974లో ఆయన రాసిన "పరిష్కారం" అనే కవిత ఆంధ్ర సచిత్ర వార పత్రికలో మొట్టమొదటిసారిగా అచ్చయింది. సామాజిక రుగ్మతల మీద తన అక్షర అస్త్రాలను సంధించటం మొదలుపెట్టాడు. కుటుంబ భారం తన మీద పడటంతో సిరిసిల్లలో ఫొటోగ్రఫీ నేర్చుకుని జగిత్యాలలో 1975లో పూర్ణిమ స్టూడియో ప్రారంభించాడు. 1976లో తన ఆదర్శాలకు అనుగుణంగా పేద బీడీ కార్మికురాలు అయిన భాగ్యంను వివాహం చేసుకున్నాడు. చిత్రకారుడిగా, ఫొటోగ్రాఫర్‌గా రాణిస్తూనే యువతను కేంద్రంగా చేసుకొని కష్టజీవి, మహిళ, ఆకలి, కవితలు రాశాడు. కాబట్టే సమాజం ప్రభాకర్‌ను ప్రజాకవిని చేసింది. అల్పాక్షరాల్లో అనంత అర్థాలు ఇచ్చే అద్భుత కవితలు ప్రభాకర్ ప్రత్యేకత. దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన కవిత అస్త్రాలు సంధించటం భరించలేని ఒక వర్గం ఆయనపై కక్ష కట్టింది. దీంతో ఆయన1978లో కరీంనగర్‌కి మకాం మార్చి శిల్పి స్టూడియోను నెలకొల్పాడు. కరీంనగర్‌లోని సాహితీ అభిమానులందరికీ ఆ స్టూడియోనే కేంద్రంగా ఉండేది. 1978లో "ఎర్రపావురాలు" మొదటి కవితా సంకలనం తదుపరి "మంటల జెండాలు "అనే మరో కవితా సంకలనం ఆవిష్కరించాడు. 1981లో వ్యంగ్యం, సామాజిక స్పృహల కలబోతగా గల "చురకలు" అనే కవితా సంకలనం విడుదల చేశారు. అందులోనే "న్యాయాన్ని ఏ కీలుకాకీలు విరిచే వాడే వకీలు" అంటూ వ్యంగ్యంగా న్యాయవ్యవస్థను వేలెత్తి చూపాడు. తను శవమై... ఒకరికి వశమై... తనువు పుండై... ఒకరికి పండై... ఎప్పుడూ ఎడారై... ఎందరికో ఓయాసిసై... అంటూ కేవలం 12 పదాలతో వేశ్యల హృదయ విదారక జీవితాన్ని కళ్ళముందు ఆవిష్కరించాడు. 1983లో భార్య ఇద్దరు పిల్లలతో హైదరాబాదుకు మకాం మార్చాడు. విద్యానగర్‌లో చిత్రకళ స్టూడియో ఏర్పాటు చేసి హైదరాబాదులో తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు. కానీ నగర జీవితం ప్రభాకర్‌కి ఏమాత్రం సరిపడలేదు. బతకడం, జీవించడం వేరు వేరు అంటాడు ప్రభాకర్.

నగరాల్లో బ్రతుకుదెరువు కోసం వచ్చిన చితికిన బతుకులు చూసి భరించలేకపోయాడు. కష్టజీవి గురించి "కాచిగూడ నిన్ను కాచి వడ పోస్తే ఒక నీళ్ల టీ... నారాయణగూడ నీపై నడిచి వెళ్తే ఒక దాల్ రోటీ. పట్నంలో బ్రతక వచ్చిన కష్టజీవి ఇక్కడ నీకు నీవే పోటాపోటీ" అంటూ నగర జీవితాన్ని కళ్లకు కట్టినట్లు స్పష్టీకరించాడు... "నగరాల్లో అత్యధికంగా, అత్యద్భుతంగా అస్థిపంజరాన్ని చెక్కే ఉలి ఆకలి" అంటూ ఆకలికి సరికొత్త నిర్వచనం ఇచ్చాడు. రిక్షా కార్మికులని చూసి "ఒక ఎముక ఒక మాంసం ముద్దను లాగుతున్నట్లు ఉంది" అని ఒకే ఒక వాక్యంలో రిక్షాకార్మికుడి జీవితాన్ని ఆవిష్కరించాడు. నాటి యువతరం నాలుకల మీద ప్రభాకర్ కవితలు అలవోకగా కదలాడాయంటే ఆ కవితలు వారి హదయాలను ఎంతగా ప్రభావితం చేశాయో అర్థం చేసుకోవచ్చు. నిస్సత్తువగా ఉండే యువతరం అంటే ప్రభాకర్‌కు పరమ అసహ్యం. అందుకే "అలా సమాధుల్లా అంగుళం మేర కూడా కదలకుండా పడుకుంటే ఎలా... కొన్నాళ్ళు పోతే నీ మీద నానా గడ్డి మొలచి నీ ఉనికి నీకే తెలిసి చావదంటూ" యువతను హెచ్చరించారు. "ఒక నక్క ప్రమాణ స్వీకారం చేసిందట ఇంక ఎవరిని మోసం చేయనని... ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిదట తోటి జంతువులను సంహరించనని .ఈ కట్టు కథ విని గొర్రెలు ఇంకా పుర్రెలూపుతూనే ఉన్నాయి" అంటూ నేటి రాజకీయ నాయకుల తీరును ఏకిపారేసాడు. ఎంత పేదరికాన్ని అనుభవించినా ఏనాడూ ఎవరి సహాయం ఆశించలేదు. ఒకవేళ ఎవరైనా మిత్రుడు సహాయం చేస్తే సున్నితంగానే తిరస్కరించే వాడు. ఏనాడూ సంపద కోసం ఆరాట పడలేదు. ఆత్మాభిమానం గల నిబద్ధ కవి ప్రభాకర్. కాబట్టే "గుడిసెలే మేడలను కడతాయి... అయినా మేడలు గుడిసెలను కొడతాయి" అంటూ, ఎవరీ హై హిల్స్ బంజారా హిల్స్ అంటూ, ధనస్వామ్య వ్యవస్థను ప్రశ్నించాడు. కవిత్వం సామాజిక ప్రయోజనం కోసమే అని నమ్మిన ప్రభాకర్ అహర్నిశలు అందుకోసం శ్రమించాడు. ఒక పత్రికలో సిటీ లైఫ్' పేరుతో ఆరు సంవత్సరాలు మినీ కవితలు రాశాడు. కేవలం ఆ కవితల కోసమే కొందరు ఆ పత్రికను కొనుగోలు చేసేవారు అంటే అతిశయోక్తి కాదు. అనారోగ్యం బారిన పడిన ప్రభాకర్ క్షయకు సరైన చికిత్స తీసుకోక 1993 జనవరి 12న కన్నుమూశారు.

"మరణం నా చివరి చరణం కాదు... మౌనం నా చితాభస్మం కాదు... నిర్విరామంగా నిత్య నూతనంగా కాలం అంచున చిగురించే నెత్తుటి ఊహను నేను" అంటూ నింగికెగిసిన కవితా కెరటం ప్రభాకర్.

(జనవరి 12న అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి)

- ములక సురేష్, 9441327666



బడి గీతం

పాఠశాల పూలతోటలో పరిమళించే పువ్వులం
పల్లెఒడిలో పరవశించే పసిడి మనసుల గువ్వలం

అందమైన పరిసరాలలో ఆకు పచ్చని మొక్కలం
చదువులనే ఆకాశమందున చక్కనైన చుక్కలం
పాలకడలికి తెల్లదనమును పంచి యిచ్చెడి నవ్వులం
ఆటపాటల అలసి మురిసే అలల తీరపు గవ్వలం

కల్లలెరుగని కపటమెరుగని ఎల్లలెరుగని పిల్లలం
భావి భారత ప్రగతి బాటన పరుగులెత్తే బాలలం
చదువు సాగే దారి లోన చిన్ని వెలుగు దివ్వెలం
చదువులమ్మ పాదములకు చేర్చి కూర్చిన మువ్వలం

తల్లిదండ్రుల కలలనన్నీ తప్పకుండగ తీర్చెదం
తెలంగాణా రూపు రేఖల తళుకు బెళుకులు చేర్చెదం
తల్లి భారతి భాగ్య రేఖలు మల్లె మాలగ గూర్చెదం
అవనిలో మన దేశ కీర్తిని అద్భుతముగా నిలిపెదం

- వెన్నెల సత్యం
9440032210

జనాభా నియంత్రణ వివాదం - బీజేపీ రాజకీయం

గత డిసెంబరు పార్లమెంటు సమావేశాల్లో ఇద్దరు బీజేపీ ఎం.పి.లు - రవి కిషన్, నిశికాంత్ దూబే - లోక్‌సభలో జనాభా నియంత్రణపై ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. అధికార పార్టీకి చెందిన ఎంపీలు అయివుండి ప్రయివేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టడం, అందునా, అదేదో ఒక ప్రత్యేక ప్రాంతానికో, ప్రత్యేక పరిమిత తరగతికో చెందిన అంశం మీద కాకుండా యావత్ దేశానికీ సంబంధించిన విషయం మీద ప్రయివేటు మెంబర్ బిల్లు పెట్టడం అంటే దాని వెనుక దాగి ఉన్న బీజేపీ ఎజెండా ఏమిటో ఊహించుకోవచ్చు. వివాదా స్పద అంశం మీద ముందు వ్యక్తులుగా చిచ్చు రేపడం, ఆ తర్వాత దాని పర్యవసానాలు తమకు లాభదాయకంగా ఉంటాయన్నది ధృవపడితే అప్పుడు అధికారికంగా ఆ ఎజెండాను ముందుకు తేవడం బీజేపీకి పరిపాటి అయిపోయింది. ఒకవేళ వివాదం బెడిసికొడితే, మాకేమీ సంబంధం లేదు, అది ఆ సభ్యుడి వ్యక్తిగత అభిప్రాయం అని చెప్పి తప్పించుకోవడం కూడా బీజేపీ ఎత్తుగడలో భాగమే.

సదరు బిల్లులో తక్షణమే జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందంటూ ఆ ఇద్దరు ఎంపీలూ ప్రతిపాదించారు. ఈ బిల్లు లోక్‌సభలో పెట్టక ముందు ఇంకో ఆరు నెలల్లో యూపీ అసెంబ్లీకి ఎన్నికలు రాబోతున్నాయనగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం "ఉత్తరప్రదేశ్ జనాభా (నియంత్రణ, స్థిరీకరణ, సంక్షేమం) బిల్లు, 2021ని అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అందులో ఉన్న ప్రతిపాదనల్లో ఆచరణాత్మకమైనవి తక్కువగా, రాజకీయంగా వివాదాస్పదం అయ్యేవి ఎక్కువగా ఉన్నాయి. ఆ తర్వాత జనాభా నియంత్రణ పక్షోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, యోగి ఆదిత్యనాథ్ వెలిబుచ్చిన అభిప్రాయాలు మరింత స్పష్టంగా హిందూత్వ ఎజెండా ఏమిటో సూచిస్తున్నాయి. "ఏదో ఒకానొక మతానికి చెందిన ప్రజల జనాభా తక్కిన తరగతుల ప్రజానీకం కన్నా ఎక్కువగా పెరిగిపోయి, ఇక్కడి మూలవాసుల (అంటే హిందువులు అని అనుకోవాలి) జనాభాను మాత్రమే స్థిరీకరించడం అనేది ఏ విధంగానూ అనుమతించబోము" అని ఆదిత్యనాథ్ ప్రకటించారు. ఇప్పటికే ఉత్తర భారతంలో హిందీ ప్రాంతంలో ముస్లింల జనాభా హిందువులతో పోల్చితే ఎక్కువగా పెరిగిపోతోందన్న పొరపాటు భావన బలంగా ప్రచారంలో ఉంది. దానిని మరింత రెచ్చగొట్టి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ వ్యూహం. యూపీ ఎన్నికలముందు అక్కడ అసెంబ్లీలో రేపిన వివాదాన్ని ఇప్పుడు తాజాగా లోక్‌సభలో రేపుతున్నారు.

ఇంతకూ జాతీయ సర్వే వెల్లడిస్తున్నది ఏమిటి?

1992-93 నాటికి ముస్లింలకు, హిందువులకు మధ్య సంతానోత్పత్తి రేటు (దీనినే ఫెర్టిలిటీ రేటు అంటారు)లో తేడా 1.1 ఉండేది. అంటే ఆనాటికి ముస్లిం జనాభా హిందువుల జనాభా కన్నా 1.1శాతం చొప్పున అధికంగా పెరుగుతూ ఉండేది. తాజాగా 2019-21లో చేసిన జాతీయ కుటుంబ సంక్షేమ సర్వే ప్రకారం ఈ తేడా 0.35కి తగ్గిపోయింది. అంటే గడిచిన ముప్పై సంవత్సరాల కాలంలో ముస్లింలలోనే జనాభా నియంత్రణ పథకాల ఫలితాలు ఎక్కువ ఫలితాలను ఇచ్చాయి.

ఉత్తరప్రదేశ్‌లో చూస్తే అక్కడ ముస్లిం జనాభా 20శాతం ఉంది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1981 నాటికి 5.8శాతంగా ఉండేది కాస్తా 2011 నాటికి 2.7కి తగ్గిపోయింది. అదే అస్సాంలో ముస్లిం జనాభా 33శాతం. అక్కడ ఇప్పుడు సంతానోత్పత్తి రేటు 1.9శాతం ఉంది. జమ్ము-కాశ్మీర్‌లో ముస్లిం జనాభా చాలా ఎక్కువ. అక్కడ 1981లో 4.5శాతంగా ఉండిన సంతానోత్పత్తి రేటు 2011 నాటికి 1.4శాతానికి పడిపోయింది. ఇది దేశం మొత్తం మీద సగటున ఉన్న సంతానోత్పత్తి రేటు 2శాతం కన్నా తక్కువగానే ఉంది. ఈ వివరాలను బట్టి హిందువులకన్నా ముస్లింలు కుటుంబ నియంత్రణ పద్ధతులను మెరుగ్గా పాటిస్తున్నారు అని స్పష్టంగా చెప్పవచ్చు.

జాతీయ సర్వే ఫలితాలను చూస్తే జనాభా నియంత్రణ మనదేశంలో సరైన దిశలోనే కొనసాగుతోందని చెప్పవచ్చు. 1951 నాటికి 5.9శాతంగా ఉన్న సంతానోత్పత్తి రేటు ఇప్పుడు రెండు శాతానికి పరిమితం అవడం బట్టి ఈ విషయం బోధపడుతోంది. అటువంటప్పుడు ఇవే విధానాలను కొనసాగిస్తే సరిపోతుంది. కాని ఆదేదో తీవ్రమైన తక్షణ సమస్య అయినట్టు బీజేపీ చిత్రీకరించడం చూస్తే ఆ పార్టీ అసలు ఎజెండా జనాభా నియంత్రణ ఎంతమాత్రమూ కానేకాదని కనపడుతోంది. ముస్లింలకు, హిందువులకు మధ్య సంతానోత్పత్తి రేటులో తేడా తగ్గడం, ముస్లింలలో జనాభా నియంత్రణ పద్ధతులను మెరుగ్గా పాటించడం, ముస్లిం జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలలో సంతానోత్పత్తి పెరుగుదల రేటు తక్కిన రాష్ట్రాలకన్నా సాపేక్షంగా తక్కువగా ఉండడం



వాస్తవాలు అయినప్పుడు వాటన్నింటినీ కప్పిపుచ్చి హిందువుల జనాభా తగ్గిపోతోం దంటూ విద్వేషాలను రెచ్చగొట్టడం హిందూత్వ మతోన్మాద రాజకీయ ఎజెండాలో భాగమే.

నిజానికి జరగాల్సినది ఏమిటి?

ఐక్యరాజ్యసమితి గణాంకాలు చూస్తే చాలా దేశాల్లో వయో వృద్ధుల శాతం జనాభాలో పెరుగుతూ, యువత శాతం తగ్గుతూ ఉంది. ఈ ధోరణి రాబోయే సంవత్సరాల్లో కూడా కొనసాగనుందని ఐరాస అంచనా. ఈ ధోరణి తొలుత జపాన్, స్కాండినేవియన్ దేశాలు, తదితర సంపన్న దేశాల్లో మొదలైంది. ఇప్పుడు అది అభివృద్ధి చెందుతున్న దక్షిణాసియా దేశాల్లో సైతం కనిపిస్తోంది. అందులో ఇండియా కూడా ఉంది. అటువంటప్పుడు బలవంతంగా జనాభా నియంత్రణ చర్యలు ప్రవేశపెట్టడం ప్రతికూల ఫలితాలనిస్తుంది. యూపీ ప్రభుత్వం ఇద్దరు కన్నా సంతానం ఎక్కువ ఉంటే ఆ దంపతులలో ఎవరికీ ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అర్హత ఉండదని తన ప్రతిపాదిత చట్టంలో పేర్కొంది. ఇది బలవంతంగా జనాభా నియంత్రణ అమలు చేయడం కిందే వస్తుంది. ఇటువంటి అనాలోచిత చర్యలు ఎంతమాత్రమూ పనికిరావు.

> ఇప్పటికే ఉత్తర భారతంలో హిందీ ప్రాంతంలో ముస్లింల జనాభా హిందువులతో పోల్చితే ఎక్కువగా పెరిగిపోతోందన్న పొరపాటు భావన బలంగా ప్రచారంలో ఉంది. దానిని మరింత రెచ్చగొట్టి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ వ్యూహం. యూపీ ఎన్నికలముందు అక్కడ అసెంబ్లీలో రేపిన వివాదాన్ని ఇప్పుడు తాజాగా లోక్‌సభలో రేపుతున్నారు.ఇది మోడీ ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకంలో మరో అంకం.

ప్రపంచంలో అధికంగా ప్రసూతి మరణాలు, నవజాత శిశువుల మరణాలు సంభవిస్తున్న దేశాల్లో భారతదేశం కూడా ఒకటి. వివిధ రకాల అంగవైకల్యాలతో జన్మిస్తున్నవారి సంఖ్య అధికంగా ఉన్న దేశాలలో కూడా భారతదేశం ఉంది. ఇక ఆకలి సూచికలో కూడా మన దేశం స్థానం దిగజారుతూనే ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైద్య, కుటుంబ సంక్షేమ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం తక్షణ ప్రాధాన్యతగా ఉండాలి. ఆ పని చేయడానికి ఈ బీజేపీ ప్రభుత్వం ముందుకు రాదు. పైగా వైద్యాన్ని మరింత ప్రయివేటుపరం చేస్తోంది. దాని ఫలితంగా పేద ప్రజానీకం సరైన వైద్యం పొందలేకపోతున్నారు. లేదా చేయించుకున్న వైద్యానికి ఫలితంగా అప్పులపాలవుతున్నారు. దేశంలో జరుగుతున్న రైతాంగ ఆత్మహత్యల్లో గణనీయ భాగం వైద్యానికి చేసిన అప్పులను తీర్చలేకపోయినందు వలన జరిగినవే. ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటూ, ప్రజల్లో రగిలే అసంతృప్తిని విద్వేష రాజకీయాల వైపు మళ్ళించడమే బీజేపీ వ్యూహం. ఇది మోడీ ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకంలో మరో అంకం.

- ఎమ్వీయస్

నేడు మానుకోటకు సీఎం కేసీఆర్ రాక

గులాబీమయమైన మానుకోట
సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం
ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు







నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో రూ.58 కోట్లతో నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు అధికార యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసింది మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతిరాథోడ్ జిల్లాపార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్యే భానోత్ శంకర్‌నాయక్ ఎంఎల్‌సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, జెడ్పీ ఛైర్మన్ బిందు ఆధ్వర్యంలో మానుకోటలో సీఎం పర్యటనకు సర్వం ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 10 గంటలకు ఉన్న స్టోన్ క్రషర్‌మిల్లుకు సమీపంలో ఉన్న భూముల్లో హెలిపాడ్ ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి కేసీఆర్ రోడ్డుమార్గంలో పాత కలెక్టెడ్ భవనం వద్ద ఉన్న టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి ప్రారంభిస్తారు అక్కడ నుంచి రోడ్డుమార్గంలో బస్సులో మూడు కోట్ల సెంటర్, ముత్యాలమ్మ గుడి సెంటర్, నెహ్రూ సెంటర్ అండర్ బ్రిడ్జి మీదుగా నూతన కలెక్టరేట్ భవనానికి చేరుకుంటాడు అక్కడ కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించి పరిశీలించిన అనంతరం కలెక్టర్ ప్రక్కన ఏర్పాటు చేసిన సభాస్థలిలో ప్రసంగిస్తారు టిఆర్ఎస్ శ్రేణులు 10వేల మందిని సమీకరించడానికి ప్రయత్నంచేస్తున్నారు. ప్రధానంగా ప్రతి కార్యకర్తకు పాస్ ఇస్తున్నారు. పాస్ ఉన్నకార్యకర్తను మాత్రమే అనుమతిస్తున్నారు. కలెక్టరేట్ భవనాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పార్టీ కార్యాలయాన్ని కూడా నిత్య నూతనంగా తీర్చిదిద్ది దిద్దారు మంత్రులు ఎమ్మెల్యే ఎంపీ లు హెలిపాడ్ స్థలాన్ని పార్టీ భవనాన్ని కలెక్టరేట్ భవనాన్ని తని ఖీ చేశారు సీఎం కేసీఆర్ ఏర్పాట్లను సభ వేదికను పరి శీలించారు. ప్రధానంగా సీఎం సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీగా పోలీసులను మోహరిం పజేశారు. ముందస్తుగానే ప్రజా ప్రతినిధులు పోడు రైతులతో చర్చలు జరిపి బుజ్జగించారు. ఫిబ్రవరి మాసం నుండి పోడు పట్టాలు ఇస్తామని వారికి నచ్చ చెప్పారు. పట్టణాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు పట్టణంలో మొత్తం అత్యంత సుందరంగా డివైడర్లకు రంగులు వేశారు. రోడ్లపై నీళ్ల కొట్టారు గులాబీ తోరణాలను రోడ్లవెంబడికట్టారు. మంత్రులు ఎంపీ,ఎమ్మెల్యేలు ప్రముఖులు ఉన్న ఫ్లెక్సీలను భారీగా కట్టారు. అండర్ బ్రిడ్జితో పాటు డివైడర్ల పైన రంగురంగుల బొమ్మలు వేశారు. గతుకుల రోడ్లపై దారును సిమెంట్ ని వేసి మరమ్మత్తు చేశారు. బంధం చెరువు వద్ద సుమారు 60 కిలోమీటర్ల దూరంలో అధునాతనంగా తారు రోడ్డు వేశారు కలెక్టరేట్ భవనాన్ని చుట్టూ గార్డెనింగ్ ఏర్పాటు చేశారు భారీ మైక్ సెట్ లను ఏర్పాటు చేశార నూతన కలెక్టరేట్లో 32 శాఖలకు చాంబర్లను ఏర్పాటు చేశారు నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు మాత్రమే ఆహ్వానిస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న వార్డు మెంబర్లు, సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్లు, మార్కెట్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, నామినేట్ పోస్టుల్లో ఉన్న వారిని మాత్ర మేసభకు అనుమతిస్తున్నారు. సాధారణ ప్రజలకు అనుమతి ఇవ్వడం లేదు ముఖ్యంగా కెసిఆర్ ప్రజాప్రతినిధులతో మాట్లాడడానికి గాను సభ ఏర్పాటు చేసినట్టు మానుకోట పట్టణంలో కేసీఆర్ బస్సు తిరగడానికి అనుకూలంగా విద్యుత్ స్తంభాలను తీగలను మార్చారు మానుకోట పట్టణాన్ని అధునాతనంగా తీర్చిదిద్దారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పలు డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులను బుధవారం కమిషనర్ ప్రావీణ్య పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బల్దియా పరిధిలోని పూర్తయిన పలు అభివృద్ధి పనులను బిల్లుల చెల్లింపు నిమిత్తం పరిశీలించారు. పరిమలకాలనీలో నిర్మించిన పార్కు, నక్కలగుట్ట వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వసతులు, జవహర్ కాలనీ, గోపాల్పుర్, చింతగట్టు, హాసన్పర్తి ప్రాంతాల్లో నిర్మించిన అంతర్గత సిసి రోడ్, మురుగు కాలువలను పరిశీలించారు.కమిషనర్ వెంట బల్దియాఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, డీసీపీ ప్రకాష్ రెడ్డి, డీఈలు సంతోష్‌బాబు, సారంగం ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

తల్లి చెంతకు చేరిన చిన్నారి



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పిట్టకాయలబోడు తండా కు చెందిన బానోతు చిన్ని, భీమన్న దంపతులు తమకు రెండవ సంతానంగా జన్మించిన ఆడపిల్లను హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీపరశురాం దంపతులకు అక్రమంగా దత్తత ఇవ్వడం జరిగింది. బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం గా ఎవరు దత్తత తీసుకున్న సి ఎ ఆర్ ఎ నిబంధనల మేరకు మాత్రమే దత్తత తీసుకోవాలి. అలా కాకుండా అక్రమంగా ఎవరు దత్తత తీసుకున్న లేదా ఇచ్చిన ఇద్దరు శిక్షార్హులే అవుతారు. అయితే పిట్టకాయల బోడు తండాకు చెందిన దంపతులు అక్రమంగా దత్తత ఇచ్చిన విషయం స్థానిక న్యూస్‌పేపర్లో రాగా, నెక్కొండ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ కేసు కూడా నమోదైంది. జిల్లా బాలల పరిరక్షణ అధికారులు, జిల్లా బాలల సంక్షేమ సమితి పై విషయాన్ని తెలుసుకుని అక్రమంగా దత్తత తీసుకున్న లక్ష్మీ పరుశురాములను హైదరాబాదు నుండి పిలిపించి హనుమకొండ లోని శిశు గృహలో పాపను ఉంచడం జరిగింది. ఈ క్రమంలో కన్న తల్లిదండ్రులైన చిన్ని, భీమన్నలు మా పాప మాకు కావాలని, మరొకసారి ఇలాంటి తప్పు చేయమని గట్టిగా ప్రయత్నం చేశారు. కానీ బాలల సంక్షేమ సమితి ఈ కేసు విషయమై కూలంకషంగా పరిశోధించి, పోలీస్ శాఖ సహకారంతోనే ప్రత్యక్షంగా ఆ తండాను సందర్శించి ఆ గ్రామస్తులు అభిప్రాయం తెలుసుకొని ఎలాంటి అమ్మకాలు జరగలేదని ఎంక్వయిరీ లో తెలిన తర్వాత తిరిగి ఆ పాపను వారి కన్న తల్లిదండ్రులకే అప్పజెప్పాలని నిర్ణయించి బుధవారం వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమక్షంలో పాపను తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. దాదాపు నెల రోజుల నుండి సాగుతున్న ఈ విచారణలో ఎట్టకేలకు పాప అమ్మ ఒడిలోకి చేరింది. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ, సభ్యులు డాక్టర్ ఆకులపల్లి మధు, సంపత్ సుజాత, షాహెదా బేగం, బండ రామలీల డి సి పి యు సోషల్ వర్కర్ పద్మలత, చైల్డ్ లైన్ కౌన్సిలర్ ప్రభ, మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్ కుమార్‌లు పాల్గొన్నారు.

రూ.10 కోట్లతో చలివాగు ప్రాజెక్టు ఆధునికీకరణ

చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం
సమ్మక్క బ్యారేజ్ నిర్మాణంతో చలివాగుకు సమృద్ధిగా నీరు
తైబంది నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

చలివాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 60 ఏళ్ల పూర్తయిందని, ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ.10.21 కోట్లకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అతిత్వరలోనే ఆధునీకరణ పనులు చేపడతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు యాసంగి పంటలకు తైబంధి నీటి విడుదల కార్యక్రమం బుధవారం చేపట్టగా ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొని నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాసంగి రెండో పంటకు 1300 ఎకరాలకు నీటి విడుదల చేసినట్లు తెలిపారు. నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చలివాగు ప్రాజెక్టు ఆధునికరణ పనులు రివిట్మెంట్, కాలువల మరమ్మత్తు పనులు పూర్తయితే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని అన్నారు. దేవాదాల సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం పూర్తయిందని, దీంతో చలివాగు ప్రాజెక్టులో నీటిమట్టం సమద్ధిగా ఉంటుందన్నారు. తాగునీరు, సాగునీటికి సమస్య ఉండదని తెలిపారు. దేవాదుల అధికారులు కూడా ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం మెయింటెన్ చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని, సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు అబ్బు ప్రకాష్ రెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి, అరికిళ్ల ప్రసాద్, ఎంపిటిసిలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, మేకల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-సుబేదారి

శాయంపేట మండలం పెద్దకోడపాక రెవిన్యూ పరిధిలోని సర్వే నంబరు 632,633 ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి పరిరక్షించాలని కోరుతూ బుధవారం సిపిఎం నాయకులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి మాట్లాడుతూ శాయంపేట మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ పరిధిలో కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములున్నాయన్నారు. ఇట్టి భూములు ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా కన్యాకాంతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొంతమంది భూకబ్జాదారులు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి 632, 633 సర్వే నంబర్లలోని భూములకు హద్దులు నిర్ణయించి పరిరక్షించడంతో పాటు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం పట్ల విచారణ జరిపించి హద్దులు నిర్ణయించాలని ఆర్డీవో కు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం చుక్కయ్య శాయంపేట మండల నాయకులు మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు ఎత్తివేసేందుకు కేంద్రం కుట్ర

శాసన మండలి సభ్యులు కడియం శ్రీహరి



నవతెలంగాణ -హన్మకొండ

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆరోపించారు. బుధవారం ఆయన హనుమకొండ నక్కలగుట్టలోని హరిత హెూటల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.1961 నుండి 2021 వరకు దేశంలో ఎస్సి, ఎస్టీ జనాభా పెరిగిందని పెరిగిన జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన జనాభాప్రకారం ఎస్సిలకు 18 శాతం, ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలని యువతకు ఉద్యోగాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తే ఎస్సి ఎస్టీ ఉద్యోగులు రోడ్డుపాలు అయ్యే ప్రమాదం ఉందని ఆవేధన వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టి విద్వేషాలు రెచ్చగొడుతుందని బీజేపీ పాలనలో ఎస్సి,ఎస్టీ మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. చివరకు ఆహారపు అలవాట్లను కూడా బీజేపీ నియంత్రిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో కొత్తగా 744 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందని తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ జరగటం లేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత జాతి అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు స్కీం అమలు చేస్తున్నామని దళితులకు ఇది ఒక అద్భుతమైన పథకం అని ప్రశంసించారు. రాష్ట్రంలో త్వరలో గిరిజనబంధు కూడా ప్రవేశపెడుతామని తెలంగాణ మాడల్ ను దేశవ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని భారత రాష్ట్ర సమితి దేశవ్యాప్తంగా సంచలనం సష్టించడం ఖాయం అని అన్నారు.

ఈ సమావేశంలో ఎంపీ పసునూరి దయాకర్ ,మాజీ ఎంపీ సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మానుకోట అష్టదిగ్బంధనం

1600 మంది పోలీసులతో భారీ బందోబస్తు
ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-మహబూబాబాద్

సీఎం కెసిఆర్ మహబూబాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా 1600 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా బుధవారం మానుకొండ పోలీసులకు ప్రత్యేక సలహాలు సూచనలు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ మాట్లాడారు. 12వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన కలెక్టరేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంగా అన్ని ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొత్తం మహబూబాబాద్ పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేసి భారీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 1600 మంది పోలీస్ అధికారులు సిబ్బంది తో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అందులో ముగ్గురు ఎస్పీలు,4 అడిషనల్ ఎస్పీలు,17 డిఎస్పీలు, 63 సిఐ లు, 160 ఎస్ఐలు సిబ్బందితో కలిపి 1600 మందితో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో పోలీస్ అధికారులతో పికెట్స్ ఏర్పాటు చేసి వాహన తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు ప్రణాళికతో కలెక్టరేట్, పార్కింగ్ స్థలం,హెలిప్యాడ్ వద్ద పోలీసు బలగాలను మొహరింపజేసినట్లు తెలిపారు.

దేశంలో ఆదర్శంగా తెలంగాణ పల్లెలు

రూ.80 లక్షలతో నూతన జీపీ భవనాలకు శంఖుస్థాపన



పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సిఎం కేసీఆర్ పరిపాలనలో దేశంలోనే తెలంగాణ పల్లెలు ఆదర్శంగా నిలిచాయని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గవిచెర్ల, సొమ్లతండా, తీగరాజు పల్లి, నర్సానగర్ గ్రామాలలో రూ.80 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవ నాలకు శంఖుస్థాపన చేశారు.గాంధీనగర్ గ్రామంలో రూ.50.00 లక్షలతో సీసీ రోడ్లు, స్మశానవాటిక, డంపింగ్ యార్డ్,పల్లె ప్రకతి వనాలను ప్రారంభించారు. గ్రామంలో బస్ స్టాండ్,గ్రామ స్వాగత తోరణం,గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు తెలంగాణ ప్రాంత అభివృద్ధిని విస్మరించాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత సిఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందన్నారు. నేడు మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా నేడు గ్రామాలు అభివద్ధి లో ఉరకలు పెడుతున్నాయన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోని అన్నిగ్రామాలు, పల్లెలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.గత పాలకులు గ్రామాల అభివద్ధిని మరిచిపోయారు.ఓట్ల కోసమే గత పాలకులు రాజకీయం చేశారని మండిపడ్డారు.మన గ్రామాలు మరింత అభివద్ధి చెందాలంటే వచ్చే పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వమే ఉండాలన్నారు.

గ్రామాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులను తరిమికొట్టాలన్నారు.బిజెపి నాయకులు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఏఏ పథకాలు అమలు చేస్తున్నారో ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు దొనికెల రమా శ్రీనివాస్, కరుజుగుత్తా రమా గోపాల్, గుగులోతు మంగ్యా నాయక్, జాటోత్ చత్రునాయక్, రాయపాటి యాకాంబ్రం వెంకటేశ్వరరావు, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ఛైర్మన్ వేల్పుల కుమారస్వామి, ఎంపీటీసీలు గూడ సంపత్ రెడ్డి, నరసింహస్వామి,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనఊరు-మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులకు ఆదేశించారు. మన ఊరు మన బడి పనుల అభివృద్ధిపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ఇంజనీరింగ్, జిల్లావిద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనుల అభివద్ధి, సాంకేతిక విషయాలపై తగిన సూచనలు ఇచ్చారు.ఆలస్యం పై అధికారులపై అసంతప్తి వ్యక్తం చేసారు.

మండలాల వారిగా సంబంధిత అధికారులు పంచాయతీ శాఖ సమన్వయంతో మోడల్ స్కూల్స్, ఉపాధిహామీ పనులను మండల స్పెషల్ ఆఫీసర్లు సర్పంచ్‌లతో సమన్వయము చేసుకొని పనులు త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని ఈ నెల 20 వ తేది వరకు పూర్తి చేసి, పూర్తి అయిన పనులకు వెంటనే బిల్స్ పేమెంట్ చేయాలన్నారు. పనులు పూర్తి అయిన వెంటనే సంభందిత పాఠశాల గదులలో పూర్తి స్థాయిలో శుభ్రం చేసి పెయింటింగ్ పనుల ను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రములో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,వివిధ మండలాల స్పెషల్ ఆఫీసర్లు, డీ ఈ వో అబ్దుల్‌హై ,కో ఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ఈఈలు, డీఈలు, ఏఈలు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంఎన్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల జాతరకు తగిన ఏర్పాట్లు చేస్తాం

కొండాయి, ఐలాపురం జాతర ప్రాంతాలను సందర్శించిన ఐటీడీఏ పీఓ అంకిత్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

రానున్న ఫిబ్రవరి నెలలో జిల్లాలోని గిరిజన గ్రామాల్లో జరుగుతున్న జాతరకు ఐటీడీఏ ద్వారా తగిన ఏర్పాట్లు చేస్తామని ఐటీడీఏ పీఓ అంకిత్‌అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామంలో కొలువై ఉన్న గోవిందరాజులు, కొండాయిలోని సమ్మక్క-సారలమ్మ, దొడ్ల,కొండాయి, మల్యాల రోడ్లను బుధవారం పిఓ పరిశీలించారు. కొండాయి సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు ద్విచక్ర వాహనంపై పీఓ రోడ్లను పరిశీలిస్తూ ఐలాపురం వరకు వెళ్లారు. మినీ మేడారం జాతర ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు ఉండడంతో అదే సమయంలో ఇక్కడ జాతరలు జరుగుతుంటాయని పూజారులు వెల్లడించారు. ఈ జాతరలు ఉండడంతోఈ రోడ్డు మార్గంలో వచ్చే వాహనాలకు కూడా రోడ్లు మరమ్మతులు చేయించాలన్నారు. దొడ్ల గ్రామంలోని సారలమ్మ ఆలయం, మల్యాలలోని సమ్మక్క ఆలయం, నాగులమ్మ ఆలయం, కొండాయిలోని గోవిందరాజుల ఆలయాన్ని పెయింటింగ్, విద్యుదీకరణ, మరుగుదొడ్లు, తాగునీటి వసతి ఇతర పనులను సకాలంలో చేయాలని ఐటీడీఏ ఈఈ హేమలతను పీఓ ఆదేశించారు. జాతరకు ఎంత మంది భక్తులు వస్తారు.. ఎన్ని రోజులు ఉంటారని, వారికి ఎలాంటి సదుపాయాలు కావాలని సర్పంచ్ వెంకన్న, పూజారులు గోవర్ధన్‌ను అడిగి తెలుసుకున్నారు. భక్తుల కోసం కల్పించే సౌకర్యాలను జనవరి మూడో వారంలోగ కార్యక్రమంలో ఈఈ హేమలత, ఎస్ఓ రాజ్‌కుమార్, డీఈఈ నవీన్‌కుమార్, ఏఈఈ అబీద్‌ఖాన్, పూజారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు కోరారు. సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను ఎ పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ హమాలి అడ్డ వద్ద హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మర శేఖర్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు కార్మిక చట్టాలను మార్పు చేస్తూ పెట్టుబడుదారులకు అనుకూలంగా చేసిందన్నారు. అమాలి కార్మికులకు సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందిస్తామని ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇస్తామని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరిచ్చిందన్నారు .పెట్రోలు డీజిల్, గ్యాస్ ,నిత్యవసర సరుకుల ధరల్ని విపరీతంగా పెంచుతున్న మోడీ విమానానికి వాడేఫ్యూల్ రేటును మాత్రం పెంచకపోవడం పరోక్షంగా పెద్దలకు అనుకూలంగా మరేం కాదని విమర్శించారు. మోడీ అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ఏప్రిల్ 5న చలో పార్లమెంటు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లాలో ఉండే కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో తరలిరావాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య ,అమాలి సంఘం నాయకులు ఐలయ్య, మామిడి ముత్తయ్య, రవీందర్, పోశయ్య ,రఘు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరిత గతిన పనులు పూర్తి చేయాలి




నవతెలంగాణ-జనగామ

ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులను పరితగతిన పూర్తి చేయాలని జనగామ అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ జనగామ పట్టణంలోని 23, వ వార్డు మాడ్రన్ మార్కెట్, తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సౌకర్యార్థం జనగామలో ప్రభుత్వం కల్పించిన అనేక సౌకర్యాలు కల్పనకు అధిక నిధులు కేటాయిస్తూ వివిధ అభివద్ధి పనులు చేపడుతుందని తెలిపారు. నిర్దిశతలక్ష్యంలోగా పనులను పూర్తి చేసి ప్రజలకు ఉప యోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిష నర్ రజిత, డిఈ లను ఆదేశించారు.అనంతరం లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన అభివద్ధి పనులను పరిశీలించారు. భోజనశాలలో తయారు చేస్తున్న ఆహారాన్ని పరిశీలించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం రుచికరంగా అందించాలని ఆదేశించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన విద్య సంస్కరణల గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ విద్యా బోధన నేర్చుకోవడం తదితర అంశాలను గురించి అడిగారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకు నేలా అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు, ఈ తనిఖీల్లో అదనపుకలెక్టర్ వెంట జనగామ కమిషనర్ రజిత, డిఈ, నెల్లుట్ల సర్పంచ్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





మద్దిరాల నారాయణకు డాక్టరేట్



నవతెలంగాణ-వరంగల్

సేవాభారతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 ఏళ్లుగా చేస్తున్న సాహిత్య, సామాజిక సేవలను గుర్తించి సామాజిక సేవకులు వరంగల్ కాశిబుగ్గ కు చెందిన మద్దిరాల నారాయణకు ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్శిటీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వారి డాక్టరేట్‌ను జనవరి 28న అందుకోనున్నారు. ఆసియా వేదిక్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ వారి డాక్టరేట్ అవార్డును ఆసియా వేదిక్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమిళనాడులోని హెూసూరులో గౌరవ డాక్టరేట్ మద్దిరాల నారాయణకు ఇవ్వనున్నట్లు యూనివర్సిటీ కో ఆర్డినేటర్ స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ ఛైర్మన్‌లయన్ డాక్టర్ అకుల రమేష్ మంగళవారం తెలిపారు. డాక్టరేట్‌కు సంబంధించిన కన్ఫర్మేషన్ లేటర్‌ను నారాయణకు పంపించడం జరిగిందని వివిధ సాహిత్య, సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తను చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌కు సిఫార్సు చేయడం జరిగిందన్నారు. నారాయణకు డాక్టరేట్ రావడంపట్ల చిన్ననాటి స్నేహితులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దేవు సాంబయ్య తల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. బుధవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి ఆమె భౌతికకాయనికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేవు సాంబయ్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారివెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్, మాజీ సర్పంచ్ లు గుర్రం రవీందర్, తోట కుమారస్వామి, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ మామిడి అశోక్ పాల్గొన్నారు.

ఏకశిల హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంక్రాంతి అనగా నూతన కాంతి, విద్యార్థులలో నూతనోత్సవాలు నింపడానికి, తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి తెలుగుంటి పండుగ అయిన రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కెయుసి రోడ్, హన్మకొండ నందు గల ఏకశిల హై స్కూల్ లో సంక్రాంతి వేడుకలను కన్నుల పండుగ గా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో చక్కగా ముస్తాబై రావడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో రంగు రంగుల ముగ్గులు వేసి, వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టి, రేగు పండ్లు, నవధాన్యాలు, బంతిపూలు, చెరకు గడలతో అలంకరించారు. గాలి పటాలు ఎగురవేసి, పలహారాలు పంచడం జరిగింది. పాఠశాల ఆవరణం అంతా సంక్రాంతి సంబరాలతో కళ కళలాడింది. పిల్లలందరూ ఆటా పాటలతో కోలహాలం చేశారు. చిన్నారి హరిదాసుల సందడి, భోగి పండ్లు పోయడం ప్రధాన ఆకర్షణ గా నిలిచాయి. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల ఛైర్మన్ శ్రీ గౌరు తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ, నూతన సంవత్సరం మొట్ట మొదట జరుపుకునే పండుగ సంక్రాంతి అని, తర తరాల నుండి వారసత్వంగా వస్తున్న సాంప్రదాయ పర్వదినాలను సంతోషంగా జరుపుకోవాలని, జన జీవనంలో భాగమైన పండుగలను పరిరక్షించుకోవాలని, విద్యార్థులకు సూచించారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో నూతన కాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ శ్రీ బేతి కొండల్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి బేతి శైలజా రెడ్డి గారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నీల సుష్మా రెడ్డి గారు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, వేణుగోపాల్, స్వప్న, స్వాతి, కల్పన, నిర్మల, సుమలత మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్య సోసైటీలకు రూ.10 లక్షల రుణాలివ్వాలి



నవతెలంగాణ-వేలేరు

ప్రతీ మత్స్య సోసైటికి రూ.10 లక్షల ఉచిత రుణాలు ఇవ్వాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల కేంద్రం వేలేరులోతెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం (టిఎంకెఎంకెఎస్) మండల విస్తృత సమావేశం మండల కార్యదర్శి గుండు సాంబరాజు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా టిఎంకెఎంకెఎస్ జిల్లా సదస్సు కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన మండల విస్తృత సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం-అభివద్ధికై 2023 సంవత్సరం బడ్జెట్లో 5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి, ప్రతీ మత్స్య సోసైటికి 10 లక్షల రూపాయలు ఉచిత రుణాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈనెల 30న ఉదయం 11 గంటలకు హనుమకొండ లోని ఆర్ట్స్,సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో మత్స్యకారు సొసైటీ అధ్యక్షులు ఇట్టబోయిన సంపత్, మండల నాయకులు, దండ వేణి కుమారస్వామి, రేగుల నాగరాజు, యాటపోతు సంపత్, ముప్పారపు సాంబరాజు, ఇట్టబోయిన భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు .

జెడ్పీటీసీ నిధులతో నూతన బోరు

నవతెలంగాణ-ఐనవోలు

బుధవారం గర్మిళ్లపల్లి గ్రామ స్మశానవాటికలో మండలం జడ్పీటీసీ నిధులతో బోర్ వేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జడ్పీ వైస్ ఛైర్మన్ గజ్జల శ్రీరాములు, స్థానిక సర్పంచ్ గండి మల్లికాంబ రమేష్, ఎంపీటీసీ బీరం. మౌనిక దేవేందర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వేలేరు

ఎర్రబెల్లి నుండి హవల్దార్ పల్లె వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను సర్పంచ్ గూడ కవిత రాజ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ సీడీఎఫ్ నిధులు సూమారు రూ.46 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో గ్రామంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో, తండాలో సీసీ రోడ్లుపూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లం సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్పలసతీష్, డీఈ సాంబశివరెడ్డి, ఏఈ సంతోష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగిరి స్వామి ఆలయంలో ఇరుముడి ధారణ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరిస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వాములకు ఇరుముడి ధారణ కార్యక్రమం నిర్వహించారు. శాయంపేటకు చెందిన కందగట్ల రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వా ములు 41 రోజులు మండల దీక్ష ముగించగా, పరకాల పట్టణంలోని అయ్యప్ప సన్నిధానం గురు స్వాములు బాపూరావు, దేశపతి అయ్యప్ప స్వాములకు ఇరు ముడి ధారణ చేశారు. ఆలయం నుండి అయ్యప్ప నామ సంకీర్తన చేస్తూ శబరి మల యాత్రకు తరలి వెళ్లారు. ఈ కార్యకమంలో అయ్యప్ప స్వాములు కుమార స్వామి, కుమార్, భాషని మల్లికార్జున్, మోత్కూరు శివ, మురళి, బాలకష్ణ, రవీం ద్రాచారి, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : బీజేపీ



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో బిజెపిఆధ్వర్యంలో బుధవారం రైతుదీక్షను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరు బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మొలు గూరి బిక్షపతి మాట్లాడుతూ గత సంవత్సరం నడికూ డ, పరకాల మండలాలకు చెందిన రైతులు అకాల వడగండ్ల వానతో తీవ్ర పంట నష్టం చెంది ఉంటే టిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యే పంట దెబ్బతిన్న పరిస్థితిని సమీక్షించి తక్షణ సహాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకుకూడా సరైన న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు మిర్చి పంట నష్టపోయిన వారికి ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున, మొక్కజొన్న పంట నష్టపోయిన వారికి ఎకరాకు 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు వెళ్లి రైతుల కష్టాలను చూసి మూడులక్షలు చొప్పున చెక్కులు ఇవ్వడం జరిగిందని తన సొంత రాష్ట్రంలో రైతులకు పట్టించుకోవడం లేదని అన్నారు.

పరకాల ఎమ్మెల్యే మొసలి కన్నీరు కార్చి రైతులకు న్యాయం చేస్తానని ఇప్పటివరకు న్యాయం చేయలేదని ఇప్పటినుండి రైతుల పక్షాన బిజెపి పార్టీ పోరాడి రైతులకు న్యాయం చేసేదాకా వదిలేది లేదని తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ మాట్లాడుతూ తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందని సీఎం ప్రధానిని కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఇంత దురాహంకారం పనికిరాదని వచ్చే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని తెలిపారు. డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అని రైతును కాపాడలేని ప్రభుత్వం ఎందుకని అన్నారు. ప్రతిఒక్కరికి ఒకదినం ఉన్నట్టు తెలంగాణ ప్రభుత్వానికి రైతులు ఒక దినాన్ని పెట్టాలని తెలిపారు. దేశానికి ఒక సైనికుడు ఎంత ముఖ్యమో దేశంలోపల రైతన్న అంత ముఖ్యుడని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పెసరు విజయచంద్ర రెడ్డి మాట్లాడుతూపక్క నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో వెళ్లి వారికి వాగ్దానాలు ఇచ్చి నెరవేర్చి తన సొంత నియోజకవర్గంలో ఏ పని చేయని దద్దమ్మ మన ఎమ్మెల్యే అని అన్నారు. బిజెపి ఒకరోజు నిరసన కార్యక్రమానికి అనుమతికోరగా అనుమతి ఇవ్వకుండా చేయడం విడ్డరమని రాబోయే ఎన్నికలలో పరకాలలో బీజేపీ గెలుస్తుందని అప్పుడు టిఆర్ఎస్ నాయకుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి, డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, సత్యనారాయణరావు, కాచం గురు ప్రసాద్, ఎర్రంరామన్న, ఆర్పి జయంతి లాల్ ,దేవునూరి మేఘనాథ్, మార్త బిక్షపతి, పుట్ట రవీందర్, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, గురజాల శ్రీరామ్ రెడ్డి, సంఘ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించాలి : సీపీఎం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని సర్వే నెంబర్ 632/1, 633 లోని ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం పరకాల ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపెద్దకోడపాక రెవెన్యూ పరిధిలో కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతూ అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అధికార పార్టీ నాయకులే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి సర్వే నెంబర్ 632/1,633 లలో భూములకు హద్దులు నిర్ణయించి, ఆభూములను నిరుపేదలకు ఇళ్ల స్థలాల కు కేటాయించాలని, డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించిన ట్లు తెలిపా రు.

ఈ కార్యక్రమంలో తె లంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జిల్లా నాయకులు దొగ్గల తిరుపతి, మండల నాయకులు మంద సురేష్, తెలంగాణ సాహితి జిల్లా కన్వీనర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరామర్శ



నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాట్రాపల్లి గ్రామఉపసర్పంచ్ జల్లి క రజిత అమ్మమ్మ బట్టమేకల ఎల్లమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బుధవారం పరామ ర్శించారు. మృతురాలి కుమారులైన బట్టమేకల కొమురయ్య, బట్టమేకల రవిలను ఓదార్చి సానుభూతి తెలిప్హారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూలుగుసాగర్ రెడ్డి, జెడ్పిటిసి గూడసుద ర్శన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కట్ల పోశాలు,నాయకులు కర్ర రాజిరెడ్డి,ఐలయ్య మేకల దూడయ్య,రమేష్,రవి,ఎల్లయ్యలు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో...

గ్రామానికి చెందిన ననుమాస మంజుల ఇటీవల మతి చెందగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి స్వగహానికి వెళ్లి మృతురాలి భర్త రాజు ఇద్దరు ఆడపిల్లలు రుచిత, అక్షితలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

అనంతరం మంజుల కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాసం రజిత సాంబయ్య, ఎంపీపీ కళావతినరహరి, వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య,నాయకులు దొనికెల మల్లయ్య, ననుమస హరిబాబు,కొండా నరేష్,దడిగేల హరిబాబు, సిరబోయిన కట్టయ్య,ననుమస యాకయ్య, తదితరులు మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మల్లికుదుర్ల విద్యార్థిని శ్వేత



నవతెలంగాణ-వేలేరు

ఈ నెల 11 ,12 ,13 న నిర్మల్లో జరిగే 9 వ సీనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జెడ్పిహెచెస్ మల్లికుదుర్ల విద్యార్థిని కే.శ్వేత ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ ఎం దుర్గాభవాని తెలిపారు. ఈ సందర్బంగా ఎంపికైన విద్యార్థిని కే శ్వేతను, అందుకు కషి చేసిన పీఈటీ ఆలూరి సుమలతను సర్పంచ్ రాజి రెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. సర్పంచ్ పోటీలో పాల్గొనే విద్యార్థిని ఖర్చుల నిమ్మిత్తం ఆర్థిక సహా యం చేసారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఫిబ్రవరి 23,24,25, 26 తేదీలలో హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షుడు, ఫార్వర్డ్ బ్లాక్ గ్రేటర్ వరంగల్ ఇంచార్జ్ హకిమ్ నవీద్ పిలుపునిచ్చారు. వరంగల్ తూర్పులో బుధవారం జాతీయ మహాసభల కరపత్రాన్ని హకీం నవీద్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజలకే సర్వాధికారాలు అనే నినాదంతో ఆవిర్భవించిన ఫార్వర్డ్ బ్లాక్ నాటి స్వాతంత్ర ఉద్యమం నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు కీలక పాత్ర పోషించిందన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు అనుగుణంగా సోషలిస్టు విధానాలతో లౌకికత్వాన్ని పెంపొందించేందుకు కుల మత వర్గ రహిత సమాజం కోసం ఫార్వర్డ్ బ్లాక్ పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు జన్ను విశాల్, వినయ్, ప్రసాద్, అహ్మద్, సమీర్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గొర్రెలు మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దండేపల్లి గ్రామంలో మాదం బిక్షపతి చెందిన 65 గొర్రెలను రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మతి చెందాయి. సంఘటన స్థలాన్ని రైల్వే పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

వికలాంగుడికి వీల్ చైర్ అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-నడికూడ

పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు అయిన పసుల రామక్రిష్ణ కి గ్రామ పంచాయతీ నందు వీలు చైర్‌ని అందచేసిన గ్రామ సర్పంచ్ బొట్ల సంధ్య రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకి రూ.3016లు పెన్షన్‌ని సీఎం కెసిఆర్ ఇస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెజ్జంకి రఘునాచారి, వార్డ్ సభ్యులు లడే లచ్చమ్మరవి, బొట్ల మొగిలి, బందెల అరుణ రాములు, బందెల రమస్వామి, పొనగంటి సుకన్యశంకర్, పంచాయతీ కార్యదర్శికరుణా, కారోబార్ స్వామిపాల్గొన్నారు.



నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నా

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో 20 లక్షాలతో నూతన గ్రామా పంచాయితీ భావన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అతి త్వరలో ప్రతి ఒక్కరికి దళిత బంధు అందించి.. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కసుమలత-రజినీకర్, జడ్పీటీసీ కక్కేర్ల రాధికరాజు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,ఏఎంసీ చైర్మన్ బొల్లబోయిన రాదా-రవి,పాక్స్ వైస్ ఛైర్మన్ రాజ స్వామి, బిఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, స్థానిక సర్పంచ్ సావురే కమల-రాజేశ్వరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు,రాయరాకుల రవీందర్, నీరుకుళ్ల సర్పంచ్ అర్షం బలరాం,వేముల నవీన్, వంశీ, గణేష్ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామంలోని 6 నుండి 18 సంవత్సరాలలోపు వయస్సు గల బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరు బడిలోనే ఉండాలని నాగయ్యపల్లి గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.బిక్షపతి అన్నారు. బుధవారం మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో సహఉద్యాయులు భాను ప్రసాద్, సిఆర్పి రాజేందర్, స్కూల్ చైర్మన్ సుదర్శన్ లతో కలిసి గ్రామంలో ఇంటింటికి సర్వే చేపట్టి పిల్లల వివరాలను సేకరించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి విద్య యొక్క ప్రగతిని తెలిపి ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా బడికి పంపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

జాతీయ మహాసభకు హాజరైన జిల్లా నేతలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

బెంగళూరు రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ మహాసభకు బుధవారం వరంగల్ జిల్లాకు చెందిన నేతలు హాజరయ్యారు. మహాసభకు హాజరైన వారిలో ఎంఎస్పి వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్స్ కట్ల రాజశేఖర్, జన్ను మధుకర్, గీసుగొండ మండల ఇంచార్జ్ అశోక్ నాయకులు బొట్ల శ్రీకాంత్, ఇనుముల పూర్ణయ్య, నవీన్, ప్రశాంత్, నితిన్, కోమల నీలక్క, లత, రమ, రాణి, స్రవంతి, తదితరులు ఉన్నారు.

లారీ అసోసియేషన్ దౌర్జన్యాలు ఆపాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ చేస్తున్న దౌర్జన్యాలు నిలిపివేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి అన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బుధవారం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపారులు వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో నిరసన వ్య క్తం చేశారు. ఈసందర్భంగా చాంబర్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్స్పోర్ట్ అండ్ ఇంపోర్ట్ సెక్షన్ సభ్యుడు ఎనబోతుల రామన్నకు సంబంధించిన మొక్కజొన్నలను లారీలో లోడ్ చేస్తుంటే లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు దౌర్జన్యంగా ఆపిలారీ కాగితాలను తీసుకెళ్లడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. ఇట్టి విషయాన్ని రామన్న చాంబర్ దష్టికి తీసుకు వచ్చిన వెంటనే తాము లారీ అసోసియేషన్ పై ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. లారీ అసోసియేషన్ చేస్తున్న దౌర్జన్యాలపై గతంలోనే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దష్టికి తీసుకెళ్లగా వారి ఆదేశాల మేరకు ఆర్టీఏవారు లారీ ఓనర్స్ ఛాంబర్ ప్రతినిధులతో సమావేశ ఏర్పాటుకు ప్రయత్నించగా లారీ ఓనర్స్ రాలేదన్నారు. కాగా వ్యాపారులు క్రయ విక్రయాలు నిలిపివేసి నిరసన వ్యక్తం చేయడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్, పోలీస్‌అధికారులు ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ ప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో క్రయవిక్రయాలు యధావిధిగా కొనసాగించారు. నిరసన కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి వేద ప్రకాష్, ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి సంపత్, కార్యవర్గ సభ్యులు హరినాథ్, సుమన్, సంపత్, శ్రీనివాస్ ప్రతినిధులు సత్యనారాయణ, ప్రభాకర్, యుగేందర్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం కోసం సన్నాహక ఏర్పాట్లు

పర్వతగిరి : బీఆర్ఎస్‌ఆవిర్భావ సభ విజయవంతం కోసం ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సందర్భంగా మధిర నియోజకవర్గంలోని వివి ధ మండలాల్లో ఇన్చార్జులు గా వరంగల్ జిల్లా పర్వతగిరి మండ లానికి చెందిన ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, మండల యువజన అధ్యక్షు లు గూడ నరేందర్ వర్మ మం డల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల మధు తదితరులు పాల్గొని ప్రచారం చేస్తున్నట్లు వారు తెలిపారు.

ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని సుద్దరేపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ముందస్తుగా రంగోలి కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు, డ్రాయింగ్ పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పోటీలలో గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.



కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రతిఘటిద్దాం

ప్రజల మధ్య విద్వేషాలతో రాజకీయ లబ్ది - ప్రజలను చైతన్యం చేసే బాధ్యత కమ్యూనిస్టుల పై ఉంది - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్

నవతెలంగాణ-జనగామ

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ పిలుపు నిచ్చారు. బుధవారం జనగామ పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సిపిఐయం జనగామ జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోట్ల శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతుల సమస్యలను గాలికొదిలేసి ప్రజల మధ్య విద్వేషాలను, మత, కుల ఘర్షణలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందుతుందని విమర్శించారు.రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలనే ఎత్తుగడతో ముందుకు సాగుతున్న తీరును వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ పాగా వేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నదన్నారు.దీనిని ప్రజాస్వామిక వాదులందరూ తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ప్రజలందరికీ మేలు జరిగే సమసమాజం రావాలని కమ్యూనిస్టులు పోరాడుతుంటే... బీజేపీ మాత్రం ప్రజలను కుల, మత విభేదాలతో దేశాన్ని చీల్చి తిరోగమనం వైపు నడిపే చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేయడం కోసం పనిచేస్తున్న తీరును తప్పుబట్టారు. గతంలోనే భారత రాజ్యాంగం చెత్త అని గోల్వాల్కర్ అనగా, మనుస్మృతి ఉండగా రాజ్యాంగం గురించి చర్చే అవసరం లేదని జన సంఘ్ పరివార్ చెప్పిన విషయాలను ప్రస్తావించారు. ఇప్పుడు వారే రాజ్యాంగంపై కపట ప్రేమను చూపుతున్నారని విమర్శించారు. రోజువారీగా ప్రజలు చేసే ప్రతిపనిలోనూ, రాజకీయాల్లోనూ బీజేపీ తన విద్వేషాలతో కూడిన భావజాలాన్ని ఎక్కిస్తున్న తీరును విమర్శించారు. చివరకు చిన్నపిల్లల మెదళ్లలోనూ విషభావజాలాన్ని ఎక్కిస్తున్న తీరుపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై నేరుగా కాకుండా ఒక్కో వ్యవస్థను నిర్వీర్యం చేసుకుంటూ మోడీ సర్కారు ముందుకెళ్తున్నదని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను మోడీ సర్కారు హరిస్తున్నదని చెప్పారు. దేశంలో లౌకిక విలువలు, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయం, ఫెడరల్ వ్యవస్థలపై దాడి తీవ్రమైందనీ, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. బిజెపిని కట్టడి చేయకపోతే దేశంలో ప్రశ్నించే గళాలను మరింత అణచివేసే అవకాశముంటుందని హెచ్చరించారు. ప్రజలకు చైతన్యం కల్పించాల్సిన బాధ్యత అందరికంటే ఎక్కువగా కమ్యూనిస్టులపైనే ఉందని నొక్కి చెప్పారు. దేశాన్ని రక్షించుకునేందుకు బీజేపీని పాతరేయాలన్నారు. దేశంలో ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేయాల్సిన అవసర ముందనీ, ఆ దిశగా కేరళ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోత్కనూరి ఉపేందర్, జోగు ప్రకాష్, పొదల నాగరాజు, సుంచు విజేందర్, చిట్యాల సోమయ్య, భూక్యా చందు నాయక్, కోడెపాక యాకయ్య, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, బొడ్డు కర్ణాకర్, సాదం రమేష్, ఆఫీసు కార్యదర్శి బిట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ విక్రమ్

ఆదివాసీ హక్కులను సాధించడమే కామ్రేడ్ విక్రమ్‌కు నిజమైన నివాళి - జగన్‌నాయకుల గూడెంలో స్మారక స్థూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

ఆదివాసీ ముద్దుబిడ్డ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమనేత కామ్రేడ్ విక్రమ్, ఆదివాసుల హక్కుల సాధించడమే కామ్రేడ్ విక్రమ్ అర్పించే నివాళి అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు కామ్రేడ్ చలపతిరావు అన్నారు. కామ్రేడ్ విక్రమ్ ఇటీవల మరణించగా అతని స్మారకస్తూపాన్ని మండలంలోని స్వగ్రామమైన జగన్నాయకుల గూడెంలో ఆవిష్కరించారు. అనంతరం గూడూరు మండల కేంద్రంలో భారీ ర్యాలీ తీసి సంతాప బహిరంగసభను ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్‌లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ సభ్యులు కామ్రేడ్ పుల్లన్న అధ్యక్షతన సంతాప బహిరంగ సభ నిర్వహించారు. ఈ సంతాప బహిరంగ సభలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కామ్రేడ్ చలపతిరావు మాట్లాడుతూ గోదావరి లోయలో విప్లవకారుల నాయకత్వం లక్షలాది ఎకరాల పోడు భూములను ఆదివాసి ఆదివాసి యేతర పేద ప్రజలకు పంచి పెట్టడం జరిగిందని,ఈ క్రమంలో అనేకమంది తమ విలువైనటువంటి ప్రాణాలని అర్పించడం జరిగిందని తెలిపారు. గోదావరి ప్రాంతంలో ఆదివాసీ ఆదివాసే తర ప్రజలలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీతలలో నాలుకలాగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఆదివాసీలకు ప్రధాన జీవనాధారమైన పోడు భూములను కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి సంస్థలకు కట్టబెట్టడానికి తీవ్రమైనటువంటి ప్రయత్నాలను కొనసాగిస్తుందని, ఈ ప్రయత్నాలను వ్యతిరేకించడంలో ప్రజలందరినీ సమీకరించడంలో కామ్రేడ్ విక్రమ్ అగ్రభాగాన నిలిచాడని, ఆదివాసీలకు మనోధైర్యాన్ని కల్పించడంలో కీలకపాత్ర పోషించాడని ఆదివాసి భూములను కాపాడటంలో ఫారెస్టు దోపిడీ దౌర్జన్యాలను వ్యతిరేకించడంలో విక్రమ్ పాత్ర అమోఘమని కొనియాడారు.కామ్రేడ్‌విక్రమ్ చిన్నతనం నుండే విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై ఆదివాసీల పట్ల జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలను చూసి ప్రజలను తిరుగుబాటుకు సిద్ధం చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడని, ఈ క్రమంలో తనపై అనేక రకాల తప్పుడు కేసులు బనాయించడంతో జైలు జీవితాన్ని కూడా గడిపాడని తెలిపారు. పేదప్రజల విముక్తికి ప్రజా యుద్ధ పంథా సరైన మార్గం అని నమ్మి ప్రజలను అటువైపు నడిపించడానికి 8 సంవత్సరాలు అజ్ఞాత జీవితాన్ని కొనసాగించాడని పేర్కొన్నారు. కామ్రేడ్ విక్రం ఆశయాలను కొనసాగించడమే తనకనిపించి నిజమైన నివాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమంగా జి సక్రు, హెచ్‌లింగ్య, అలకుంట్ల సాయిలు ఎస్కే బాబు, వెంకటనారాయణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు మండల సహాయ కార్యదర్శి పడిగే శ్రీను, మండల నాయకులు ఉపేందర్, జగతి రెడ్డి, జనార్ధన్, శ్రీను, వర్రె వెంకన్న, సమ్మన్న, పిఓడబ్ల్యు జిల్లానాయకురాలు కవిత, సోమక్క, రజిత, పద్మ, పివైయల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామపాపన్న సిహెచ్ గణేష్, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు ఊడుగుల లింగన్న, చిర్ర యాకయ్య, బయ్యారం మాజీజెడ్పిటిసి పూనేం బిక్షం, రామచంద్రు, మురళి, తోకల వెంకన్న, జీవన్, వల్లపు సాంబరాజు, తాజ్ పాషా, దబ్బా వెంకటనర్సు, అమరుడు విక్రమ్ భార్య లక్ష్మి, పెద్ద కుమారుడు భరత్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తొట్టి హరీష్, దేవేందర్ పాల్గొన్నారు.సభలో అరుణోదయ మహబూబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుక్కమూడి యాకయ్య, చిట్టిమల్ల అశోక్ పాడిన పాటలు సబికులను కంటతడి పెట్టించాయి.





నేటి ఓటమే రేపటి గెలుపుకు నాంది : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నేటి ఓటమే రేపటికి గెలుపుకు నాంది కావాలని తొలి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో రాజన్న యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల నైపుణ్యత వెలికి తీయడానికి ఈ క్రీడలు ఏర్పాటు చేశామని అన్నారు. క్రీడాకారుల మధ్య ఆరోగ్యవంతమైన పోటీ ఉండాలే తప్ప విద్వేషపూరితమైన పోటీ ఉండొద్దని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసి, గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాల్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజుఅధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులతో కంటి వెలుగు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణా రాష్ట్రం, దేశానికే మార్గదర్శకం, ఆదర్శంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి పై సీఎం కేసీఆర్ వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో 1500 కంటి వెలుగు టీంలు సిద్ధపరిచినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, పార్టీ శ్రేణులు రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, చిల్పూర్ దేవస్థాన చైర్మన్, నియోజక వర్గ కో ఆర్డినేటర్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రవి, ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, రాజన్న యువసేన వ్యవస్థాపకులు, కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, సర్పంచ్ కొంగరిరవి, ఎంపిటిసి మునిపల్లి సుధాకర్, రవీందర్, ఎల్లమ్మబలయ్య, మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, సోషల్ మీడియా ఇంచార్జీ రంగు రమేష్, ఉప సర్పంచ్ బబ్బుల వంశీ, ఏఎంసి డైరెక్టర్లు రంగు హరీష్, రాజన్ బాబు, వెంకటస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి, మారేపల్లి ప్రసాద్, ఆకారపు అశోక్, యూత్ అధ్యక్షుడు వేముల రవి, వినయ్, సతీష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





కార్యాలయ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ఉమ్మడి జిల్లాల రైతుబంధు అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ములుగు భూపాలపల్లి ఉమ్మడి జిల్లాల రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య మండలంలోని మండల ప్రజా కార్యాలయం,మండల విద్యావనరుల కేంద్రం, భవనాలను రైతు వేదిక సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం రైతు వేదికను తనిఖీ చేసి అధికారులు అందుబాటులో ఉండాలని, రైతు వేదిక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏఈఓ కు సూచించారు. అనంతరం నిర్మాణం అవుతున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం సందర్శించి నిర్మాణ వివరాలు కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకుని నిర్మాణం ఈనెల చివరికల్లా పూర్తి అవ్వాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే మండల విద్యా వనరుల కేంద్రంను సందర్శించి మండలంలో మండల పరిషత్ అధికారులు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ, తడకల మధుకర్, మండల కోఆప్షన్ సభ్యుడు అప్సరపాషా, తదితరులు పాల్గొన్నారు.



పల్లెప్రగతిపై గ్రామసభ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని మరియాపురం గ్రామపంచాయతీ ఆవరణలోలో పల్లె ప్రగతి పై సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ బిరెడ్డి.జార్జిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, పారిశుద్ధ్యం, గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి చర్చించి పరిష్కరించారు. ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అన్ని హంగులతో రూపుదిద్దుకుంటున్న గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీ దిశగా తీసుకుపోవడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఇందులో గ్రామ ఉప సర్పంచ్ చాట్ల జోసెఫ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం రాధిక, కారోబార్ నవీన్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటపై గడ్డి మందు పిచికారి చేసిన దుండగులను శిక్షించాలి

సీపీఎం పార్టీ మండల కన్వీనర్ కావేరి సుధాకర్

నవతెలంగాణ-కన్నాయిగూడెం

కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన ఆసరెల్లి పురుషోత్తం అనే రైతుకు చెందిన ఎకరన్నర మిర్చి పంటపై గుర్తుతెలియని వ్యక్తులు నిషేధిత గడ్డి మందు చల్లి మిర్చి పంటను నష్టపరిచారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆసరెల్లి పురుషోత్తం మిరప పంటను పరిశీలించారు. రైతుకు నష్టం కలిగించిన దుండగులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కావిరి సుధాకర్ మాట్లాడుతూ ఈగడ్డి మందు ప్రభుత్వం నిషేధిత జాబితాలో ఉన్నదని, ఫర్టిలైజర్స్ యజమానులు ఈ గడ్డి మందులు అమ్ముతున్నారని అన్నారు. మండలంలో అగ్రికల్చర్ ఆఫీసర్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే కన్నాయిగూడెం మండలంలో అగ్రికల్చర్ అధికారిని నియమించాలన్నారు. బాధిత రైతు పురుషోత్తంను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అలాగే గడ్డి మందు చల్లిన దుండగులను గుర్తించి వెంటనే శిక్షించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సడవలి, బౌతు రంజిత్, కావిరి రవీందర్, జనగాం సమ్మయ్య, రైతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.







ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్లలో ప్రభుత్వ పాఠశాలలో బుధవారం అడిషన్ కలెక్టర్ ప్రఫుల్ దేశయ్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాటు, పాఠశాల పరిశుభ్రత, మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి చూసి సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్ రెడ్డిని అభినందించారు. ఈ తనిఖీలో మండల స్పెషల్ ఆఫీసర్ లత, ఎంపిడిఓ మల్లికార్జున్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కార్యదర్శి వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

పేదలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-జనగామ

చిరు వ్యాపారాల ద్వారా పేదలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. కోవిడ్-19 సేవాసమితి జనగామ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాసుగుణాకర్ రాజు కుమారుడు అర్జున వంశీ పుట్టిన రోజు సందర్భంగా కోవిడ్-19 సేవా సమితి ద్వారా పేదలకు 100 తోపుడు బండ్లను ఎమ్మెల్యే బుధవారం జనగామ జిల్లా కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోవిడ్ సమయంలో సేవా సంస్థ చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు నాగరాజు, కుటుంబసభ్యులు చిరంజీవి, అబ్బాస్, కౌశిక్ కుమార్ పాషా పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, బాల్యవివాహాలను అరికట్టండి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఇనుగుర్తి మండలంలో కోమటిపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లా కళాజాత బృందం చేత క్షుద్రపూజలు,సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై గ్రామ ప్రజలకు మంగళవారం రాత్రి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై తిరుపతి హాజరై మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే యువత ముందడుగు వేయాలని అన్నారు.అలాగే క్షుద్ర పూజలు,చేతబడి వంటివిలేవని, అలాంటివి చేసేవారు, వారి మానసిక ఆనందం కోసం అలా ప్రవర్తిస్తుంటారని అన్నారు.అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య పోలీస్ కళాజాత బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతులు



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని నారాయణపురం రెవిన్యూ క్యాంపు తండా జీపి పరిధి రాంసింగ్ తండాకు చెందిన 14 మంది రైతులు 25 ఎకరాలకు ఎంజాయ్మెంట్ సర్వే చేసి పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని వాటర్ ట్యాంక్ ఎక్కి రైతులు నిరసన తెలిపారు. ధరావత్ శీను, ధరావత్ బీమా, ధరావత్ రమేష్, దేవా, గుగులోత్ శీను, గూగులోతు రాంసింగ్, భానోత్ వీరన్న, చక్రు, గూగులోతు రవి, బాల చందర్ వాటర్ ట్యాంక్ ఎక్కి రైతులు తమ యొక్క నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. పోలీసులు వచ్చి రైతులకు తమ యొక్క భూములను సర్వే చేపించి పట్టా చేయిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీను

నవతెలంగాణ-బయ్యారం

పోడు సాగుదారులందరికి పట్టాలు ఇచ్చిన తరువాతే సిఎమ్ కేసిఆర్ మానుకోటలో అడుగు పెట్టాలని సిపిఐ మండలకార్యదర్శి సారిక శ్రీను అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోడు రైతులందరికీ పట్టాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా పోడు రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన కళ్ళు తెరిచి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మహబుబాబాద్‌కు వస్తున్న సందర్భంగా పోడు రైతులకు పట్టాలు ఇచ్చిన తరువాతనే మానుకోటలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల పోడు రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.ధరణి పోర్టల్‌ను ఓపెన్ చేసి ధరణిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ విభజన హామీ ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు.

హక్కు పత్రాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గౌరారం, బాలాజీపేట పంచాయతీలకు సంబంధించిన తులారం ప్రాజెక్టు క్రింద సాగు చేసుకుంటున్న రైతులు కలిసి సర్వే నెంబర్ 12 లో గల భూములకు సంబంధించిన డాక్యుమెంట్స్ వారికి చూపెట్టి అటవి హక్కు పత్రాలు గిరిజనులకు, గిరిజనేతరులకు ఇవ్వాలని బుధవారం రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి రాథోడ్ సత్యవతి, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే హరిప్రియకు ఆ గ్రామాల రైతులు కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్య గురించి ముఖ్యమంత్రి కేసీఆర్, కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి, ఉప సర్పంచ్ తంగళ్ళపల్లి వీరభద్రం, గౌరారం దళిత బంధు గ్రామ అధ్యక్షులు దేవి వెంకన్న, ఎఫ్ఆర్సి కమిటీ చైర్మన్ బొర్రా శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ ఉపేందర్, నాయకులు వెంకటయ్య, నరసింహారావు, సాంబయ్య, శ్రీను, రైతులు కందుకూరు వెంకటాద్రి, ఎడమ మల్లేష్, బోళ్ళ నరేందర్, దేవి అశోక్, గడ్డి రవి, బిక్షం, పూల రామకష్ణ, వాంకుడోత్ లక్ష్మణ్, నూనె జగదీష్, దేవి రాము, గుడిశాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పై ప్రకటన చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

ఆర్టికల్ 13 ప్రకారం యుపిఎ గవర్నమెంట్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు గురించి సీఎం కేసిఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు భూముల గిరిజన, గిరిజనేతరలకు హక్కుపత్రాల పై స్పష్టంగా ప్రకటన చేయాలని, ఏక కాలంలో రుణమాఫీ చేయాలని అన్నారు. బయ్యారం చెరువుకి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏమయ్యాయని, బయ్యారం చెరువు కాల్వలకు మరమ్మత్తులు గురించి, తులారం ప్రాజెక్టు అభివృద్ధి ఏమయిందని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాల పై ఇల్లందు ఎమ్మెల్యే సీఎం కేసిఆర్‌తో స్పష్టంగా ప్రకటన చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి గణేష్, నాయకులు గుగులోత్ రామకోటి, వెంకన్న, కోడి వీరన్నా, కోడి పెద్ద వీరన్న, రామగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ




నవతెలంగాణ-పాలకుర్తి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో అర్ధగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థుల వద్దకు స్థానిక పోలీసులు చేరుకుని విద్యార్థులను శాంతింప చేసి రాస్తారోకోని విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 2500 కోట్ల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలు స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదివే విద్యార్థుల సంఖ్య తెలంగాణలో ఎక్కువగా ఉన్నారని అన్నారు. రీఎంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం వల్ల డ్రాప్ అవుట్స్ ఎక్కువగా పెరిగిందన్నారు. సంక్షేమ హాస్టల్‌లో పరిస్థితి పూర్తిగా దినస్థితిలోకి వచ్చిందన్నారు. కనీసం దుప్పట్లు లేక చలిలో వణుకుతూ హాస్టల్‌లో ఉండలేక విద్యార్థులు ఖాళీలు చేసి ఇంటికి పోతున్న పరిస్థితిలు ఉన్నాయని అన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ సంక్షేమ హాస్టల్లో కనీస వసతులు కల్పించే అంతవరకు విద్యార్థుల పక్షాన ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. విద్యార్థుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న సవతి తల్లి ప్రేమను వీడాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోతు తరుణ్, దుంపల విగ్నేష్, గడ్డం పవన్, పేడిక రాకేష్, దిగోజు రాజు, ఎడవెల్లి విన్ను విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినంగా ప్రకటించాలని వినతి

నవతెలంగాణ-బయ్యారం



సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన నాయకుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసిల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్, జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మానుకోటకు విచేస్తున్న సందర్భంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, గిరిజన బంధు మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరంజీవి నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయం

నవతెలంగాణ-తొర్రూరు



పేద విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గజ్జల రమేష్ అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల బాలికలకు మధ్యాహ్న భోజనాన్ని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పంజా కల్పన ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థులు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు కావడం వల్ల ఉదయం 8.30 గంటలకు నిర్వహించే స్టడీ అవర్స్‌కి రావడం వల్ల ఇంటిదగ్గర నుండి లంచ్ బాక్స్ తెచ్చుకోక అర్ధాకలితో చదువును అర్జించలేరని గ్రహించిన మంత్రి దయాకర్ రావు కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించి అన్నదాతగా నిలిచారని అన్నారు. దయాకర్ రావుకు పేద విద్యార్థులు రుణపడి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, కుమారస్వామి, సువర్ణ, నర్సయ్య,రాం బ్రహ్మాచారి, అన్నపూర్ణ, ఉప్పలయ్య, మల్లయ్య, అనిత, రాజేష్, అలీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దుగ్యాల సేవలు చిరస్మరణీయం

రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు కిషోర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



ఎమ్మెల్యేగా దుగ్యాల అందించిన సేవలు చిరస్మరణీయమని రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు రామ సహాయం కిషోర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. డీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కిషోర్‌రెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో 2004లో నాటి చెన్నూరు (ప్రస్తుతం పాలకుర్తి) ఎమ్మెల్యేగా సేవలందించారని గుర్తు చేశారు.నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి సహకారంతో ఆయన నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం,సాగు నీటి ప్రాజెక్టులను మంజూరు చేయించడంతో పాటు రూ. 1,100 కోట్ల విలువైన అభివద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.తొర్రూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో, ఆదర్శ పాఠశాల మంజూరీలో, మౌలిక సౌకర్యాల కల్పనలో దుగ్యాల చేసిన కృషి ఎనలేనిదన్నారు. దుగ్యాల మానవ విలువలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజల కోసం,రైతుల కోసం ఆయన ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. దుగ్యాల వంటి మహానేత వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. దుగ్యాల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, దుగ్యాల అభిమానులు మిట్టకోల లక్ష్మణ్, దశరథం, నరేష్, వెలికట్ట వార్డు సభ్యుడు రాజు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందుకు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని చెప్పారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినంక ప్రధాని మోడీ ఇప్పుడు ఆ ప్రస్తావన కూడా లేకుండా వ్యవసాయాన్ని కార్పొరేట్ల కట్టపెట్టే మూడు నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం చేశారని వివరించారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం చేసిన సుదీర్ఘ పోరాట ఫలితంగా ఆ నల్ల చట్టాల్ని వెనక్కి తీసుకోక తప్పలేదని అయితే ఇప్పుడు మరో రూపంలో అమల్లోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టమని హామీ ఇచ్చి ఇప్పుడు దానికి భిన్నంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ చట్టం అమలయితే కరెంటు చార్జీలు పేదలపై రైతులపై అధిక భారం అవుతాయని కార్పొరేట్ల అనుకూల విధానాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆదానీ అంబానీ సేవలో తరిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ హయంలో దేశం అప్పులు కుప్పలుగా మారిందన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో కిసాన్ సంఘర్ష ర్యాలీలో రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి సమ్మయ్య రైత్సంగం మండల అధ్యక్షుడు కొండబోయిన అంజన్న, మండల కమిటీ సభ్యులు మూడిక కొమురయ్య, పిడుగు రాజు, కుమార్, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి : తాహసీల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బీరెల్లి గ్రామంలోని భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్థానిక తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ అన్నారు. బుధవారంవారం మండలంలోని బీరెల్లి గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ జాజ చంద్రం అధ్యక్షతన గ్రామస్తులతో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 34/1/ఎ, 65/1 సర్వే నెంబర్ గల పాలెపు జనార్ధన్ పేరుమీద ఉన్న సుమారు 250 ఎకరాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గతంలో ఇలా ఉండి బాధపడుతున్నట్టు రైతులు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.డీఎస్ (డిజిటల్ సైన్) పెండింగ్‌లో ఉన్న భూముల దరఖాస్తులను, తల్లిదండ్రులు మరణించిన వారివారసులకు పట్టాలు చేసే భూములను వారసత్వ పట్టాలకు అప్లికేషన్లను స్వీకరించారు. తాసిల్దార్ బీరెల్లి సిబ్బంది, పంచాయతీ పాలకమండలి, గ్రామపంచాయతీ అధికారులతో కలిసి గ్రామంలోని తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని ఉన్నత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాజ చంద్రం, పంచాయతీ కార్యదర్శి చందులాల్, కారోబార్ పుల్లయ్య, పిఎసిఎస్సి డైరెక్టర్ కాయితి లింగచారి, బీరెల్లి గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలను జయప్రదం చేయాలి

కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ పరిధిలో చాగల్లు గ్రామంలో నేటినుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి అన్నారు. ఈపోటీలు మండలంలోని చాగల్ గ్రామంలో జరుగనున్న నేపథ్యంలోనిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి క్రీడా స్థల ఏర్పాట్లను సందర్శించి ఆటల నిర్వహణను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సూచన సలహాలు మేరకు క్రీడలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కబడ్డీ ఆట ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుందని అన్నారు. 47 దేశాల్లో కబడ్డీ పోటీలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు. ఆసియా క్రీడలలో భాగంగా ఇండియా గెలుపొంది ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. రాష్ట్రంలో కూడా 3 సీజన్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించామని అన్నారు. ఆటగాళ్ళు తమ జీవనోపాధిని ఎలా సంపాదించుకోవాలనే చింత లేకుండా ఆటపై పట్టు కలిగి, ఆర్థికంగా బలపడాలని పలు దశలుగా కబడ్డీ అసోసియేషన్ తరపున పోటీలు నిర్వహించి,చేయూత నివ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు నైపుణ్యత, ప్రతిభ కనపర్చే విధంగా ఎల్లవేళలా సహకారం అందించి, ఉన్నత స్థితిలో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడు రోజులుగా జరిగే రాష్ట్రస్థాయి క్రీడలను క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇప్పటికే 80 జట్లు నమోదయ్యాయన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్లను మొదటి బహుమతిగా కడియం ఫౌండేషన్ సహకారంతో ఒక లక్షా, రెండో బహుమతి 50వేలు, 3వ బహుమతి 30వేలు, నాల్గవ బహుమతి 20వేలు, ఐదవ బహుమతి, ఆరవ బహుమతి పదివేల రూపాయల బహుమతి దాతల సహకారంతో అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఆటలు ముగిసేంత వరకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, కాగా అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలన్నారు.మరిన్నివివరాల కోసం 9966868076, 9701949689, 9010255898, 9963863436, 9966638001 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, ఆర్ఆర్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, రాష్ట్ర టెక్నికల్ బోర్డ్ కన్వీనర్ చంద్ర మోహన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కోశాధికారి చింతకింది సుధాకర్, స్వాగతయూత్ అధ్యక్షుడు కూన రాజు, ఉపాధ్యక్షుడు దోమల రమేష్, ప్రధాన కార్యదర్శి కూన రమేష్, యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, స్వాగత్ యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన కామారెడ్డిగూడెం నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

కామారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముల గుడి మరియు చుట్టూ ప్రహరీ గోడ కోసం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును బుధవారం హన్మకొండలోని కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా సనుకులంగా స్పందించిన మంత్రి వెంటనే గుడి నిర్మాణం కోసం సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజమ్మ యాదవ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి యాదవ్,ఉప సర్పంచ్ మరాటి కృష్ణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మహేష్,సీనియర్ నాయకులు బిల్లా వెంకట్రాంరెడ్డి, ఓడపల్లి రవి,మొలుగురి రమేష్, దుద్దుల పరుశరాములు,గజ్జి సోమయ్య,దుద్దుల సత్తయ్య,బిల్లా రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే సదస్సులు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రైతుల సమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వై.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ జె. మల్లేశ్వరరావు తెలిపారు. బుధవారం రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలంలోని కత్తిగూడెం, అకినేపల్లి మల్లారం గ్రామాల్లో భూ సమస్యలపై సదస్సులు నిర్వహించి రైతులకు పరిష్కార మార్గాలు సూచించారు. ఈ సదస్సులో ఆర్ఐ కుమార స్వామి, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతలు పాల్గొన్నారు.

డబల్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని పాంనూరు గ్రామంలో రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక బుధవారం జరిగింది. కాగా గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో 70మంది దరఖాస్తు చేసుకోగా, గత గ్రామ సభలో ఇచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి, నేటి గ్రామసభలో 55మంది లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా లాటరీ పద్ధతిలో ఎస్సీలలో 21, జనరల్ 16, మైనార్టీలలో 3 మొత్తంగా, 40మందిని పారదర్శకంగా ఎంపిక చేసినట్లు తహశీల్దార్ పూల్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోతి రేణుకా రాములు, ఎంపిటిసి ఇనుగాల రజిత రాజిరెడ్డి, ఆర్ఐలు అర్జున్, రవీందర్, పంచాయితీ కార్యదర్శి క్రిష్ణ, ఉపసర్పంచ్ జీవన్ రెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.





సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

ఐదవ వార్డ్ మెంబర్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సుధాకర్

నవతెలంగాణ-జఫర్‌గడ్

జఫర్ గడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలనిఐదవ వార్డ్ మెంబర్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్లెపు వెంకట నరసింగ రావు, ఉప సర్పంచ్, కార్యదర్శి, పిఆర్ఏ కలిసి 2019-2022 వరకు గ్రామ అభివద్ధి కోసం మంజూరైన నిధులలో గ్రామ అభివృద్ధికి సక్రమంగా ఖర్చు పెట్టక, కుమ్మక్కై తప్పుడు పత్రాలు సృష్టించి నిధులను స్వాహా చేశారు. గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. తక్షణమే ఉన్నంత అధికారులు విచారణ చేపట్టి సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్ పలు అభివృద్ధి పనుల్లో 25 లక్షల వరకు అవినీతి పాల్పడినట్టు నా దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. పై అధికారులకు కూడా వినతి పత్రాలు అందించినట్లు తెలియజేశారు. తక్షణమే గ్రామపంచాయతీ సర్పంచ్ పై విచారణ చేపట్టాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీని ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కుక్కల ఎల్లయ్య, సిపిఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, మండల్ నాయకులు ఎగ్ బాల్, నల్ల తీగల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మకమైన విద్యను అందించాలి

కాటాపూర్ క్లస్టర్ నోడల్ ఆఫీసర్ జాఫర్ అలీ

నవతెలంగాణ-తాడ్వాయి

కాటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోగల వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు స్థాయికి తగిన గుణాత్మక విద్యను అందించాలని కాటాపూర్ క్లస్టర్ నోడల్ ఆఫీసర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి జాఫర్ అలీ సూచించారు. బుధవారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ పరిధిలోని బంజర ఎల్లాపూర్, గంగారం పాఠశాలలను తనిఖీ చేసి తొలి మెట్టు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా విద్యార్థుల తో రాయించడం, చదివించడం చేశారు. బ్లాక్ బోర్డుపై విద్యార్థులతో గుణకారం, భాగాహారం, తీసివేత, కూడికలు తదితర లెక్కలను చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జాఫర్ అలీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించి విద్యాభివద్ధికి కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని తెలిపారు.తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా సామర్థ్యాలతో విద్యను అందించాలని సూచించారు. పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే బాగా చదువుతారని తెలిపారు. నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరులని తెలిపారు.





రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌లో బాలయేసు ప్రతిభ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు మంగళవారం, బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర ఇన్స్పైర్ పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. 9వ తరగతి విద్యార్థిని కే.ఝాన్సీ భాయ్ అంధుల కోసంమాటలను బ్రెయిన్ లిపిలోకి మార్చే పద్ధతి ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైనట్లు బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు.ఈ సందర్భంగా మినిస్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ ముషరఫ్ ఫారుకీ విద్యార్థి ఝాన్సీ భాయ్ కి ప్రశంస పత్రాలను జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఝాన్సీ పై మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం సహకరించిన పాఠశాల యాజమాన్యం గైడ్ మదన్ మోహన్ సార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి

సర్పంచ్ గట్టు కుమారస్వామి



నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో చిర్ర రమేష్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చిర్ర సిద్ధార్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ బుధవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథి గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి హాజరై మాట్లాడుతూ క్రీడలు శరీర ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని పంచాలన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం నిలిచిన గణపురం క్రీడాకారులు శివ, తరుణ్‌లకు 10,000 నగదుతో పాటు షీల్డ్, ద్వితీయ స్థానం నిలిచిన పస్రా గ్రామానికి చెందిన భాను,సంతోష్‌లకు 5000 నగదుతో పాటు షీల్డ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బానోతు భాస్కర్ పత్రి లక్ష్మి దశరధం గ్రామస్తులు కారుపోతుల యాదగిరి బైరి సంతోష్ పాలెపు ప్రవీణ్ గోస్కుల వినయ్, బైరి.సంతోష్,ముక్కెర తిరుపతి గుండ్ల సుమన్ బీరెల్లి సంతోష్ అంబాల రజినీకాంత్ బీరెల్లి అరవింద్ గైని లక్ష్మణ్ గట్టు రానా ప్రతాప్ పాల్గొన్నారు.

తెలంగాణ జట్లకు క్రీడా దుస్తులు పంపిణీ

అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంగళపెల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 11,12,13 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరుగు రెండవ సౌత్ జోన్ జాతీయ క్రీడలకు తెలంగాణ జట్లకు క్రీడా దుస్తులు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బివి రావు అధ్యక్షతన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం సుమారు 1.50 లక్ష యాభై వేల రూపాయలు విలువగల క్రీడా దుస్తులు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మంగళపెల్లి శ్రీనివాస్ బుధవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలలో మంచి నైపుణ్యం పొంది విజేతలుగా నిలిచి మంచిపేరు సంపాదించాలని కోరారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమే అయినప్పటికీ గెలుపు కొరకై ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. క్రీడలలో సౌత్ జోన్ జూనియర్స్ బాల బాలికలు, సీనియర్స్ బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్ర తరుపున దాదాపు 30 జిల్లాల నుండి క్రీడాకారులు సుమారు 70మంది హాజరుకానున్నారు. వారందరికీ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఐలయ్య, ఉపాధ్యాయులు ఎం. రవి, సోమిరెడ్డి, వినోదరెడ్డి, విజయ, జ్యోతి, ఉప సర్పంచ్ పసులాది వెంకన్న, అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, బిఆర్ఎస్ మండల నాయకులు వల్లపు మల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, రాయిశెట్టి యాకేందర్, వంగాల శ్రీకాంత్, మంగలపెల్లి మురళి, తదితరులు పాల్గొన్నారు.

అనాథ శరణాలయంలో అన్నదానం



నవతెలంగాణ-దంతాలపల్లి

సమాజంలోని అవసరార్థులకు నిరంతరం సేవలందించడమే మానవ ధర్మం అని దంతాలపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మార్త సోమన్న జ్ఞాపకార్థం సందర్భంగా పెద్దముప్పారం అమ్మఒడి అనాధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మార్త శ్రీనివాస్ సహకారంతో అన్నదానం కార్యక్రమం చేట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనాధలను, వృద్ధులను ఆదరిస్తున్న అమ్మఒడి ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అన్ని దానాల్లో అన్నదానాన్ని మహాదానంగా అభివర్ణిస్తారని మనకు చేతనైనంత మేరకు పేదల కడుపు నింపే కార్యక్రమాలు చేపడితే అది మాధవ సేవతో సమానం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కారుపోతుల రాములు, పి.మధుసూదన్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వైద్యులు

నవతెలంగాణ-గూడూర్

గూడూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలోని హెూమియో డిస్పెన్సరీ ప్రాంగణంలో మెడికల్ మొక్కలను ఆయుష్ హెూమియో డాక్టర్ రజిత, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ స్రవంతి, డాక్టర్ భరత్ రెడ్డి, ఆయుర్వేదిక్ వైద్యులు వసుంధర, వైద్య సిబ్బంది ఇందుమతి, శైలజ సాంబయ్య సునీత తదితరులు పాల్గొన్నారు.





ముగ్గులు అంటే మహిళలకు మక్కువ

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

సంక్రాంతి ముగ్గులు మహిళలకు అత్యంత ప్రీతిపాత్ర మైనవని వారి అభిరుచి గమనించి ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు. బుధవారం మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతా మహాలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మానుకోట పట్టణ మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు. రంగురంగుల రంగవల్లులతో ముగ్గులను తీర్చిదిద్దారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ప్రతిబింబించే రీతిలో వివిధ కళారూపాలు పుష్పాలను ప్రదర్శింపజేశారు. అది అంత సుందరమైన ముగ్గులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బిడబ్లుట నర్మదా, వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవి, సిడిపిఓ డెబోరా, సూపర్వైజర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా ఉపకరణాలు పంపిణీ



నవతెలంగాణ-గూడూర్

గూడూరు మండలంలోని ఎంపీ యుపిఎస్ బొద్దు గొండ పాఠశాల, అపరాజు పల్లి పాఠశాల, జగన్ నాయకులగూడెం, సురేష్ నగర్, కొల్లాపురం, గుంజ్ జాతీయ స్వచ్ఛంద సంస్థ వారు పాఠశాల విద్యార్థులకు విద్య ఉపకరణాలను బుధవారం పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎడ్యుకేషన్ కిట్టును అందజేయడం జరిగింది. సుమారు 300 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. వద్దు మండలంలోని బొద్దుగొండ కొల్లాపురం సురేష్‌నగర్, జగన్నాయకులగూడెం, అప్పరాజుపల్లి పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అపరాత్, రాచకొండ ఎస్సై ప్రమోద్ బొద్దుగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, అప్పరాజ్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట వారు కూలి పనులు చేసే ఎల్లయ్య చనిపోతే వారి కుటుంబ సభ్యులకు మొహమ్మద్ ఫిరోజ్, క్లబ్ సభ్యుల సహాయంతో బియ్యంతో పాటు 1000 రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో ఈదులకంటి ప్రతాప్ రెడ్డి పూర్వ రీజియన్ చైర్ పర్సన్, డాక్టర్ ఆర్య జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్, జిల్లా రాజేశ్వర్ జోనల్ చైర్ పర్సన్,మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి ప్రెసిడెంట్, బొడకుంటి మల్లయ్య చార్టర్ ప్రెసిడెంట్, ఫిరోజ్ పూర్వ సెక్రెటరీ, శ్రీనివాస్ రెడ్డి సెక్రెటరీ, ముసిని రాజు కోశాధికారి, లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గాజులగట్టులో యూనానీ వైద్య శిబిరం



నవతెలంగాణ-గూడూరు

తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని గాజుల గట్టు సబ్ సెంటర్ గ్రామ పంచాయతీలో యునాని వైద్య శిబిరం డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రాంబాబు గారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 114 మందిని పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా యుననీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ శిబిరంలో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవాళ్లకి మరి కీళ్లనొప్పులకు, బీపీ, షుగర్, దగ్గు జలుబు, జ్వరము, పసకలకు, సంబంధించిన వాటికి, ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కీటకజనత వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ ఫైలేరియా, వ్యాధులు వ్యాపించకుండా ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, అదే విధంగా కంటి వెలుగు 18వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని, కంటి సమస్యల్లో ఉన్నవారిని అందరిని కూడా గుర్తించి వారికి పరీక్ష కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వబడిన పేర్కొన్నారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షాను బేగం, ఆరోగ్య కార్యకర్త వనమాల, హెల్త్ అసిస్టెంట్ దాసు, వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు హైమా, స్వరూప, రమా మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు ఆరోగ్యాన్ని పెంచుతాయి : ఎస్సై నవీన్ కుమార్



నవతెలంగాణ-బచ్చన్నపేట

క్రీడలు ఆరోగ్యాన్ని పెంచుతాయని ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యంతో పాటు మనసును కూడా ఎంతో ఉత్సాహంగా ఉంచుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నవ్య నరసింహారెడ్డి, నిర్వాహకులు రాజీ రెడ్డి,మహేష్ రెడ్డి,లోకేష్,మధు రెడ్డి,వివేక్ రెడ్డి,నవీన్,కొడ్వటూర్, లక్ష్మాపూర్ గ్రామాల క్రికెట్ టీమ్స్, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.


ఉత్తమ ఫలితాలు సాధించాలి : సర్పంచ్ మంజుల

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అవుతాపురం సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్ అన్నారు. బుధవారం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పది పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుండే పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. 10 జీపీఏ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్షీర సాగర్ రవి కుమార్, రమేష్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహ, రత్నం, సంతోష్ కుమార్, శ్రీనివాస్, సునీత, గోవర్ధన్, సురేష్, రామతార పాల్గొన్నారు.



కెరీర్‌లో ఎదగాలంటే..?



మంచి మార్కులు.. అదనంగా కొన్ని సాంకేతిక నైపుణ్యాలు ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా వీటిపై దృష్టిపెడుతుంటాం. అయితే సంస్థలకు అవే సరిపోవడం లేదు. ప్రవర్తనకీ ప్రాధాన్యమిస్తున్నారు. ఈ ఏడాది దృష్టిపెడుతున్న కొన్ని నైపుణ్యాలు ఇవి.. ఇంటర్వ్యూలోనూ వీటిని పరిశీలిస్తారు.

- కొత్తవాటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి సాధారణంగానే మన మహిళలకు ఎక్కువ. ఆలోచనా పరిధిని విస్తరించే ఈ నైపుణ్యం కోసం సంస్థలు చూస్తున్నాయట. అందుకోసమే.. ఇంటర్వ్యూ సమయంలో 'తరగతి గదిలో మీరడిగిన ఏ ప్రశ్న మీకు బాగా సాయపడింది, ప్రశంసలు కురిపించింది' వంటి ప్రశ్నలు అడుగుతున్నారట. దానికి ఉదాహరణతో మెప్పించగలిగితే ఉద్యోగం మీదే.
- చదువు.. అద్దైపోగానే ఉద్యోగం అన్న రోజులు కావివి. కాలంతో పరుగు తీయాలన్నా.. మారుతున్న సాంకేతికతను అంది పుచ్చుకోవాలన్నా నేర్చుకుంటూ ఉండటం తప్పనిసరి. కొత్తగా నేర్చుకుని.. వాటిని ప్రాక్టికల్‌గా ఉపయోగించినవీ.. నేర్చుకుంటున్నవీ చెబితే సరిపోతుంది.
- కొత్తగా ఈత నేర్చుకుంటున్న వారికి ఒక్కసారే గోదారి ఈదమంటే కష్టమే. అలాగని చిన్న చిన్న లక్ష్యాలనూ ప్రయత్నించనంటే మాత్రం పొరపాటే. స్వల్ప స్థాయి లక్ష్యాలను పెట్టుకోండి. వాటిని సాధించడానికి ఎప్పుడూ ఎలా సిద్ధంగా ఉంటారో ఆలోచించుకోండి. అలాగే వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో కూడా చెప్పగలగాలి. ఇక్కడ మీ ఓపిక, పోటీతత్వం, అవకాశాలను అందిపుచ్చుకునే గుణాలను పరిశీలిస్తారు.
- ఏదైనా సమస్య వచ్చినప్పుడు మన కోణంలో చూడటం, దాని ప్రకారం నిర్ణయం తీసుకోవడం మామూలే. అవతలి వారి కోణం నుంచీ చూసేవారే నిజమైన నాయకులు. ఇలాంటివారికే సంస్థలూ ప్రాధాన్యమిస్తాయి. ఏదైనా తగాదా, గొడవ.. వచ్చినప్పుడు ఎదుటివారి కోణం నుంచీ చూసి మీరు వెనక్కితగ్గారా? విభేదాల సమయంలో అవతలి వ్యక్తిని నేరుగా కలిసి మాట్లాడారా? గుర్తు చేసుకోండి.
- జీవితంలో గెలవాలని ఎవరికుండదు? ఏదైనా తిరస్కరణ ఎదురైతే అవతలి వాళ్లపై కోపం తెచ్చుకోవడం సహజమే. మరి వాళ్లూ అలాగే ఆలోచిస్తారు కదా! లేదు.. కాదు అని చెప్పేప్పుడు మీరు మాత్రం కచ్చితంగా ఉండటం, ఎవరైనా చెప్పినప్పుడు కోపం ప్రదర్శించడం మంచి లక్షణం కాదు. ఇది బృందస్ఫూర్తికి విరుద్ధం కూడా. సౌమ్యంగా.. నొప్పించని సమాధానాలు.. అందరితోనూ కలుపుగోలు ధోరణి అవసరం. ఇవన్నీ ఉంటే... ఇంటర్వ్యూలో మెప్పించడమే కాదు.. కెరియర్‌లో ముందుకెళ్లడమూ ఖాయం.

ఇట్ల చేద్దాం



ఈ మధ్య డిష్‌వాషర్ల వాడకం పెరిగిపోయింది.. అయితే ఈ కొంతమంది కత్తుల్ని కూడా ఇందులోనే వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల కత్తులు పదును కోల్పోవడంతో పాటు డ్యామేజ్ కూడా కావచ్చు. అందుకే వాటిని చేత్తోనే శుభ్రం చేయడం మంచిది.



సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ప్రతీ ఇంట్లోనూ పిండి వంటల ఘుమఘుమలే ఉంటాయి. ఈ సమయంలోనే సిటీల్లో ఉండేవారంతా పట్నం బాట పడతారు. ఇళ్ళన్ని కళకళలాడతాయి. దీంతో ప్రతీ ఒక్క ఇంట్లోనూ పిండివంటలు చేసుకుంటారు. ఇందులో ఎక్కువగా ఏమేం చేస్తారో ఇప్పుడు చూద్దాం.. సకినాలు, సక్కుబియ్యం చెక్కలు, నువ్వుల అరిసెలు, చంద్ర వంకలు.. ప్రాంతాలను బట్టి చాలా మంది ఇతర వంటలను కూడా చేస్తుంటారు. కానీ వీటినే ఎక్కువమంది చేసుకుంటారు. అయితే ఈ వంటల్లో ఒక్కో పిండి వంటకి ఒక్కో ప్రత్యేకత ఉంది. వాటిని తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

సంక్రాంతి సకినాలు



సకినాలు..

కావల్సిన పదార్థాలు: బియ్యం - కేజీ, నువ్వులు - వంద గ్రాములు, వాము - పది గ్రాములు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం: కొత్త బియ్యం లేదా పాత బియ్యాన్ని నీళ్ళల్లో ఒక రాత్రి మొత్తం నానబెట్టాలి లేదా కనీసం 5 గంటలైనా కచ్చితంగా నానబెట్టాలి. ఆ తర్వాత బియ్యం పట్టించాలి. పిండిని కాస్త తడి ఆరే వరకు ఎండబెట్టాలి. అందులో నువ్వులు, వాము, ఉప్పు వేసుకుని మొత్తం కలపాలి. ఇప్పుడు ఏదైనా కాటన్ గుడ్డలో దీనిని వేసుకుని దాని పైన ఈ పిండితో గుండ్రంగా చుట్టాలి. ఇలా సకినాల ఆకారం వచ్చే దాకా చుట్టాలి. ఇప్పుడు వీటిని మరిగించుకున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చే దాక ఫ్రై చేసుకోవాలి. అంతే ఎంతో సులువుగా వీటిని ఈ పండుగకి చేసేసుకోవచ్చు.

సగ్గుబియ్యం చెక్కలు



సంక్రాంతికి ప్రతి ఒక్కరి ఇంట్లో వండే పిండి వంటల్లో సాధారణంగా ఉండేవి చెక్కలు. వివిధ రకాల్లో వీటిని వండుతారు. ఇప్పుడు సగ్గుబియ్యం చెక్కల తయారీని చూద్దాం.

కావాల్సిన పదార్థాలు: బియ్యం - నాలుగు కప్పులు, పెసరపప్పు - రెండు కప్పులు, సగ్గుబియం - కప్పు, నువ్వులు - మూడు టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూను, వెన్న - ఒక స్పూను, కారం, ఉప్పు - రుచికి తగినంత, నూనె - వేయించడానికి సరిపడా.

తయారీ విధానం: బియ్యం, పెసరపప్పు, సగ్గుబియ్యాన్ని కలిపి మెత్తగా పిండి చేసుకోవాలి. అందులో నువ్వులు, జీలకర్ర, తగినంత ఉప్పు, కారం, వెన్న వేసుకుని బాగా కలుపుతు సరిపడా నీళ్ళు పోసుకుంటూ ముద్దలా చేసుకొవాలి. ఐదు నిమిషాల తర్వాత ఈ పిండిని చిన్న చిన్న చెక్కల్లా అద్దుకుని వేడినూనెలో బాగా వేగాక తీసేస్తే సరిపోతుంది.

నెలవంకలు



నెలవంకలు అనగానే అందరికి మూన్ బిస్కేట్స్ గుర్తొస్తాయి. కానీ ఇంట్లో వండే పిండి వంటల్లో కూడా ఈ వెరైటి ఉంటుందని తెలియదు కదూ. మరి అవి ఎలా చేస్తారో తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు: సెనగపప్పు - ఒక కప్పు, బియ్యప్పిండి - పావుకప్పు, పచ్చికొబ్బరి తురుము - పావుకప్పు, బెల్లం తురుము - ఒక కప్పు, యాలకుల పొడి - చెంచా, నూనె - వెయించడానికి సరిపడా.

తయారీ విధానం: సెనగపప్పు ఉడకబెట్టి ముద్దలుగా చేసుకోవాలి. అందులో బియ్యప్పిండీ, పచ్చికొబ్బరి తురుమూ కలుపుకోవాలి. దీన్ని కాస్త మందంగా చపాతీలా వత్తుకుని అర్ధచంద్రాకారంలో కట్ చేసుకోవాలి. ఇలా చేసుకున్న వాటన్నింటినీ వేడినూనెలో వేసుకుని బాగా వేగాక తీసుకోవాలి. ఇప్పుడు బెల్లం తురుమును మునిగేదాకా నీళ్ళు పోసుకుని తీగపాకం పట్టాలి. అందులో యాలకులపొడి వేసుకుని ముందుగా వేయించుకున్న నెలవంకల్ని అందులో వేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత బౌల్లోకి తీసుకుంటే సరిపోతుంది.

అరిసెలు



కావల్సిన పదార్థాలు: దొడ్డు బియ్యం - ఒకటిన్నర గ్లాసు, బెల్లం తురుము - ఒక గ్లాసు, నీళ్లు - పావు గ్లాసు, పంచదార - ఒక టీ స్పూను, నూనె - డీప్ ఫ్రైకు సరిపడా, నువ్వులు - నాలుగు టేబుల్ స్పూన్లు.

తయారీ విధానం: ముందుగా బియ్యాన్ని రెండు నుండి మూడు సార్లు కడిగి తగినన్ని నీళ్లు పోసి రెండు రోజుల పాటు నాబెట్టుకోవాలి. ఈ బియ్యాన్ని మూడు పూటలా కడుగుతూ వేరే నీటిని పోస్తూ ఉండాలి. ఇలా నానబెట్టిన తర్వాత బియ్యాన్ని ఒక జల్లిగిన్నెలోకి తీసుకుని నీరంతా పోయేలా చేసుకోవాలి. తర్వాత ఈ బియ్యాన్ని జార్‌లోకి తీసుకుని మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. తర్వాత ఈ పిండిని జల్లించి తడి ఆరిపోకుండా దానిపై మూత పెట్టుకోవాలి. ఎక్కువ మొత్తంలో తయారు చేసే వారు మర ఆడించిన పిండిని కూడా జల్లించుకోవాలి. ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నెలో బెల్లం తురుము, నీళ్లు, పంచదార వేసి వేడి చేయాలి. బెల్లం కరిగిన తర్వాత ఈ బెల్లం నీటిని వడకట్టి మరలా గిన్నెలోకి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల బెల్లంలోని మలినాలు తొలగిపోతాయి. ఇప్పుడు ఈ బెల్లం నీటిని లేత తీగ పాకం వచ్చే వరకు ఉడికించాలి. బెల్లం మిశ్రమాన్ని నీటిలో వేసి చూస్తే మెత్తని ఉండలా అవ్వాలి. ఇలా పాకం రాగానే స్టవ్ ఆఫ్ చేసి ఇందులో రెండు టేబుల్ స్పూన్ల నూనె వేసి కలపాలి. తర్వాత వెంటనే ముందుగా తయారు చేసుకున్న బియ్యం పిండిని వేస్తూ కలుపుతూ ఉండాలి. పిండి మరీ గట్టిగా కాకుండా జారుడుగా ఉండేలా చూసుకోవాలి. పాకం ముదిరిన, పిండి గట్టిగా అయినా అరిసెలు గట్టిగా అవుతాయి. ఇలా తయారు చేసుకున్న పిండిని ఉండలుగా చేసుకోవాలి. ఇప్పుడు కళాయిలో నూనె పోసి వేడి చేయాలి. నూనె బాగా వేడయ్యాక పాలిథిన్ కవర్‌కు నూనె రాసుకుంటూ ఒక్కో పిండి ఉండను తీసుకుని అరిసెల ఆకారంలో వత్తుకోవాలి. వీటిని నెమ్మదిగా సున్నితంగా మరీ పలుచగా కాకుండా వత్తుకోవాలి. తర్వాత ఈ అరిసెను నూనెలో వేసి మధ్యస్థ మంటపై రెండు వైపులా ఎర్రగా అయ్యే వరకు కాల్చుకోవాలి. తర్వాత అరిసె బయటకు తీసి నూనె పోయేలా అరిసెల గిద్దల్లో వేసి వత్తుకోవాలి. ఈ గిద్దెలు అందుబాటులో లేని వారు రెండు గంటెల మధ్య అరిసెను ఉంచి నూనె పోయేలా వత్తుకోని ప్లేట్‌లోకి తీసుకోవాలి. ఇదే విధంగా మనం నువ్వుల అరిసెను కూడా చేసుకోవచ్చు. పిండి ఉండకు నువ్వులను అద్ది అరిసెలా వత్తుకుని కాల్చుకోవాలి. వీటిని కూడా అరిసెలను వత్తుకున్నట్టే వత్తుకుని ప్లేట్‌లోకి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎంతో రుచిగా, మెత్తగా ఉండే అరిసెలు తయారవుతాయి. వీటిని గాలి, తడి తగలకుండ నిల్వ చేసుకోవడం వల్ల చాలా రోజుల వరకు తాజాగా ఉంటాయి. అలాగే వీటిని కాల్చుకునేటప్పుడు నూనె వేడిగా ఉండేలా చూసుకోవాలి. కేవలం పండుగలకే కాకుండా తీపి తినాలనిపించినప్పుడు అప్పుడప్పుడూ ఇలా అరిసెలను తయారు చేసుకుని తినొచ్చు. వీటిని తినడం వల్ల రుచితో పాటు శరీరం కూడా బలంగా తయారవుతుంది.

కేంద్రం పెట్టదు.. అడుకోనివ్వదు

(మొదటిపేజీ తరువాయి)

పూనుకుంది.

కేటాయింపులు ...ఖర్చు

రాష్ట్ర ప్రభుత్వం గత ఏనిమిదేండ్లుగా సాగునీటి పథకాలకు భారీ కేటాయింపులు చేస్తూ వస్తున్నది. అయితే కేంద్రం సహకారం లేకపోవడంతో అనుకున్న మేర ఖర్చు చేయలేకపోయింది. నిధుల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తెస్తున్నది. 2014-15 నుంచి 2022-23 దాకా 153508.97 కోట్లు కేటాయించి, రూ.118647.48 కోట్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 34861.49 కోట్లు తక్కువగా చేసింది. బడ్జెటేతర రుణాలను సైతం తెస్తున్నది. కాళేశ్వరం కార్పొరేషన్, పాలమూరు ఎత్తిపోతల, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర కార్పొరేషన్ల ద్వారా అప్పులు సమకూర్చుకుంది.

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం సంబంధించి 2015-16 సంవత్సరానికి రూ.80,190.46 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవంలో రూ. 2020-21లో ఈ అంచనాలు రూ.105790.72 కోట్లుగా పెంచారు. దాదాపు రూ. 25000 కోట్లు అధికంగా రివైజ్ చేశారు. 2020 మార్చి నాటికి కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన ఖర్చు రూ.63,541.70 కోట్లు. ఇందులో బడ్జెట్ నుంచి రూ.23901.66 కోట్లు ఖర్చు చేశారు. మిగతావి కార్పొరేషన్ ద్వారా రూ.39,640.04 కోట్లు రుణాలు తెచ్చుకున్నవే. కాగా ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి మొత్తం బడ్జెట్ నుంచి రూ.59,413.30 కోట్లు ఖర్చు పెట్టాలని భావించారు. అలాగే రూ.46377.42 కోట్లు రుణాలు తేవాలని ప్రణాళిక.

మూడే కీలకం

కాళేశ్వరం, సీతారామసాగర్, పాలమూరు ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం ప్రస్తుతం పెట్ ప్రాజెక్టులుగా పరిగణిస్తున్నది. ఈ మూడింటిని రీడిజైన్ చేసి పాత నీటి విధానానికి స్వస్తి చెప్పింది. కాళేశ్వరానికి సంబంధించి 18,25,700 ఎకరాలను కొత్తగా ఆయకట్టు కోసం ప్రాజెక్టును ప్రారంభించారు. ఏడు సెగ్మెంట్లుగా ప్రాజెక్టును నిర్మించారు. పాత ఆయకట్టు స్థిరీకణకు ఎస్ఆర్ఎస్‌పీ కింద 968640 ఎకరాల ఆయకట్టుకు కాళేశ్వరం నీటిని అందిస్తామని చెప్పారు. శ్రీరామసాగర్ వరదకాలువ నుంచి రెండు లక్షల ఎకరాలు, రెండో దశ నుంచి 4.40 లక్షల ఎకరాలు, నిజాంసాగర్ 2.34 లక్షల ఎకరాలు, సింగూరు కింద 40 వేల ఎకరాల ఆయకట్టుకు కాళేశ్వరం నుంచి సాగునీటిని సమకూరుస్తామన్నారు. మొత్తం 38 లక్షల ఎకరాలకు సాగునీటిని ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ ఆయకట్టుకు 225 టీఎంసీల వినియోగంలోకి తేవాలని నిర్ణయించారు. ఇందుకోసం 20 ప్రాజెక్టులు కట్టారు. నీటి నిల్వ సామర్థ్యం 147.71 టీఎంసీలుగా ఉంది.

ఆ మధ్య అనుకోని అవాంతరాలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటి పంపకాలపై పెట్టిన తగాదాల మూలంగా శ్రీశైలం నుంచి అదనపు నీటిని తీసుకోవడం వల్ల కేంద్రం ప్రభుత్వం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయినా కేంద్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. కాగా కార్పొరేషన్ల ద్వారా అప్పులు సమకూర్చుకుని పూర్తిచేయాలని ప్రభుత్వం భావించింది. అయినా సాధ్యంకాలేదు. అప్పులు తిరిగి చెల్లించే గడువు సమీపించింది. సర్కారుకు బ్యాంకులు నోటీసులు సైతం ఇచ్చినట్టు తెలిసింది. అయినా కేంద్రానికి నిధులు ఇచ్చేందుకు మనస్సు రావడం లేదు.

కేంద్రానికి మేమే ఇస్తున్నాం : రాష్ట్ర ఆర్థిక మంత్రి టి.హరీశ్‌రావు

రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి నిధులు ఇస్తున్నది. గత ఏనిమిదేండ్ల కాలంలో దాదాపు రూ. 3. 5 లక్షల కోట్లు కేంద్రానికి పన్నుల రూపంలో ఇస్తే, తిరిగి ఇచ్చింది. రూ. 1.5 లక్షల కోట్లు కూడా లేదు. అలాగే ఆయా పథకాల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన రూ. 45 వేల కోట్లను కేంద్రం ఆపేసింది. బోరుబావులకు మీటర్లు పెట్టడం లేదని ఏడాదికి రూ.6 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలోపు రూ. 30 వేల కోట్లు ఇవ్వలేదని ఇటీవల సంగారెడ్డిలో వ్యాఖ్యానించారు.

అనుమతులు తొందరగా ఇవ్వాలి : సాగునీటి శాఖ స్పెషల్ సీఎస్ రజత్‌కుమార్

రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. కొత్తవాటికి అనుమతులూ రావడం లేదు. దీంతో రోజురోజుకూ ఖర్చులు పెరిగిపోతున్నాయని రాష్ట్ర సాగునీటి, ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఇటీవల జీఆర్ఎంబీ భేటీలో ఈ విషయమై స్పష్టంగా మాట్లాడారు. ఇతర సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని విజప్తి చేశారు.

కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఫెడరేషన్ (సీఐటీయూ) ఈ నెల 3వ తేదీన ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన 'రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర బుధవారం సంగారెడ్డిలో ముగిసింది. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సంగారెడ్డి బస్టాండ్ వరకు ఆటోలు, ట్రాలీలు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నటరాజ్ థియేటర్ సెంటర్‌లో నిర్వహించిన ముగింపు సభలో చుక్క రాములు మాట్లాడారు. రాష్ట్రంలో ఆటో, కారు, టాక్సీ, ట్రాలీ, ప్రయివేట్ బస్సు, లారీ, డీసీఎం, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు.. ఇలా ప్రభుత్వ ప్రయివేటు రవాణా రంగంలో లక్షలాది మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. నెలంతా పనిచేస్తే వచ్చే ఆదాయంలో ముప్పావు వంతు టోల్‌ఫీజులు, పెనాల్టీలు, చలాన్స్‌కే సరిపోతుందని, మిగిలినదాంట్లోనే కుటుంబ వైద్య ఖర్చులు, పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలకు ఉపయోగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఆర్టీసీలో బస్సులు తగ్గించడం మానుకోవాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన రెండు వేతన ఒప్పందాల్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఎన్నికలు జరపకుండా నిరంకుశ ధోరణి ప్రదర్శించడం సరైంది కాదన్నారు. మరో పక్క కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు



ఉపయోగపడేలా మోటర్ వాహన చట్టం-2019 తీసుకొచ్చిందని, దీనివల్ల 15 ఏండ్ల తర్వాత ఏ వాహనమైనా రోడ్డుమీద నడిపే అవకాశంలేదన్నారు. దీని వల్ల పేద, మధ్య తరగతి వాళ్ల పాత వాహనాలు కొని నడుపుకునే వీల్లేదన్నారు. మోడీ రోడ్లు, విమానయానాలు, పోర్టులు, వనరుల్ని కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. రవాణా కార్మికులు ఐక్యంగా పోరాడితే చట్టపరమైన సంక్షేమ బోర్డు, ఇతర సదుపాయాల్ని సాధించుకోవచ్చన్నారు.

ఆల్‌ఇండియా పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సమస్యలను అధ్యయనం చేసేందుకే చేపట్టిన సంఘర్షయాత్ర అనేక అనుభవాలను నేర్పిందన్నారు. ఈ నెల 3న ఖమ్మంలో ప్రారంభమైన యాత్ర 24 జిల్లాలు, 49 పట్టణాల్లో 2780 కిలో మీటర్లు పర్యటించామన్నారు. రవాణా కార్మికుల ఇండ్లల్లోనే యాత్ర బృందం బస, భోజనం, టిఫిన్ చేసిందని, ఈ సందర్భంగా కార్మికుల కుటుంబాల స్థితిగతుల్ని పరిశీలించామన్నారు. కులం, మతం, ప్రాంతం అనే బేధబావాలు లేకుండా రవాణా కార్మికులందరూ యాత్రకు స్వాగతం పలికారన్నారు. మోడీ మాత్రం మతం పేరిట చిచ్చు రగిల్చుతూ కార్మికులు, కర్షకుల్ని విభజిస్తూ పాలిస్తున్నాడని విమర్శించారు.

ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. 2019 మోటర్ వాహన చట్టం వల్ల వాహనాలకు యజమానులుగా ఎవరున్నా వాటిని కంపెనీల్లోనే నడపాల్సి వస్తుందన్నారు. కనీసం వాహనం రిపేర్‌కు వస్తే కూడా కంపెనీలే చేస్తాయని, దీని వల్ల మెకానిక్, స్పేర్‌పార్ట్ వ్యాపారం దెబ్బతింటాయన్నారు. పోలీస్, ఆర్టీఏ అధికారుల వేధింపులు, పెనాల్టీలు, చలాన్స్ వ్యతిరేకంగా రాబోయే కాలంలో సమరశీలంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సభలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, బీరం మల్లేశం, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, రవాణా రంగ నాయకులు వెంకటేశ్, మధు, మహేందర్, అన్వర్, సాయి, మల్లేష్, శ్రీనివాస్, రాహుల్ పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలపై ఆర్ఎస్ఎస్ చీఫ్ దాడి

(మొదటిపేజీ తరువాయి)

మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు, భారత రాజ్యాంగానికి, పౌరులందరి సమాన హక్కులకు, చట్టపాలనకు బహిరంగ సవాల్ విసురుతున్నా యని పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తం చేసింది. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై జరిగిన దాడిగా అభివర్ణించింది. భగవత్ తీరును నిరసిస్తూ దేశ పౌరులు, లౌకికవాద శక్తులు తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చింది. ఈ అంశంపై పొలిట్‌బ్యూరో బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో, "ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని మోహన్ భగవత్ దారుణమైన వ్యాఖ్యలు చేశారు. మైనార్టీలు ఈ దేశంలో సురక్షితంగా ఉండాలంటే 'ఆధిపత్య ఆలోచనలను' వదులుకోవాల్సి ఉంటుందని బెదిరించాడు. హిందువులు యుద్ధంలో ఉన్నారని తెలుపుతూ, ముస్లింలపై విద్వేషాన్ని వెళ్లగక్కాడు. భారతదేశంలో ఒక వర్గానికి వ్యతిరేకంగా హింసకు దిగాలంటూ హిందువులకు పిలుపునిచ్చాడు. అణిగిమణిగి ఉండటానికి ఒప్పుకుంటేనే ముస్లింలు ఇక్కడ ఉండాలన్న గోవాల్కర్, హేగ్డేవార్ భావజాలాన్ని మోహన్ భగవత్ కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా తరుచూ ముస్లింలను టార్గెట్ చేస్తున్నాడు"అని పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. భగవత్ వ్యాఖ్యల్ని ప్రజలంతా ఖండించాలని పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. భారత రాజ్యాంగం ప్రాథమిక విలువలపై దాడిగా పేర్కొంది.

మందుకు సేఫ్ లిమిట్ లేదు

న్యూఢిల్లీ : మందు తాగేవారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) షాకింగ్ న్యూస్ చెప్పింది. ఆల్కహాల్‌కు సేఫ్ లిమిట్ (సురక్షిత పరిమితి) లేదని తెలిపింది. దానిని ఎంత తీసుకున్నా.. అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని హెచ్చరించింది. ఈ విషయాన్ని డబ్ల్యూహెచ్‌ఓ ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో పొందుపర్చింది. డబ్ల్యూహెచ్‌ఓ తన అధ్యయనంలో పలు విషయాలను వెల్లడించింది.

నూతన విద్యావిధానంతో జాతివిభజన

(మొదటిపేజీ తరువాయి)

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభల సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి **బొల్లె జగదీశ్వర్‌**కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నాయంటారు?

తెలంగాణ ఆవిర్భవించిన ఈ ఎనిమిదేండ్ల కాలంలో విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు. గురుకులాలకు ఎక్కువ ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను గాలికొదిలేసింది. పర్ఫార్మింగ్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో తెలంగాణ 25వ స్థానానికి పడిపోయింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు 'మన ఊరు-మనబడి' పథకంతోపాటు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టింది. ఇది మంచి నిర్ణయం. రూ.7,289 కోట్లతో 12 రకాల మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించింది. మొదటి విడతలో 9,123 బడుల్లో రూ.3,497.62 కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించింది. ఇప్పటి వరకు 30 శాతం బడుల్లోనూ పనులు పూర్తికాలేదు. ఇది ప్రచారార్భాటం కోసం కాకుండా ఆచరణలో అమలు జరగాలి. అవసరమైన నిధులను విడుదల చేసి పనులు పూర్తి చేయాలి.

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచేందుకు ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమం ఎలాంటి ఫలితాలనిస్తున్నది?

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పడిపోయాయి. ఎనిమిదో తరగతి విద్యార్థులు మూడో తరగతి పాఠాలను చదవడం లేదు. అక్షరాలు, అంకెలు నేర్పించడం కోసమే తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీన్ని ఆహ్వానిస్తున్నాం. అయితే అభ్యసనా సామర్థ్యాలు పడిపోవడానికి ఉపాధ్యాయుల బోధన మాత్రమే కారణం కాదు. ఉపాధ్యాయుల కొరత, అధికారుల పర్యవేక్షణ, మౌలిక వసతుల కల్పన వంటివి ప్రభావం చూపుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 25 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాలి. ఇంగ్లీష్ మీడియం బోధన కోసం ప్రత్యేకంగా టీచర్లను నియమించాలి. ఏదైనా కార్యక్రమం ప్రవేశపెట్టే ముందు ఉపాధ్యాయులతో చర్చించాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉండే ఇబ్బందులు ప్రభుత్వానికి అర్థమవుతాయి. కానీ అధికారులు పెత్తందారీ పోకడలతో బలవంతంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం సరైంది కాదు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపడతామంటూ హామీ ఇచ్చినా అమలు చేయడం లేదు. అయినా పోరాటాలు నిర్వహించడం లేదన్న అభిప్రాయం బలంగా ఉన్నది. దీనిపై ఏమంటారు?

యూఎస్‌పీసీ, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నాం. చలో హైదరాబాద్, చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలు చేపట్టాం. అయితే ఉపాధ్యాయులు భౌతికంగా పాల్గొనడం లేదు. ఇంకోవైపు కొన్ని సంఘాలు పోరాట మార్గాన్ని ఎంచుకోవడం లేదు. అందుకే పోరాటాలు తగ్గాయన్న అభిప్రాయం ఉపాధ్యాయుల్లో ఉండొచ్చు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు మాకోసం కాదు. పదోన్నతులిస్తే ఖాళీలు ఏర్పడతాయి. వాటిని భర్తీ చేస్తే నిరుద్యోగులకు మేలు కలగడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ టీచర్లు, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి వచ్చారు. పండితులు, పీఈటీలకు మినహా ఉపాధ్యాయ పదోన్నతులకు ఎలాంటి న్యాయ వివాదం లేదు. అయినా వాటిని ఎందుకు చేపట్టడం లేదో అర్థం కావడం లేదు. పదోన్నతులు చేపడితే ఖాళీలు ఏర్పడతాయి కాబట్టి వాటిని భర్తీ చేయడం ప్రభుత్వానికి ఇష్టం లేక ఇలా చేస్తున్నట్టుగా ఉంది. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

నూతన విద్యావిధానంతో మేలు కలుగుతుందంటూ కేంద్రం చెప్తున్నది. మీరేమో వ్యతిరేకిస్తున్నారు. ఎందుకని?

ఒకే దేశం ఒకే విద్యావిధానం పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్ఈపీని తెచ్చింది. మనది ఫెడరల్ వ్యవస్థ. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నది. అయినా రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా ఎన్ఈపీని కేంద్రం తెచ్చింది. 1968లో కొఠారి కమిషన్ సిఫారసులొచ్చాయి. ఏ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. ఆ తర్వాత రాజీవ్‌గాంధీ హయాంలో విద్యావిధానం రూపొందించినా పూర్తిగా అమలు కాలేదు. ఈ రెండింటిపై సమీక్షించకుండానే బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్ఈపీని తెచ్చింది. విద్యా కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయాలన్నదే లక్ష్యం. పరీక్షల నిర్వహణ పేరుతో కేంద్రం పెత్తనం చెలాయిస్తున్నది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తగ్గించి ప్రయివేటు, కార్పొరేట్ వర్సిటీలను ప్రోత్సహిస్తున్నది. అంబానీ, అదానీలు విద్యారంగంలోకి వచ్చి వ్యాపారం చేస్తారు. అందులో భాగమే జియో యూనివర్సిటీ. మెడిసిన్‌ను కూడా హిందీలో చదవాలనడం సరైంది కాదు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సామాజిక న్యాయం, లౌకికత్వం ఎన్ఈపీలో ఎక్కడా లేవు. అందుకే దీన్ని వ్యతిరేకిస్తున్నాం. అయితే ప్రత్యామ్నాయం చూపిస్తున్నాం. శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేయాలి.

సీపీఎస్ విధానం రద్దు చేసే అధికారం రాష్ట్రాలకు లేదంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ఏమంటారు?

సీపీఎస్ విధానం రద్దు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉన్నది. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నపుడు దీన్ని తెచ్చారు. యూపీఏ ప్రభుత్వం పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని చేసింది. ఉమ్మడి ఏపీలో 2004, సెప్టెంబర్ ఒకటి తర్వాత నియామకమైన ఉద్యోగులకు సీపీఎస్ విధానం వర్తిస్తుంది. అయితే వారికి సామాజిక భద్రత లేదు. ఉద్యోగులు, ప్రభుత్వ వాటాను షేర్‌మార్కెట్‌లో పెడుతున్నారు. అది ఫైనాన్స్ క్యాపిటల్‌కు ఉపయోగపడుతున్నది. ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదు. రాజస్థాన్, పంజాబ్, ఛత్తీస్‌ఘఢ్, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని నిర్ణయించాయి. సీపీఎస్‌ను అమలు చేసే హక్కు ఉంది తప్ప వెనక్కి వెళ్లే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ కేంద్ర ప్రభుత్వం చెప్పడం దుర్మార్గం. రాష్ట్రంలో 1.50 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులున్నారు. రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి. అనుమతించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేంద్రంపై దేశవ్యాప్తంగా పోరాడాలి.

ఈ మహాసభల్లో ఏయే అంశాలు చర్చిస్తారు. భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

భవిష్యత్ తరాలకు విద్యను దూరం చేసే ఎన్ఈపీ రద్దు, ఉద్యోగుల సామాజిక భద్రతకు వ్యతిరేకంగా ఉన్న సీపీఎస్ రద్దు కోసం నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందిస్తాం. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, నియామకాల కోసం ఐక్య ఉద్యమాలు నిర్మిస్తాం. 317 జీవో బాధితులకు విశాల ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో టీఎస్‌యూటీఎఫ్‌కు ప్రాతినిధ్యం ఉంది. అందరి సమస్యలపై మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం. సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దిష్ట ప్రతిపాదనలతో సమర్పిస్తాం.

వందకి వంద శాతం అలరించే సినిమా


చిరంజీవి

'ఒకప్పుడు జాతీయ స్థాయిలో సినిమా అంటే బాలీవుడ్ అనేవారు. సహజత్వం, ప్రయోగాత్మక చిత్రాలకు కేరాఫ్‌గా మలయాళం, కన్నడ, బెంగాలీ సినిమాలు చెప్పుకునేవారు. అయితే ఇప్పుడు జాతీయంగానే కాదు అంతర్జాతీయంగా కూడా తెలుగు సినిమా కేంద్ర బిందువుగా నిలిచింది. మధ్యలో కొన్ని ఒడిదుడుకులకు లోనైనప్పటికీ తెలుగు సినిమా స్వర్ణయుగాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ కొనసాగింపులో నేనూ భాగమవ్వడం చాలా ఆనందంగా ఉంది' అని చిరంజీవి చెప్పారు. చిరంజీవి, రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి (కెఎస్ రవీంద్ర) కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మించారు. ఈనెల 13న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి మీడియాతో షేర్ చేసుకున్న పలు విశేషాల సమాహారం..

- ప్రేక్షకులు, అభిమానులు నా నుండి ఏం కోరుకుంటున్నారో అది వందకి వందశాతం ఇవ్వాలనే ప్రయత్నంతో ఈ సినిమా చేశాను. ఇది కచ్చితంగా అందర్నీ అలరిస్తుంది. మరోసారి వింటేజ్ చిరంజీవిని గుర్తు చేస్తుంది. 'ముఠామేస్త్రీ, ఘరానామొగుడు, రౌడీ అల్లుడు' లాంటి చిత్రాలను రీ కలెక్ట్ చేసుకునే అవకాశం ఇచ్చిందీ సినిమా. దర్శకుడు బాబీ తను నా అభిమానిగా నన్ను ఎలా చూపించాలనుకున్నాడో, అలాగే ప్రేక్షకులకు, నా అభిమానులకు ఏం కావాలనుకున్నాడో వాటిని స్క్రీన్ మీద ప్రజెంట్ చేశాడు. ఈ సినిమాలో రవితేజ పాత్ర కథకు మరింత బలం చేకూరుస్తుంది. తన పాత్రలో చాలా ఎమోషన్ ఉంటుంది.
- అలాగే ఎంటర్‌టైన్‌మెంట్ విషయానికొస్తే, ఒక ముఠామేస్త్రీ, ఘరానామొగుడు, అన్నయ్యలో ఫస్ట్ హాఫ్ క్యారెక్టర్ రైజేషన్‌తో పోల్చుకోవచ్చు. ఫ్యామిలీ, పిల్లలతో వెళ్తే చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాలో తొలిసారి శృతిహాసన్ నా సరసన నటించింది. ఆమె చక్కటి డాన్సర్. దేవిశ్రీ ఈ సినిమా మ్యూజిక్ కోసం మనసు పెట్టి చేశాడు. జాతీయ అవార్డ్ పొందిన నటుడు బాబీ సింహా ఈ సినిమాలో అద్భుతంగా చేశాడు.
- మైత్రీ మూవీ మేకర్స్ లాంటి నిర్మాతలు చాలా అరుదుగా ఉంటారు. ఈ సంస్థ నుండి ఒకేసారి 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' సినిమాలు వస్తున్నాయనేసరికి చాలా హ్యాపీగా ఫీలయ్యాను. పండగ ఎన్ని సినిమాలైనా తీసుకుంటుంది. ఒక రోజు గ్యాప్ ఇస్తే గనుక ఏ సినిమా రెవెన్యూ ఆ సినిమాకి ఉంటుంది. అందుకే నేనే వెనుకకు జరుగుతానని చెప్పాను.
- టికెట్ రేటుని రూ. 25 పెంచుకునే వెసులుబాటు ఏపీ ప్రభుత్వం కల్పించింది. అలాగే ఆరు షోలు వేసుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించినందుకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు ధన్యవాదాలు.
- జీవితాంతం సినిమాతో మమేకం అవ్వాలనే ఉంది. ఈ విషయంలో హాలీవుడ్ స్టార్, దర్శకుడు క్లింట్ ఈస్ట్‌వుడ్ నాకు స్ఫూర్తి. సందర్భం, అవకాశం లభిస్తే కచ్చితంగా దర్శకత్వం వహిస్తా.



'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు ప్రతిష్టాత్మక గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కడం ఆనందంగా ఉంది. చిత్ర టీమ్‌కు నా అభినందనలు. ఇదొక చారిత్రక విజయం. దేశం గర్వించే విజయమిది.
- చిరంజీవి

నవచిత్రం

ఆర్‌ఆర్‌ఆర్‌కు అరుదైన గౌరవం

అంతర్జాతీయ స్థాయిలో 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకుంటూ ఆస్కార్ అవార్డులకు ఒక్క అడుగు దూరంలో ఉంది. ఇందులో భాగంగా ఈ సినిమా 'గోల్డెన్ గ్లోబ్' వంటి మరో విశిష్ట పురస్కారాన్ని తన ఖాతాలో వేసుకుని అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది.

ఒరిజినల్ సాంగ్ విభాగానికిగానూ 'ఆర్‌ఆర్‌ఆర్' నుంచి 'నాటు నాటు' పాటకు ఈ పురస్కారం వరించింది. బుధవారం కాలిఫోర్నియాలోని ది బెవర్లీ హిల్టన్ వేదికగా జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో దర్శకుడు రాజమౌళి, రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి కుటుంబ సమేతంగా పాల్గొని సందడి చేశారు.


కీరవాణి, రామ్‌చరణ్, రాజమౌళి, ఎన్టీఆర్

'నాటు నాటు'కు పురస్కారం ప్రకటించిన తరుణంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి చప్పట్లు కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్న కీరవాణి మాట్లాడుతూ, 'గోల్డెన్ గ్లోబ్‌ని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సంతోష సమయాన్ని నా సతీమణితో పంచుకోవడం మరింత ఆనందంగా ఉంది. నా సోదరుడు రాజమౌళికి ఈ అవార్డు దక్కాలి. పాటలో భాగస్వామ్యమైన రాహుల్ సిప్లిగంజ్‌కి ధన్యవాదాలు. నా శ్రమను, నాకు మద్దతు ఇచ్చిన వారిని నమ్ముకున్నాను. ఈ పాట విషయంలో నా తనయుడు కాలభైరవ అద్భుత సహకారం అందించాడు' అని తెలిపారు. 'నాటు నాటు' పాటకు చంద్రబోస్ సాహిత్యాన్ని అందించగా, ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ చేశారు.

సిరీస్‌పై కన్నేసి..!

- శ్రీలంకతో భారత్ రెండో వన్డే నేడు
- మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

ఈడెన్‌గార్డెన్స్‌లోనే వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. గువహటిలో ఏకపక్ష విజయం సాధించిన రోహిత్‌సేన.. నేడు కోల్‌కతలో శ్రీలంకపై మరో మెరుపు విజయానికి రంగం సిద్ధం చేసుకుంది. భారత టాప్ ఆర్డర్ దూకుడు ఆతిథ్య జట్టుకు ఉత్సాహం ఇస్తుండగా.. నాయకుడు శనక మెరుపు ప్రదర్శనలు శ్రీలంక శిబిరంలో ఆశలు చిగురింపజేస్తున్నాయి. సిరీస్ కోసం భారత్, సమం కోసం శ్రీలంక నేడు ఈడెన్ గార్డెన్స్‌లో రెండో వన్డేకు సిద్ధమవుతున్నాయి.



నవతెలంగాణ-కోల్‌కత :

భారత్, శ్రీలంక చివరగా ఈడెన్‌గార్డెన్స్‌లో తలపడిన వన్డే (2014) మ్యాచ్‌లో రోహిత్ శర్మ రికార్డు 264 పరుగుల ద్వి శతకం బాదాడు. గువహటి తొలి వన్డేలో రోహిత్ శర్మ మెగా ఇన్నింగ్స్ దిశగా సాగాడు. గాయం నుంచి కోలుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావటం భారత్‌కు సానుకూలం. ఇక బ్యాటర్లు మూకుమ్మడిగా విఫలమవుతున్న వేళ శ్రీలంక కెప్టెన్ దసున్ శనక అద్వితీయ ప్రదర్శన చేస్తున్నాడు. లోయర్ ఆర్డర్‌లో శనక మెరుపులకు.. టాప్ ఆర్డర్‌లో మరో బ్యాట్ జతకలిస్తే ఈడెన్‌గార్డెన్స్‌లో పోరు కాస్త ఆసక్తికరంగా మారనుంది. సొంతగడ్డపై భారత్ మరోసారి ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. భారత్, శ్రీలంక రెండో వన్డే పోరు నేడు.

ఈడెన్‌లోనే ముగిస్తారా? :

బంగ్లాదేశ్ చేతిలో వన్డే సిరీస్ ఓటమి అనంతరం.. స్వదేశంలో భారత్ పూర్తి భిన్నమైన ప్రదర్శన చేసింది. సుదీర్ఘ విరామం అనంతరం టాప్-3 బ్యాటర్లు పరుగులు మోత మోగించారు. బౌలర్లు కలిసికట్టుగా వికెట్ల వేట సాగించారు. లోయర్ ఆర్డర్ విలువైన పరుగులు జోడించింది. కొంతకాలంగా పేలవంగా రాణిస్తున్న రోహిత్ శర్మ ప్రియ ప్రత్యర్థి శ్రీలంకపై జూలు విదిల్చాడు. అచ్చొచ్చిన ఈడెన్‌లో కలిసొచ్చే ప్రత్యర్థిపై నేడు మెగా ఇన్నింగ్స్‌పై కన్నేశాడు రోహిత్. ఇషాన్ కిషన్ స్థానంలో తుది జట్టులో నిలిచిన శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. పరుగుల వేటలో వేగం తగ్గినా.. రోహిత్‌తో కలిసి మెప్పించాడు. ఇక విరాట్ కోహ్లి కెరీర్ 45వ వన్డే సెంచరీతో అలరించాడు. ఆ జోరు ఈడెన్‌లోనూ చూపిస్తాడేమో చూడాలి. కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ సైతం మంచి ప్రదర్శన చేశారు. కెరీర్ భీకర ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో చోటు కోసం వేచి చూడాల్సిందే. ఇక బౌలింగ్ విభాగంలో యువ పేసర్ ఉమ్రాన్ మాలిక్ పురోగతి సాధించాడు. ప్రసిద్ కృష్ణ స్థానంలో జట్టులోకి వచ్చిన ఉమ్రాన్ మాలిక్ మిడిల్ ఓవర్లలో చక్కగా రాణించాడు. నియంత్రణ సాధించినా.. వైవిధ్యంపై దృష్టి పెట్టాల్సి ఉంది. మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమిలతో కలిసి మాలిక్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. అక్షర్ పటేల్‌కు తోడుగా చాహల్ ఉంటాడా? లేదా కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా అనేది చూడాలి.

పుంజుకుంటారా? :

తొలి వన్డేలో శ్రీలంక తేలిపోయినా.. పర్యాటక జట్టు శిబిరంలో సానుకూల అంశాలు ఉన్నాయి. ఓపెనర్ నిశాంక అర్థ సెంచరీ సాధించాడు. ధనంజయ డిసిల్వ 40 బంతుల్లో 47 పరుగులు చేశాడు. కెప్టెన్ దసున్ శనక అజేయ సెంచరీ కొట్టాడు. కొండంత లక్ష్య ఛేదనలో లంకేయులు రేసు నుంచి నిష్క్రమించినా.. 320-340 పరుగుల ఛేదన భిన్నంగా ఉండేది. నేడు ఈడెన్‌గార్డెన్ వన్డేకు శ్రీలంక తుది జట్టులో మార్పులు చేర్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. సిరీస్‌పై ఆశలు సజీవంగా నిలవాలంటే శ్రీలంక బౌలర్లు స్ఫూర్తిదాయక ప్రదర్శన చేయాలి. ఇక శ్రీలంక స్పిన్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగ అంచనాలను అందుకోలేదు. వన్డే ఫార్మాట్‌లో హసరంగ గణాంకాలు ఆకట్టుకునేలా లేవు. 35 వన్డేల్లో 36.51 సగటుతో 39 వికెట్లు పడగొట్టాడు. అయినా, జట్టులో అతడే అత్యధిక వికెట్లు కూల్చిన బౌలర్. దీంతో శ్రీలంకకు హసరంగ అటు బ్యాట్‌తో, ఇటు బంతితో కీలకం కానున్నాడు. మహీశ్ తీక్షణ, చామిక కరుణరత్నె సైతం అంచనాలకు తగినట్టుగా రాణించాల్సి ఉంది.

పిచ్, వాతావరణం :

సుమారు ఐదేండ్ల విరామం అనంతరం ఈడెన్ గార్డెన్స్ వన్డే మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఆ మ్యాచ్‌లో భారత్ 252కు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా ఛేదనలో 202 పరుగులకే కుప్పకూలింది. నేడు వన్డే మ్యాచ్‌కు వర్షం సూచనలు లేవు. కానీ అతి శీతల వాతావరణం ఉండనుంది. రెండో ఇన్నింగ్స్‌లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉంది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, మహ్మద్ షమి, ఉమ్రాన్ మాలిక్, మహ్మద్ సిరాజ్, యుజ్వేంద్ర చాహల్.

శ్రీలంక : నిశాంక, అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్), చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వ, దసున్ శనక (కెప్టెన్), వానిందు హసరంగ, దునిత్ వెల్లెంగె, చామిక కరుణరత్నె, కసున్ రజిత, దిల్షాన్ మధుశంక.

సింధు పరాజయం

- మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్




కౌలాలంపూర్ : భారత స్టార్ షట్లర్ పి.వి సింధు పునరాగమనంలో తడబాటుకు గురైంది. గాయంతో కామన్‌వెల్త్ గేమ్స్ తర్వాత నుంచీ షటిల్ కోర్టుకు దూరమైన సింధు.. సుదీర్ఘ విరామం అనంతరం మలేషియా ఓపెన్‌లో రీ ఎంట్రీ ఇచ్చింది. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు మూడు గేముల మ్యాచ్‌లో పరాజయం పాలైంది. తొలి రౌండ్ మ్యాచ్‌లో 12-21, 21-10, 15-21తో రియో ఒలింపిక్స్ చాంపియన్ కరోలినా మారిన్ (స్పెయిన్) చేతిలో ఓటమి చెందింది. తొలి గేమ్‌లో ఓడిన సింధు.. రెండో గేమ్‌లో పుంజుకుంది. కానీ నిర్ణయాత్మక మూడో గేమ్‌లో మారిన్ పైచేయి సాధించింది. 21-16తో మూడో గేమ్ నెగ్గి తర్వాతి రౌండ్‌కు చేరుకుంది. ఆరో సీడ్‌గా బరిలోకి దిగిన సింధుపై విజయంతో అన్‌సీడెడ్ మారిన్ ముఖాముఖి రికార్డును 10-5కు మెరుగుపర్చుకుంది. కిదాంబి శ్రీకాంత్, సైనా నెహ్వాల్ సైతం మలేషియా ఓపెన్ నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్ హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు
గురువారం 12.01.2023



నేడు మానుకోటకు సీఎం కేసీఆర్ రాక

గులాబీమయమైన మానుకోట
సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం
ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు







నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో రూ.58 కోట్లతో నిర్మించిన సమీకత కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు అధికార యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసింది మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతిరాథోడ్ జిల్లాపార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్యే భానోత్ శంకర్‌నాయక్ ఎంఎల్‌సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, జెడ్పీ చైర్మన్ బిందు ఆధ్వర్యంలో మానుకోటలో సీఎం పర్యటనకు సర్వం ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 10 గంటలకు ఉన్న స్టోన్ క్రషర్‌మిల్లుకు సమీపంలో ఉన్న భూముల్లో హెలిపాడ్ ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి కేసీఆర్ రోడ్డుమార్గంలో పాత కలెక్టెడ్ భవనం వద్ద ఉన్న టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి ప్రారంభిస్తారు అక్కడ నుంచి రోడ్డుమార్గంలో బస్సులో మూడు కోట్ల సెంటర్, ముత్యాలమ్మ గుడి సెంటర్, నెహ్రూ సెంటర్ అండర్ బ్రిడ్జి మీదుగా నూతన కలెక్టరేట్ భవనానికి చేరుకుంటాడు అక్కడ కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించి పరిశీలించిన అనంతరం కలెక్టర్ ప్రక్కన ఏర్పాటు చేసిన సభాస్థలిలో ప్రసంగిస్తారు టిఆర్ఎస్ శ్రేణులు 10వేల మందిని సమీకరించడానికి ప్రయత్నంచేస్తున్నారు. ప్రధానంగా ప్రతి కార్యకర్తకు పాస్ ఇస్తున్నారు. పాస్ ఉన్నకార్యకర్తను మాత్రమే అనుమతిస్తున్నారు. కలెక్టరేట్ భవనాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పార్టీ కార్యాలయాన్ని కూడా నిత్య నూతనంగా తీర్చిదిద్ది దిద్దారు మంత్రులు ఎమ్మెల్యే ఎంపీ లు హెలిపాడ్ స్థలాన్ని పార్టీ భవనాన్ని కలెక్టరేట్ భవనాన్ని తనిఖీ చేశారు సీఎం కేసీఆర్ ఏర్పాట్లను సభ వేదికను పరి శీలించారు. ప్రధానంగా సీఎం సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీగా పోలీసులను మోహరింపజేశారు. ముందస్తుగానే ప్రజా ప్రతినిధులు పోడు రైతులతో చర్చలు జరిపి బుజ్జగించారు. ఫిబ్రవరి మాసం నుండి పోడు పట్టాలు ఇస్తామని వారికి నచ్చ చెప్పారు. పట్టణాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు పట్టణంలో మొత్తం అత్యంత సుందరంగా డివైడర్లకు రంగులు వేశారు. రోడ్లపై నీళ్ల కొట్టారు గులాబీ తోరణాలను రోడ్లవెంబడికట్టారు. మంత్రులు ఎంపీ,ఎమ్మెల్యేలు ప్రముఖులు ఉన్న ఫ్లెక్సీలను భారీగా కట్టారు. అండర్ బ్రిడ్జితో పాటు డివైడర్ల పైన రంగురంగుల బొమ్మలు వేశారు. గతుకుల రోడ్లపై దారును సిమెంట్ ని వేసి మరమ్మత్తు చేశారు. బంధం చెరువు వద్ద సుమారు 60 కిలో మీటర్ల దూరంలో అధునాతనంగా తారు రోడ్డు వేశారు కలెక్టరేట్ భవనాన్ని చుట్టూ గార్డెనింగ్ ఏర్పాటు చేశారు భారీ మైక్ సెట్ లను ఏర్పాటు చేశార నూతన కలెక్టరేట్లో 32 శాఖలకు చాంబర్లను ఏర్పాటు చేశారు నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు మాత్రమే ఆహ్వానిస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న వార్డు మెంబర్లు, సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్లు, మార్కె ట్ చైర్మన్లు, డైరెక్టర్లు, నామినేట్ పోస్టుల్లో ఉన్న వారిని మాత్ర మేసభకు అనుమతిస్తున్నారు. సాధారణ ప్రజలకు అనుమతి ఇవ్వడం లేదు ముఖ్యంగా కెసిఆర్ ప్రజాప్రతినిధులతో మాట్లాడడానికి గాను సభ ఏర్పాటు చేసినట్ల మానుకోట పట్టణంలో కేసీఆర్ బస్సు తిరగడానికి అనుకూలంగా విద్యుత్ స్తంభాలను తీగలను మార్చారు మానుకోట పట్టణాన్ని అధునాతనంగా తీర్చిదిద్దారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పలు డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులను బుధవారం కమిషనర్ ప్రావీణ్య పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బల్దియా పరిధిలోని పూర్తయిన పలు అభివృద్ధి పనులను బిల్లుల చెల్లింపు నిమిత్తం పరిశీలించారు. పరిమలకాలనీలో నిర్మించిన పార్కు, నక్కలగుట్ట వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వసతులు, జవహర్ కాలనీ, గోపాల్పూర్, చింతగట్టు, హాసన్పర్తి ప్రాంతాల్లో నిర్మించిన అంతర్గత సిసి రోడ్, మురుగు కాలువలను పరిశీలించారు.కమిషనర్ వెంట బల్దియాఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, డీసీపీ ప్రకాష్ రెడ్డి, డీఈలు సంతోష్‌బాబు, సారంగం ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

తల్లి చెంతకు చేరిన చిన్నారి



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పిట్టకాయలబోడు తండా కు చెందిన బానోతు చిన్ని, భీమన్న దంపతులు తమకు రెండవ సంతానంగా జన్మించిన ఆడపిల్లను హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీపరశురాం దంపతులకు అక్రమంగా దత్తత ఇవ్వడం జరిగింది. బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం గా ఎవరు దత్తత తీసుకున్న సి ఎ ఆర్ ఎ నిబంధనల మేరకు మాత్రమే దత్తత తీసుకోవాలి. అలా కాకుండా అక్రమంగా ఎవరు దత్తత తీసుకున్న లేదా ఇచ్చిన ఇద్దరు శిక్షార్హులే అవుతారు. అయితే పిట్టకాయల బోడు తండాకు చెందిన దంపతులు అక్రమంగా దత్తత ఇచ్చిన విషయం స్థానిక న్యూస్‌పేపర్లో రాగా, నెక్కొండ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ కేసు కూడా నమోదైంది. జిల్లా బాలల పరిరక్షణ అధికారులు, జిల్లా బాలల సంక్షేమ సమితి పై విషయాన్ని తెలుసుకుని అక్రమంగా దత్తత తీసుకున్న లక్ష్మీ పరుశురాములను హైదరాబాదు నుండి పిలిపించి హనుమకొండ లోని శిశు గృహలో పాపను ఉంచడం జరిగింది. ఈ క్రమంలో కన్న తల్లిదండ్రులైన చిన్ని, భీమన్నలు మా పాప మాకు కావాలని, మరొకసారి ఇలాంటి తప్పు చేయమని గట్టిగా ప్రయత్నం చేశారు. కానీ బాలల సంక్షేమ సమితి ఈ కేసు విషయమై కూలంకషంగా పరిశోధించి, పోలీస్ శాఖ సహకారంతోనే ప్రత్యక్షంగా ఆ తండాను సందర్శించి ఆ గ్రామస్తులు అభిప్రాయం తెలుసుకొని ఎలాంటి అమ్మకాలు జరగలేదని ఎంక్వయిరీ లో తెలిన తర్వాత తిరిగి ఆ పాపను వారి కన్న తల్లిదండ్రులకే అప్పజెప్పాలని నిర్ణయించి బుధవారం వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమక్షంలో పాపను తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. దాదాపు నెల రోజుల నుండి సాగుతున్న ఈ విచారణలో ఎట్టకేలకు పాప అమ్మ ఒడిలోకి చేరింది. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ, సభ్యులు డాక్టర్ ఆకులపల్లి మధు, సంపత్ సుజాత, షాహెదా బేగం, బండ రామలీల డి సి పి యు సోషల్ వర్కర్ పద్మలత, చైల్డ్ లైన్ కౌన్సిలర్ ప్రభ, మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్ కుమార్‌లు పాల్గొన్నారు.

రూ.10 కోట్లతో చలివాగు ప్రాజెక్టు ఆధునికీకరణ

చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం
సమ్మక్క బ్యారేజ్ నిర్మాణంతో చలివాగుకు సమృద్ధిగా నీరు
తైబంది నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

చలివాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 60 ఏళ్ల పూర్తయిందని, ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ.10.21 కోట్లకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అతి త్వరలోనే ఆధునీకరణ పనులు చేపడతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు యాసంగి పంటలకు తైబంధి నీటి విడుదల కార్యక్రమం బుధవారం చేపట్టగా ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొని నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాసంగి రెండో పంటకు 1300 ఎకరాలకు నీటి విడుదల చేసినట్లు తెలిపారు. నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చలివాగు ప్రాజెక్టు ఆధునికరణ పనులు రివిట్మెంట్, కాలువల మరమ్మత్తు పనులు పూర్తయితే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని అన్నారు. దేవాదాల సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం పూర్తయిందని, దీంతో చలివాగు ప్రాజెక్టులో నీటిమట్టం సమద్ధిగా ఉంటుందన్నారు. తాగునీరు, సాగునీటికి సమస్య ఉండదని తెలిపారు. దేవాదుల అధికారులు కూడా ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం మెయింటెన్ చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని, సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు అబ్బు ప్రకాష్ రెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి, అరికెళ్ల ప్రసాద్, ఎంపిటిసిలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, మేకల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-సుబేదారి

శాయంపేట మండలం పెద్దకోడపాక రెవిన్యూ పరిధిలోని సర్వే నంబరు 632,633 ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి పరిరక్షించాలని కోరుతూ బుధవారం సిపిఎం నాయకులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి మాట్లాడుతూ శాయంపేట మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ పరిధిలో కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములున్నాయన్నారు. ఇట్టి భూములు ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా కన్యాకాంతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొంతమంది భూకబ్జాదారులు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి 632, 633 సర్వే నంబర్లలోని భూములకు హద్దులు నిర్ణయించి పరిరక్షించడంతో పాటు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం పట్ల విచారణ జరిపించి హద్దులు నిర్ణయించాలని ఆర్డీవో కు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం చుక్కయ్య శాయంపేట మండల నాయకులు మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఆదర్శంగా తెలంగాణ పల్లెలు

రూ.80 లక్షలతో నూతన జీపీ భవనాలకు శంఖుస్థాపన



పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సిఎం కేసీఆర్ పరిపాలనలో దేశంలోనే తెలంగాణ పల్లెలు ఆదర్శంగా నిలిచాయని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గవిచెర్ల, సొమ్లతండా, తీగరాజు పల్లి, నర్సానగర్ గ్రామాలలో రూ.80 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవ నాలకు శంఖుస్థాపన చేశారు.గాంధీనగర్ గ్రామంలో రూ.50.00 లక్షలతో సీసీ రోడ్లు, స్మశానవాటిక, డంపింగ్ యార్డ్,పల్లె ప్రకతి వనాలను ప్రారంభించారు. గ్రామంలో బస్ స్టాండ్,గ్రామ స్వాగత తోరణం,గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు తెలంగాణ ప్రాంత అభివృద్ధిని విస్మరించాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత సిఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందన్నారు. నేడు మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా నేడు గ్రామాలు అభివద్ధి లో ఉరకలు పెడుతున్నాయన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోని అన్నిగ్రామాలు, పల్లెలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.గత పాలకులు గ్రామాల అభివద్ధిని మరిచిపోయారు.ఓట్ల కోసమే గత పాలకులు రాజకీయం చేశారని మండిపడ్డారు.మన గ్రామాలు మరింత అభివద్ధి చెందాలంటే వచ్చే పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వమే ఉండాలన్నారు.

గ్రామాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులను తరిమికొట్టాలన్నారు.బిజెపి నాయకులు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఏఏ పథకాలు అమలు చేస్తున్నారో ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు దొనికెల రమా శ్రీనివాస్, కరుజుగుత్తా రమా గోపాల్, గుగులోతు మంగ్యా నాయక్, జాటోత్ చత్రునాయక్, రాయపాటి యాకాంబ్రం వెంకటేశ్వరరావు, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, చైర్మన్ వేల్పుల కుమారస్వామి, ఎంపీటీసీలు గూడ సంపత్ రెడ్డి, నరసింహస్వామి,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు ఎత్తివేసేందుకు కేంద్రం కుట్ర

శాసన మండలి సభ్యులు కడియం శ్రీహరి



నవతెలంగాణ -హన్మకొండ

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆరోపించారు. బుధవారం ఆయన హనుమకొండ నక్కలగుట్టలోని హరిత హెూటల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.1961 నుండి 2021 వరకు దేశంలో ఎస్సి, ఎస్టీ జనాభా పెరిగిందని పెరిగిన జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన జనాభాప్రకారం ఎస్సిలకు 18 శాతం, ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలని యువతకు ఉద్యోగాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తే ఎస్సి ఎస్టీ ఉద్యోగులు రోడ్డుపాలు అయ్యే ప్రమాదం ఉందని ఆవేధన వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టి విద్వేషాలు రెచ్చగొడుతుందని బీజేపీ పాలనలో ఎస్సి,ఎస్టీ మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. చివరకు ఆహారపు అలవాట్లను కూడా బీజేపీ నియంత్రిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో కొత్తగా 744 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందని తెలంగా ణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ జరగటం లేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత జాతి అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు స్కీం అమలు చేస్తున్నామని దళితులకు ఇది ఒక అద్భుతమైన పథకం అని ప్రశంసించారు. రాష్ట్రంలో త్వరలో గిరిజనబంధు కూడా ప్రవేశపెడుతామని తెలంగాణ మాడల్ ను దేశవ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని భారత రాష్ట్ర సమితి దేశవ్యాప్తంగా సంచలనం సష్టించడం ఖాయం అని అన్నారు.

ఈ సమావేశంలో ఎంపీ పసునూరి దయాకర్ ,మాజీ ఎంపీ సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మానుకోట అష్టదిగ్బంధనం

1600 మంది పోలీసులతో భారీ బందోబస్తు
ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-మహబూబాబాద్

సీఎం కెసిఆర్ మహబూబాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా 1600 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా బుధవారం మానుకొండ పోలీసులకు ప్రత్యేక సలహాలు సూచనలు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ మాట్లాడారు. 12వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన కలెక్టరేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంగా అన్ని ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొత్తం మహబూబాబాద్ పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేసి భారీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 1600 మంది పోలీస్ అధికారులు సిబ్బంది తో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అందులో ముగ్గురు ఎస్పీలు,4 అడిషనల్ ఎస్పీలు,17 డిఎస్పీలు, 63 సిఐ లు, 160 ఎస్ఐలు సిబ్బందితో కలిపి 1600 మందితో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో పోలీస్ అధికారులతో పికెట్స్ ఏర్పాటు చేసి వాహన తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు ప్రణాళికతో కలెక్టరేట్, పార్కింగ్ స్థలం,హెలిప్యాడ్ వద్ద పోలీసు బలగాలను మొహరింపజేసినట్లు తెలిపారు.

మనఊరు-మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులకు ఆదేశించారు. మన ఊరు మన బడి పనుల అభివృద్ధిపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ఇంజినీరింగ్, జిల్లావిద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనుల అభివద్ధి, సాంకేతిక విషయాలపై తగిన సూచనలు ఇచ్చారు.ఆలస్యం పై అధికారులపై అసంతప్తి వ్యక్తం చేసారు.

మండలాల వారిగా సంబంధిత అధికారులు పంచాయతీ శాఖ సమన్వయంతో మోడల్ స్కూల్స్, ఉపాధిహామీ పనులను మండల స్పెషల్ ఆఫీసర్లు సర్పంచ్‌లతో సమన్వయము చేసుకొని పనులు త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని ఈ నెల 20 వ తేది వరకు పూర్తి చేసి, పూర్తి అయిన పనులకు వెంటనే బిల్స్ పేమెంట్ చేయాలన్నారు. పనులు పూర్తి అయిన వెంటనే సంభందిత పాఠశాల గదులలో పూర్తి స్థాయిలో శుభ్రం చేసి పెయింటింగ్ పనుల ను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రములో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,వివిధ మండలాల స్పెషల్ ఆఫీసర్లు, డీ ఈ వో అబ్దుల్‌హై ,కో ఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ఈఈలు, డీఈలు, ఏఈలు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంఎన్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల జాతరకు తగిన ఏర్పాట్లు చేస్తాం

కొండాయి, ఐలాపురం జాతర ప్రాంతాలను సందర్శించిన ఐటీడీఏ పీఓ అంకిత్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

రానున్న ఫిబ్రవరి నెలలో జిల్లాలోని గిరిజన గ్రామాల్లో జరుగుతున్న జాతరకు ఐటీడీఏ ద్వారా తగిన ఏర్పాట్లు చేస్తామని ఐటీడీఏ పీఓ అంకిత్‌అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామంలో కొలువై ఉన్న గోవిందరాజులు, కొండాయిలోని సమ్మక్క-సారలమ్మ, దొడ్ల,కొండాయి, మల్యాల రోడ్లను బుధవారం పిఓ పరిశీలించారు. కొండాయి సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు ద్విచక్ర వాహనంపై పీఓ రోడ్లను పరిశీలిస్తూ ఐలాపురం వరకు వెళ్లారు. మినీ మేడారం జాతర ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు ఉండడంతో అదే సమయంలో ఇక్కడ జాతరలు జరుగుతుంటాయని పూజారులు వెల్లడించారు. ఈ జాతరలు ఉండడంతోఈ రోడ్డు మార్గంలో వచ్చే వాహనాలకు కూడా రోడ్ల మరమ్మతులు చేయించాలన్నారు. దొడ్ల గ్రామంలోని సారలమ్మ ఆలయం, మల్యాలలోని సమ్మక్క ఆలయం, నాగులమ్మ ఆలయం, కొండాయిలోని గోవిందరాజుల ఆలయాన్ని పెయింటింగ్, విద్యుదీకరణ, మరుగుదొడ్లు, తాగునీటి వసతి ఇతర పనులను సకాలంలో చేయాలని ఐటీడీఏ ఈఈ హేమలతను పీఓ ఆదేశించారు. జాతంకు ఎంత మంది భక్తులు వస్తారు.. ఎన్ని రోజులు ఉంటారని, వారికి ఎలాంటి సదుపాయాలు కావాలని సర్పంచ్ వెంకన్న, పూజారులు గోవర్ధన్‌ను అడిగి తెలుసుకున్నారు. భక్తుల కోసం కల్పించే సౌకర్యాలను జనవరి మూడో వారంలోగ కార్యక్రమంలో ఈఈ హేమలత, ఎస్ఓ రాజ్‌కుమార్, డీఈఈ నవీన్‌కుమార్, ఏఈఈ అబీద్‌ఖాన్, పూజారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు కోరారు. సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను ఎపురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ హమాలి అడ్డ వద్ద హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మెర శేఖర్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు కార్మిక చట్టాలను మార్పు చేస్తూ పెట్టుబడుదారులకు అనుకూలంగా చేసిందన్నారు. అమాలి కార్మికులకు సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందిస్తామని ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇస్తామని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరిచ్చిందన్నారు .పెట్రోలు డీజిల్, గ్యాస్ ,నిత్యవసర సరుకుల ధరల్ని విపరీతంగా పెంచుతున్న మోడీ విమానానికి వాడేఫ్యూల్ రేటును మాత్రం పెంచకపోవడం పరోక్షంగా పెద్దలకు అనుకూలంగా మరేం కాదని విమర్శించారు. మోడీ అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ఏప్రిల్ 5న చలో పార్లమెంటు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లాలో ఉండే కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో తరలిరావాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య ,అమాలి సంఘం నాయకులు ఐలయ్య, మామిడి ముత్తయ్య, రవీందర్, పోశయ్య ,రఘు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.


త్వరిత గతిన పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-జనగామ

ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులను పరితగలిన పూర్తి చేయాలని జనగామ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జనగామ పట్టణంలోని 23, వ వార్డు మాడ్రన్ మార్కెట్, తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సౌకర్యార్థం జనగామలో ప్రభుత్వం కల్పించిన అనేక సౌకర్యాలు కల్పనకు అధిక నిధులు కేటాయిస్తూ వివిధ అభివద్ధి పనులు చేపడుతుందని తెలిపారు. నిర్ణితలక్ష్యంలోగా పనులను పూర్తి చేసి ప్రజలకు ఉప యోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిష నర్ రజిత, డిఈ లను ఆదేశించారు.అనంతరం లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన అభివద్ధి పనులను పరిశీలించారు. భోజన శాలలో తయారు చేస్తున్న ఆహారాన్ని పరిశీలించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం రుచికరంగా అందించాలని ఆదేశించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన విద్య సంస్కరణల గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ విద్యా బోధన నేర్చుకోవడం తదితర అంశాలను గురించి అడిగారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకు నేలా అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు, ఈ తనిఖీల్లో అదనపుకలెక్టర్ వెంట జనగామ కమిషనర్ రజిత, డిఈ, నెల్లుట్ల సర్పంచ్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నా

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో 20 లక్షాలతో నూతన గ్రామా పంచాయితీ భావన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అతి త్వరలో ప్రతి ఒక్కరికి దళిత బంధు అందించి.. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కసుమలత-రజినీకర్, జడ్పీటీసీ కక్కేర్ల రాధికరాజు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి,ఏఎంసీ చైర్మన్ బొల్లబోయిన రాదా-రవి,పాక్స్ వైస్ ఛైర్మన్ రాజ స్వామి, బిఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, స్థానిక సర్పంచ్ సావురే కమల-రాజేశ్వరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు,రాయరాకుల రవీందర్, నీరుకుళ్ల సర్పంచ్ అర్షం బలరాం,వేముల నవీన్, వంశీ, గణేష్ పాల్గొన్నారు.

మద్దిరాల నారాయణకు డాక్టరేట్



నవతెలంగాణ-వరంగల్

సేవాభారతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 ఏళ్లుగా చేస్తున్న సాహిత్య, సామాజిక సేవలను గుర్తించి సామాజిక సేవకులు వరంగల్ కాశిబుగ్గ కు చెందిన మద్దిరాల నారాయణకు ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్శిటీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వారి డాక్టరేట్‌ను జనవరి 28న అందుకోనున్నారు. ఆసియా వేదిక్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ వారి డాక్టరేట్ అవార్డును ఆసియా వేదిక్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమిళనాడులోని హెూసూరులో గౌరవ డాక్టరేట్ మద్దిరాల నారాయణకు ఇవ్వనున్నట్లు యూనివర్సిటీ కో ఆర్డినేటర్ స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ చైర్మన్‌లయన్ డాక్టర్ అకుల రమేష్ మంగళవారం తెలిపారు. డాక్టరేట్‌కు సంబంధించిన కన్ఫర్మేషన్ లేటర్‌ను నారాయణకు పంపించడం జరిగిందని వివిధ సాహిత్య, సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తను చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌కు సిఫార్సు చేయడం జరిగిందన్నారు. నారాయణకు డాక్టరేట్ రావడంపట్ల చిన్ననాటి స్నేహితులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దేవు సాంబయ్య తల్లి లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. బుధవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి ఆమె భౌతికకాయనికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేవు సాంబయ్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారివెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్, మాజీ సర్పంచ్ లు గుర్రం రవీందర్, తోట కుమారస్వామి, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ మామిడి అశోక్ పాల్గొన్నారు.

ఏకశిల హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంక్రాంతి అనగా నూతన కాంతి, విద్యార్థులలో నూతనోత్సవాలు నింపడానికి, తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి తెలుగుంటి పండుగ అయిన రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కెయుసి రోడ్, హన్మకొండ నందు గల ఏకశిల హై స్కూల్ లో సంక్రాంతి వేడుకలను కన్నుల పండుగ గా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో చక్కగా ముస్తాబై రావడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో రంగు రంగుల ముగ్గులు వేసి, వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టి, రేగు పండ్లు, నవధాన్యాలు, బంతిపూలు, చెరకు గడలతో అలంకరించారు. గాలి పటాలు ఎగురవేసి, పలహారాలు పంచడం జరిగింది. పాఠశాల ఆవరణం అంతా సంక్రాంతి సంబరాలతో కళ కళలాడింది. పిల్లలందరూ ఆటా పాటలతో కోలహలం చేశారు. చిన్నారి హరిదాసుల సందడి, భోగి పండ్లు పోయడం ప్రధాన ఆకర్షణ గా నిలిచాయి. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ శ్రీ గౌరు తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ, నూతన సంవత్సరం మొట్ట మొదట జరుపుకునే పండుగ సంక్రాంతి అని, తర తరాల నుండి వారసత్వంగా వస్తున్న సాంప్రదాయ పర్వదినాలను సంతోషంగా జరుపుకోవాలని, జన జీవనంలో భాగమైన పండుగలను పరిరక్షించుకోవాలని, విద్యార్థులకు సూచించారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో నూతన కాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ శ్రీ బేతి కొండల్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి బేతి శైలజా రెడ్డి గారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నీల సుష్మా రెడ్డి గారు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, వేణుగోపాల్, స్వప్న, స్వాతి, కల్పన, నిర్మల, సుమలత మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్య సోసైటీలకు రూ.10 లక్షల రుణాలివ్వాలి



నవతెలంగాణ-వేలేరు

ప్రతీ మత్స్య సోసైటికి రూ.10 లక్షల ఉచిత రుణాలు ఇవ్వాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల కేంద్రం వేలేరులోతెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం (టిఎంకెఎంకెఎస్) మండల విస్తృత సమావేశం మండల కార్యదర్శి గుండు సాంబరాజు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా టిఎంకెఎంకెఎస్ జిల్లా సదస్సు కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన మండల విస్తత సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం-అభివద్ధికై 2023 సంవత్సరం బడ్జెట్లో 5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి, ప్రతీ మత్స్య సోసైటికి 10 లక్షల రూపాయలు ఉచిత రుణాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈనెల 30న ఉదయం 11 గంటలకు హనుమకొండ లోని ఆర్ట్స్,సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో మత్స్యకారు సొసైటీ అధ్యక్షులు ఇట్టబోయిన సంపత్, మండల నాయకులు, దండ వేణి కుమారస్వామి, రేగుల నాగరాజు, యాటపోతు సంపత్, ముప్పారపు సాంబరాజు, ఇట్టబోయిన భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు .

జెడ్పీటీసీ నిధులతో నూతన బోరు

నవతెలంగాణ-ఐనవోలు

బుధవారం గర్మిళ్లపల్లి గ్రామ స్మశానవాటికలో మండలం జడ్పీటీసీ నిధులతో బోర్ వేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, స్థానిక సర్పంచ్ గండి మల్లికాంబ రమేష్, ఎంపీటీసీ బీరం. మౌనిక దేవేందర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వేలేరు

ఎర్రబెల్లి నుండి హవల్దార్ పల్లె వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను సర్పంచ్ గూడ కవిత రాజ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ సీడీఎఫ్ నిధులు సూమారు రూ.46 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో గ్రామంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో, తండాలో సీసీ రోడ్లుపూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లం సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్పలసతీష్, డీఈ సాంబశివరెడ్డి, ఏఈ సంతోష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగిరి స్వామి ఆలయంలో ఇరుముడి ధారణ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరిస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వాములకు ఇరుముడి ధారణ కార్యక్రమం నిర్వహించారు. శాయంపేటకు చెందిన కందగట్ల రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వా ములు 41 రోజులు మండల దీక్ష ముగించగా, పరకాల పట్టణంలోని అయ్యప్ప సన్నిధానం గురు స్వాములు బాపూరావు, దేశపతి అయ్యప్ప స్వాములకు ఇరు ముడి ధారణ చేశారు. ఆలయం నుండి అయ్యప్ప నామ సంకీర్తన చేస్తూ శబరి మల యాత్రకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కుమార స్వామి, కుమార్, భాషని మల్లికార్జున్, మోత్కూరు శివ, మురళి, బాలకష్ణ, రవీం ద్రాచారి, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : బీజేపీ



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో బిజెపిఆధ్వర్యంలో బుధవారం రైతుదీక్షను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరు బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మొలు గురి బిక్షపతి మాట్లాడుతూ గత సంవత్సరం నడికూ డ, పరకాల మండలాలకు చెందిన రైతులు అకాల వడగండ్ల వానతో తీవ్ర పంట నష్టం చెంది ఉంటే టిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యే పంట దెబ్బతిన్న పరిస్థితిని సమీక్షించి తక్షణ సహాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకుకూడా సరైన న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు మిర్చి పంట నష్టపోయిన వారికి ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున, మొక్కజొన్న పంట నష్టపోయిన వారికి ఎకరాకు 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు వెళ్లి రైతుల కష్టాలను చూసి మూడులక్షలు చొప్పున చెక్కులు ఇవ్వడం జరిగిందని తన సొంత రాష్ట్రంలో రైతులకు పట్టించుకోవడం లేదని అన్నారు.

పరకాల ఎమ్మెల్యే మొసలి కన్నీరు కార్చి రైతులకు న్యాయం చేస్తానని ఇప్పటివరకు న్యాయం చేయలేదని ఇప్పటినుండి రైతుల పక్షాన బిజెపి పార్టీ పోరాడి రైతులకు న్యాయం చేసేదాకా వదిలేది లేదని తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ మాట్లాడుతూ తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందని సీఎం ప్రధానిని కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఇంత దురాహంకారం పనికిరాదని వచ్చే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని తెలిపారు. డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అని రైతును కాపాడలేని ప్రభుత్వం ఎందుకని అన్నారు. ప్రతిఒక్కరికి ఒకదినం ఉన్నట్టు తెలంగాణ ప్రభుత్వానికి రైతులు ఒక దినాన్ని పెట్టాలని తెలిపారు. దేశానికి ఒక సైనికుడు ఎంత ముఖ్యమో దేశంలోపల రైతన్న అంత ముఖ్యుడని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పెసరు విజయచంద్ర రెడ్డి మాట్లాడుతూపక్క నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో వెళ్లి వారికి వాగ్దానాలు ఇచ్చి నెరవేర్చి తన సొంత నియోజకవర్గంలో ఏ పని చేయని దద్దమ్మ మన ఎమ్మెల్యే అని అన్నారు. బిజెపి ఒకరోజు నిరసన కార్యక్రమానికి అనుమతికోరగా అనుమతి ఇవ్వకుండా చేయడం విడ్డరమని రాబోయే ఎన్నికలలో పరకాలలో బీజేపీ గెలుస్తుందని అప్పుడు టిఆర్ఎస్ నాయకుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి, డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, సత్యనారాయణరావు, కాచం గురు ప్రసాద్, ఎర్రంరామన్న, ఆర్పి జయంతి లాల్ ,దేవునూరి మేఘనాథ్, మార్త బిక్షపతి, పుట్ట రవీందర్, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, గురజాల శ్రీరామ్ రెడ్డి, సంఘ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించాలి : సీపీఎం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని సర్వే నెంబర్ 632/1, 633 లోని ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం పరకాల ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపెద్దకోడపాక రెవెన్యూ పరిధిలో కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతూ అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అధికార పార్టీ నాయకులే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి సర్వే నెంబర్ 632/1,633 లలో భూములకు హద్దులు నిర్ణయించి, ఆభూములను నిరుపేదలకు ఇళ్ల స్థలాల కు కేటాయించాలని, డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించిన ట్లు తెలిపా రు.

ఈ కార్యక్రమంలో తె లంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జిల్లా నాయకులు దొగ్గల తిరుపతి, మండల నాయకులు మంద సురేష్, తెలంగాణ సాహితి జిల్లా కన్వీనర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరామర్శ



నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాట్రాపల్లి గ్రామఉపసర్పంచ్ జల్లి క రజిత అమ్మమ్మ బట్టమేకల ఎల్లమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బుధవారం పరామ ర్శించారు. మృతురాలి కుమారులైన బట్టమేకల కొముర య్య, బట్టమేకల రవిలను ఓదార్చి సానుభూతి తెలిప్షారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూలుగుసాగర్ రెడ్డి, జెడ్పిటిసి గూడసుద ర్శన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కట్ల పోశాలు,నాయకులు కర్ర రాజిరెడ్డి,ఐలయ్య మేకల దూడయ్య,రమేష్,రవి,ఎల్లయ్యలు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో...

గ్రామానికి చెందిన నసుమాస మంజుల ఇటీవల మతి చెందగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి స్వగహానికి వెళ్లి మృతురాలి భర్త రాజు ఇద్దరు ఆడపిల్లలు రుచిత, అక్షితలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

అనంతరం మంజుల కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాసం రజిత సాంబయ్య, ఎంపీపీ కళావతినరహరి, వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య,నాయకులు దొనికెల మల్లయ్య, నసుమస హరిబాబు,కొండా నరేష్,దడిగేల హరిబాబు, సిరబోయిన కట్టయ్య,నసుమస యాకయ్య తదితరులు మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మల్లికుదుర్ల విద్యార్థిని శ్వేత



నవతెలంగాణ-వేలేరు

ఈ నెల 11 ,12 ,13 న నిర్మల్లో జరిగే 9 వ సీనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జెడ్పిహెచెస్ మల్లికుదుర్ల విద్యార్థిని కే.శ్వేత ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ ఎం దుర్గాభవాని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని కే శ్వేతను, అందుకు కషి చేసిన పీఈటీ ఆలూరి సుమలతను సర్పంచ్ రాజి రెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. సర్పంచ్ పోటీలో పాల్గొనే విద్యార్థిని ఖర్చుల నిమ్మిత్తం ఆర్థిక సహా యం చేసారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఫిబ్రవరి 23,24,25, 26 తేదీలలో హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షుడు, ఫార్వర్డ్ బ్లాక్ గ్రేటర్ వరంగల్ ఇంచార్జ్ హకిమ్ నవీద్ పిలుపునిచ్చారు. వరంగల్ తూర్పులో బుధవారం జాతీయ మహాసభల కరపత్రాన్ని హకీం నవీద్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజలకే సర్వాధికారాలు అనే నినాదంతో ఆవిర్భవించిన ఫార్వర్డ్ బ్లాక్ నాటి స్వాతంత్ర ఉద్యమం నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు కీలక పాత్ర పోషించిందన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు అనుగుణంగా సోషలిస్టు విధానాలతో లౌకికత్వాన్ని పెంపొందించేందుకు కుల మత వర్గ రహిత సమాజం కోసం ఫార్వర్డ్ బ్లాక్ పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు జన్ను విశాల్, వినయ్, ప్రసాద్, అహ్మద్, సమీర్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గొర్రెలు మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దండేపల్లి గ్రామంలో మాదం బిక్షపతి చెందిన 65 గొర్రెలను రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మతి చెందాయి. సంఘటన స్థలాన్ని రైల్వే పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

వికలాంగుడికి వీల్ చైర్ అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-నడికూడ

పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు అయిన పసుల రామక్రిష్ణ కి గ్రామ పంచాయతీ నందు వీలు చైర్‌ని అందచేసిన గ్రామ సర్పంచ్ బొట్ల సంధ్య రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకి రూ.3016లు పెన్షన్‌ని సీఎం కెసిఆర్ ఇస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెజ్జంకి రఘునాచారి, వార్డ్ సభ్యులు లడే లచ్చుమ్మరవి, బొట్ల మొగిలి, బందెల అరుణ రాములు, బందెల రమస్వామి, పొనగంటి సుకన్యశంకర్, పంచాయతీ కార్యదర్శికరుణా, కారోబార్ స్వామిపాల్గొన్నారు.



బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామంలోని 6 నుండి 18 సంవత్సరాలలోపు వయస్సు గల బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరు బడిలోనే ఉండాలని నాగయ్యపల్లి గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.బిక్షపతి అన్నారు. బుధవారం మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో సహఉద్యాయులు భాను ప్రసాద్, సిఆర్పి రాజేందర్, స్కూల్ చైర్మన్ సుదర్శన్ లతో కలిసి గ్రామంలో ఇంటింటికి సర్వే చేపట్టి పిల్లల వివరాలను సేకరించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి విద్య యొక్క ప్రగతిని తెలిపి ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా బడికి పంపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

జాతీయ మహాసభకు హాజరైన జిల్లా నేతలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

బెంగళూరు రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ మహాసభకు బుధవారం వరంగల్ జిల్లాకు చెందిన నేతలు హాజరయ్యారు. మహాసభకు హాజరైన వారిలో ఎంఎస్పి వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్స్ కట్ల రాజశేఖర్, జన్ను మధుకర్, గీసుగొండ మండల ఇంచార్జ్ అశోక్ నాయకులు బొట్ల శ్రీకాంత్, ఇనుముల పూర్ణయ్య, నవీన్, ప్రశాంత్, నితిన్, కోమల నీలక్క, లత, రమ, రాణి, స్రవంతి, తదితరులు ఉన్నారు.

లారీ అసోసియేషన్ దౌర్జన్యాలు ఆపాలి




నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ చేస్తున్న దౌర్జన్యాలు నిలిపివేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి అన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బుధవారం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపారులు వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో నిరసన వ్య క్తం చేశారు. ఈసందర్భంగా చాంబర్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్స్పోర్ట్ అండ్ ఇంపోర్ట్ సెక్షన్ సభ్యుడు ఎనబోతుల రామన్నకు సంబంధించిన మొక్కజొన్నలను లారీలో లోడ్ చేస్తుంటే లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు దౌర్జన్యంగా ఆపిలారీ కాగితాలను తీసుకెళ్లడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. ఇట్టి విషయాన్ని రామన్న చాంబర్ దష్టికి తీసుకు వచ్చిన వెంటనే తాము లారీ అసోసియేషన్ పై ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. లారీ అసోసియేషన్ చేస్తున్న దౌర్జన్యాలపై గతంలోనే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దష్టికి తీసుకెళ్లగా వారి ఆదేశాల మేరకు ఆర్టిఏవారు లారీ ఓనర్స్ ఛాంబర్ ప్రతినిధులతో సమావేశ ఏర్పాటుకు ప్రయత్నించగా లారీ ఓనర్స్ రాలేదన్నారు. కాగా వ్యాపారులు క్రయ విక్రయాలు నిలిపివేసి నిరసన వ్యక్తం చేయడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్, పోలీస్అధికారులు ఛాంబర్ఆఫ్‌కామర్స్ ప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో క్రయవిక్రయాలు యధావిధిగా కొనసాగించారు. నిరసన కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి వేద ప్రకాష్, ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి సంపత్, కార్యవర్గ సభ్యులు హరినాథ్, సుమన్, సంపత్, శ్రీనివాస్ ప్రతినిధులు సత్యనారాయణ, ప్రభాకర్, యుగేందర్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం కోసం సన్నాహక ఏర్పాట్లు

పర్వతగిరి : బీఆర్ఎస్ఆవిర్భావ సభ విజయవంతం కోసం ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సందర్భంగా మధిర నియోజకవర్గంలోని వివి ధ మండలాల్లో ఇన్చార్జులు గా వరంగల్ జిల్లా పర్వతగిరి మండ లానికి చెందిన ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, మండల యువజన అధ్యక్షు లు గూడ నరేందర్ వర్మ మం డల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల మధు తదితరులు పాల్గొని ప్రచారం చేస్తున్నట్లు వారు తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని సుద్దరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ముందస్తుగా రంగోలి కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు, డ్రాయింగ్ పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పోటీలలో గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.



కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రతిఘటిద్దాం

ప్రజల మధ్య విద్వేషాలతో రాజకీయ లబ్ది - ప్రజలను చైతన్యం చేసే బాధ్యత కమ్యూనిస్టుల పై ఉంది - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్

నవతెలంగాణ-జనగామ

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ పిలుపు నిచ్చారు. బుధవారం జనగామ పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సిపియం జనగామ జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోట్ల శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతుల సమస్యలను గాలి కొదిలేసి ప్రజల మధ్య విద్వేషాలను, మత, కుల ఘర్షణలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందుతుందని విమర్శించారు.రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలనే ఎత్తుగడతో ముందుకు సాగుతున్న తీరును వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ పాగా వేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నదన్నారు.దీనిని ప్రజాస్వామిక వాదులందరూ తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ప్రజలందరికీ మేలు జరిగే సమసమాజం రావాలని కమ్యూనిస్టులు పోరాడుతుంటే... బీజేపీ మాత్రం ప్రజలను కుల, మత విభేదాలతో దేశాన్ని చీల్చి తిరోగమనం వైపు నడిపే చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేయడం కోసం పనిచేస్తున్న తీరును తప్పుబట్టారు. గతంలోనే భారత రాజ్యాంగం చెత్త అని గోల్వాల్కర్ అనగా, మనుస్మృతి ఉండగా రాజ్యాంగం గురించి చర్చే అవసరం లేదని జన సంఘ్ పరివార్ చెప్పిన విషయాలను ప్రస్తావించారు. ఇప్పుడు వారే రాజ్యాంగంపై కపట ప్రేమను చూపుతున్నారని విమర్శించారు. రోజువారీగా ప్రజలు చేసే ప్రతిపనిలోనూ, రాజకీయాల్లోనూ బీజేపీ తన విద్వేషాలతో కూడిన భావజాలాన్ని ఎక్కిస్తున్న తీరును విమర్శించారు. చివరకు చిన్నపిల్లల మెదళ్లలోనూ విషభావజాలాన్ని ఎక్కిస్తున్న తీరుపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై నేరుగా కాకుండా ఒక్కో వ్యవస్థను నిర్వీర్యం చేసుకుంటూ మోడీ సర్కారు ముందుకెళ్తున్నదని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను మోడీ సర్కారు హరిస్తున్నదని చెప్పారు. దేశంలో లౌకిక విలువలు, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయం, ఫెడరల్ వ్యవస్థలపై దాడి తీవ్రమైందనీ, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. బిజెపిని కట్టడి చేయకపోతే దేశంలో ప్రశ్నించే గళాలను మరింత అణచివేసే అవకాశముంటుందని హెచ్చరించారు. ప్రజలకు చైతన్యం కల్పించాల్సిన బాధ్యత అందరికంటే ఎక్కువగా కమ్యూనిస్టులపైనే ఉందని నొక్కి చెప్పారు. దేశాన్ని రక్షించుకునేందుకు బీజేపీని పాతరేయాలన్నారు. దేశంలో ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేయాల్సిన అవసర ముందనీ, ఆ దిశగా కేరళ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోత్కనూరి ఉపేందర్, జోగు ప్రకాష్, పొదల నాగరాజు, సుంచు విజేందర్, చిట్యాల సోమయ్య, భూక్యా చందు నాయక్, కోడెపాక యాకయ్య, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, బొడ్డు కర్ణాకర్, సాదం రమేష్, ఆఫీసు కార్యదర్శి బిట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు





నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్లలో ప్రభుత్వ పాఠశాలలో బుధవారం అడిషన్ కలెక్టర్ ప్రఫుల్ దేశయ్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాటు, పాఠశాల పరిశుభ్రత, మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి చూసి సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్ రెడ్డిని అభినందించారు. ఈ తనిఖీలో మండల స్పెషల్ ఆఫీసర్ లత, ఎంపిడిఓ మల్లికార్జున్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కార్యదర్శి వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

పేదలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-జనగామ

చిరు వ్యాపారాల ద్వారా పేదలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. కోవిడ్-19 సేవాసమితి జనగామ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాసుగుణాకర్ రాజు కుమారుడు అర్జున వంశీ పుట్టిన రోజు సందర్భంగా కోవిడ్-19 సేవా సమితి ద్వారా పేదలకు 100 తోపుడు బండ్లను ఎమ్మెల్యే బుధవారం జనగామ జిల్లా కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోవిడ్ సమయంలో సేవా సంస్థ చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు నాగరాజు, కుటుంబసభ్యులు చిరంజీవి, అబ్బాస్, కౌశిక్ కుమార్ పాషా పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పై ప్రకటన చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

ఆర్టికల్ 13 ప్రకారం యుపిఎ గవర్నమెంట్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు గురించి సీఎం కేసిఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు భూముల గిరిజన, గిరిజనేతరలకు హక్కుపత్రాల పై స్పష్టంగా ప్రకటన చేయాలని, ఏక కాలంలో రుణమాఫీ చేయాలని అన్నారు. బయ్యారం చెరువుకి సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఏమయ్యాయని, బయ్యారం చెరువు కాల్వలకు మరమ్మత్తులు గురించి, తులారం ప్రాజెక్టు అభివృద్ధి ఏమయిందని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాల పై ఇల్లందు ఎమ్మెల్యే సీఎం కేసిఆర్‌తో స్పష్టంగా ప్రకటన చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి గణేష్, నాయకులు గుగులోత్ రామకోటి, వెంకన్న, కోడి వీరన్నా, కోడి పెద్ద వీరన్న, రామగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-పాలకుర్తి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో అర్ధగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థుల వద్దకు స్థానిక పోలీసులు చేరుకుని విద్యార్థులను శాంతింప చేసి రాస్తారోకోని విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 2500 కోట్ల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలు స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదివే విద్యార్థుల సంఖ్య తెలంగాణలో ఎక్కువగా ఉన్నారని అన్నారు. రీఎంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం వల్ల డ్రాప్ అవుట్స్ ఎక్కువగా పెరిగిందన్నారు. సంక్షేమ హాస్టల్‌లో పరిస్థితి పూర్తిగా దినస్థితిలోకి వచ్చిందన్నారు. కనీసం దుప్పట్లు లేక చలిలో వణుకుతూ హాస్టల్‌లో ఉండలేక విద్యార్థులు ఖాళీలు చేసి ఇంటికి పోతున్న పరిస్థితిలు ఉన్నాయని అన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ సంక్షేమ హాస్టల్లో కనీస వసతులు కల్పించే అంతవరకు విద్యార్థుల పక్షాన ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. విద్యార్థుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న సవతి తల్లి ప్రేమను వీడాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోతు తరుణ్, దుంపల విగ్నేష్, గడ్డం పవన్, పేడిక రాకేష్, దిగోజు రాజు, ఎడవెల్లి విన్ను విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ విక్రమ్

ఆదివాసీ హక్కులను సాధించడమే కామ్రేడ్ విక్రమ్‌కు నిజమైన నివాళి - జగన్‌నాయకుల గూడెంలో స్మారక స్థూపం ఆవిష్కరణ





నవతెలంగాణ-గూడూరు

ఆదివాసీ ముద్దుబిడ్డ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమనేత కామ్రేడ్ విక్రమ్, ఆదివాసుల హక్కుల సాధించడమే కామ్రేడ్ విక్రమ్ అర్పించే నివాళి అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు కామ్రేడ్ చలపతిరావు అన్నారు. కామ్రేడ్ విక్రమ్ ఇటీవల మరణించగా అతని స్మారకస్తూపాన్ని మండలంలోని స్వగ్రామమైన జగన్నాయకుల గూడెంలో ఆవిష్కరించారు. అనంతరం గూడూరు మండల కేంద్రంలో భారీ ర్యాలీ తీసి సంతాప బహిరంగసభను ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్‌లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ సభ్యులు కామ్రేడ్ పుల్లన్న అధ్యక్షతన సంతాప బహిరంగ సభ నిర్వహించారు. ఈ సంతాప బహిరంగ సభలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కామ్రేడ్ చలపతిరావు మాట్లాడుతూ గోదావరి లోయలో విప్లవకారుల నాయకత్వం లక్షలాది ఎకరాల పోడు భూములను ఆదివాసి ఆదివాసి యేతర పేద ప్రజలకు పంచి పెట్టడం జరిగిందని,ఈ క్రమంలో అనేకమంది తమ విలువైనటువంటి ప్రాణాలని అర్పించడం జరిగిందని తెలిపారు. గోదావరి ప్రాంతంలో ఆదివాసీ ఆదివాసే తర ప్రజలలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీతలలో నాలుకలాగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఆదివాసీలకు ప్రధాన జీవనాధారమైన పోడు భూములను కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి సంస్థలకు కట్టబెట్టడానికి తీవ్రమైనటువంటి ప్రయత్నాలను కొనసాగిస్తుందని, ఈ ప్రయత్నాలను వ్యతిరేకించడంలో ప్రజలందరినీ సమీకరించడంలో కామ్రేడ్ విక్రమ్ అగ్రభాగాన నిలిచాడని, ఆదివాసీలకు మనోధైర్యాన్ని కల్పించడంలో కీలకపాత్ర పోషించాడని ఆదివాసి భూములను కాపాడటంలో ఫారెస్టు దోపిడీ దౌర్జన్యాలను వ్యతిరేకించడంలో విక్రమ్ పాత్ర అమోఘమని కొనియాడారు.కామ్రేడ్‌విక్రమ్ చిన్నతనం నుండే విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై ఆదివాసీల పట్ల జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలను చూసి ప్రజలను తిరుగుబాటుకు సిద్ధం చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడని, ఈ క్రమంలో తనపై అనేక రకాల తప్పుడు కేసులు బనాయించడంతో జైలు జీవితాన్ని కూడా గడిపాడని తెలిపారు. పేదప్రజల విముక్తికి ప్రజా యుద్ధ పంథా సరైన మార్గం అని నమ్మి ప్రజలను అటువైపు నడిపించడానికి 8 సంవత్సరాలు అజ్ఞాత జీవితాన్ని కొనసాగించాడని పేర్కొన్నారు. కామ్రేడ్ విక్రం ఆశయాలను కొనసాగించడమే తనకనిపించి నిజమైన నివాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమంగా జి సక్రు, హెచ్‌లింగ్య, ఆలకుంట్ల సాయిలు ఎస్కే బాబు, వెంకటనారాయణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు మండల సహాయ కార్యదర్శి పడిగే శ్రీను, మండల నాయకులు ఉపేందర్, జగతి రెడ్డి, జనార్ధన్, శ్రీను, వర్రె వెంకన్న, సమ్మన్న, పిఓడబ్ల్యు జిల్లానాయకురాలు కవిత, సోమక్క, రజిత, పద్మ, పివైయల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామపాపన్న సిహెచ్ గణేష్, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు ఊడుగుల లింగన్న, చిర్ర యాకయ్య, బయ్యారం మాజీజెడ్పిటిసి పూనేం బిక్షం, రామచంద్రు, మురళి, తోకల వెంకన్న, జీవన్, వల్లపు సాంబరాజు, తాజ్ పాషా, దబ్బా వెంకటనర్సు, అమరుడు విక్రమ్ భార్య లక్ష్మి, పెద్ద కుమారుడు భరత్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తొట్టి హరీష్, దేవేందర్ పాల్గొన్నారు.సభలో అరుణోదయ మహబూబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుక్కమూడి యాకయ్య, చిట్టిమల్ల అశోక్ పాడిన పాటలు సబికులను కంటతడి పెట్టించాయి.


సైబర్ నేరాలు, బాల్యవివాహాలను అరికట్టండి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఇనుగుర్తి మండలంలో కోమటిపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లా కళాజాత బృందం చేత క్షుద్రపూజలు,సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై గ్రామ ప్రజలకు మంగళవారం రాత్రి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై తిరుపతి హాజరై మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే యువత ముందడుగు వేయాలని అన్నారు.అలాగే క్షుద్ర పూజలు,చేతబడి వంటివిలేవని, అలాంటివి చేసేవారు, వారి మానసిక ఆనందం కోసం అలా ప్రవర్తిస్తుంటారని అన్నారు.అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య, పోలీస్ కళాజాత బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సెలవు దినంగా ప్రకటించాలని వినతి



నవతెలంగాణ-బయ్యారం

సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన నాయకుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసిల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్, జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మానుకోటకు విచేస్తున్న సందర్భంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, గిరిజన బంధు మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరంజీవి నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ఓటమే రేపటి గెలుపుకు నాంది : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నేటి ఓటమే రేపటికి గెలుపుకు నాంది కావాలని తొలి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో రాజన్న యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోనీ క్రీడాకారుల నైపుణ్యత వెలికి తీయడానికి ఈ క్రీడలు ఏర్పాటు చేశామని అన్నారు. క్రీడాకారుల మధ్య ఆరోగ్యవంతమైన పోటీ ఉండాలే తప్ప విద్వేషపూరితమైన పోటీ ఉండొద్దని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసి, గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాల్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజుఅధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులతో కంటి వెలుగు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణా రాష్ట్రం, దేశానికే మార్గదర్శకం, ఆదర్శంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి పై సీఎం కేసీఆర్ వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో 1500 కంటి వెలుగు టీంలు సిద్ధపరిచినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, పార్టీ శ్రేణులు రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, చిల్పూర్ దేవస్థాన ఛైర్మన్, నియోజక వర్గ కో ఆర్డినేటర్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రవి, ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, రాజన్న యువసేన వ్యవస్థాపకులు, కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, సర్పంచ్ కొంగరిరవి, ఎంపిటిసి మునిపల్లి సుధాకర్, రవీందర్, ఎల్లమ్మబలయ్య, మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, సోషల్ మీడియా ఇంచార్జీ రంగు రమేష్, ఉప సర్పంచ్ బబ్బుల వంశీ, ఏఎంసి డైరెక్టర్లు రంగు హరీష్, రాజన్ బాబు, వెంకటస్వామి, గ్రామ శాఖా అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి, మారేపల్లి ప్రసాద్, ఆకారపు అశోక్, యూత్ అధ్యక్షుడు వేముల రవి, వినయ్, సతీష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతులు



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని నారాయణపురం రెవిన్యూ క్యాంపు తండా జీపి పరిధి రాంసింగ్ తండాకు చెందిన 14 మంది రైతులు 25 ఎకరాలకు ఎంజాయ్మెంట్ సర్వే చేసి పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని వాటర్ ట్యాంక్ ఎక్కి రైతులు నిరసన తెలిపారు. ధరావత్ శీను, ధరావత్ బీమా, ధరావత్ రమేష్, దేవా, గుగులోత్ శీను, గూగులోతు రాంసింగ్, భానోత్ వీరన్న, చక్రు, గూగులోతు రవి, బాలచందర్ వాటర్ ట్యాంక్ ఎక్కి రైతులు తమ యొక్క నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. పోలీసులు వచ్చి రైతులకు తమ యొక్క భూములను సర్వే చేపించి పట్టా చేయిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీను

నవతెలంగాణ-బయ్యారం

పోడు సాగుదారులందరికి పట్టాలు ఇచ్చిన తరువాతే సిఎమ్ కేసిఆర్ మానుకోటలో అడుగు పెట్టాలని సిపిఐ మండలకార్యదర్శి సారిక శ్రీను అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోడు రైతులందరికీ పట్టాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా పోడు రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన కళ్ళు తెరిచి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహబుబాబాద్‌కు వస్తున్న సందర్భంగా పోడు రైతులకు పట్టాలు ఇచ్చిన తరువాతనే మానుకోటలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల పోడు రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.ధరణి పోర్టల్‌ను ఓపెన్ చేసి ధరణిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ విభజన హామీ ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయం



నవతెలంగాణ-తొర్రూరు

పేద విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గజ్జల రమేష్ అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల బాలికలకు మధ్యాహ్న భోజనాన్ని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పంజా కల్పన ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థులు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు కావడం వల్ల ఉదయం 8.30 గంటలకు నిర్వహించే స్టడీ అవర్స్‌కి రావడం వల్ల ఇంటిదగ్గర నుండి లంచ్ బాక్స్ తెచ్చుకోక అర్ధాకలితో చదువును అర్జించలేరని గ్రహించిన మంత్రి దయాకర్ రావు కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించి అన్నదాతగా నిలిచారని అన్నారు. దయాకర్ రావుకు పేద విద్యార్థులు రుణపడి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, కుమారస్వామి, సువర్ణ, నర్సయ్య,రాం బ్రహ్మచారి, అన్నపూర్ణ, ఉప్పలయ్య, మల్లయ్య, అనిత, రాజేష్, అలీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యాలయ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ఉమ్మడి జిల్లాల రైతుబంధు అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ములుగు భూపాలపల్లి ఉమ్మడి జిల్లాల రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య మండలంలోని మండల ప్రజా కార్యాలయం,మండల విద్యావనరుల కేంద్రం, భవనాలను రైతు వేదిక సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం రైతు వేదికను తనిఖీ చేసి అధికారులు అందుబాటులో ఉండాలని, రైతు వేదిక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏఈఓ కు సూచించారు. అనంతరం నిర్మాణం అవుతున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం సందర్శించి నిర్మాణ వివరాలు కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకుని నిర్మాణం ఈనెల చివరికల్లా పూర్తి అవ్వాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే మండల విద్యా వనరుల కేంద్రంను సందర్శించి మండలంలో మండల పరిషత్ అధికారులు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ, తడకల మధుకర్, మండల కోఆప్షన్ సభ్యుడు అప్సరపాషా, తదితరులు పాల్గొన్నారు.



పల్లెప్రగతిపై గ్రామసభ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని మరియాపురం గ్రామపంచాయతీ ఆవరణలోలో పల్లె ప్రగతి పై సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ బిరెడ్డి.జార్జిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, పారిశుద్ధ్యం, గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి చర్చించి పరిష్కరించారు. ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అన్ని హంగులతో రూపుదిద్దుకుంటున్న గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీ దిశగా తీసుకుపోవడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఇందులో గ్రామ ఉప సర్పంచ్ చాట్ల జోసెఫ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం రాధిక, కారోబార్ నవీన్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హక్కు పత్రాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గౌరారం, బాలాజీపేట పంచాయతీలకు సంబంధించిన తులారం ప్రాజెక్టు క్రింద సాగు చేసుకుంటున్న రైతులు కలిసి సర్వే నెంబర్ 12 లో గల భూములకు సంబంధించిన డాక్యుమెంట్స్ వారికి చూపెట్టి అటవి హక్కు పత్రాలు గిరిజనులకు, గిరిజనేతరులకు ఇవ్వాలని బుధవారం రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి రాథోడ్ సత్యవతి, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే హరిప్రియకు ఆ గ్రామాల రైతులు కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్య గురించి ముఖ్యమంత్రి కేసీఆర్, కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ఛైర్మన్ గంగుల సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి, ఉప సర్పంచ్ తంగళ్ళపల్లి వీరభద్రం, గౌరారం దళిత బంధు గ్రామ అధ్యక్షులు దేవి వెంకన్న, ఎఫ్ఆర్సి కమిటీ ఛైర్మన్ బొర్రా శ్రీను, విద్యా కమిటీ ఛైర్మన్ ఉపేందర్, నాయకులు వెంకటయ్య, నరసింహారావు, సాంబయ్య, శ్రీను, రైతులు కందుకూరు వెంకటాద్రి, ఎడమ మల్లేష్, బోళ్ళ నరేందర్, దేవి అశోక్, గడ్డి రవి, బిక్షం, పూల రామకష్ణ, వాంకుడోత్ లక్ష్మణ్, నూనె జగదీష్, దేవి రాము, గుడిశాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



దుగ్యాల సేవలు చిరస్మరణీయం

రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు కిషోర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

ఎమ్మెల్యేగా దుగ్యాల అందించిన సేవలు చిరస్మరణీయమని రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు రామ సహాయం కిషోర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. డీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కిషోర్‌రెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో 2004లో నాటి చెన్నూరు (ప్రస్తుతం పాలకుర్తి) ఎమ్మెల్యేగా సేవలందించారని గుర్తు చేశారు.నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి సహకారంతో ఆయన నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం,సాగు నీటి ప్రాజెక్టులను మంజూరు చేయించడంతో పాటు రూ. 1,100 కోట్ల విలువైన అభివద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.తొర్రూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో, ఆదర్శ పాఠశాల మంజూరీలో, మౌలిక సౌకర్యాల కల్పనలో దుగ్యాల చేసిన కృషి ఎనలేనిదన్నారు. దుగ్యాల మానవ విలువలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజల కోసం,రైతుల కోసం ఆయన ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. దుగ్యాల వంటి మహానేత వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. దుగ్యాల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, దుగ్యాల అభిమానులు మిట్టకోల లక్ష్మణ్, దశరథం, నరేష్, వెలికట్ట వార్డు సభ్యుడు రాజు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటపై గడ్డి మందు పిచికారి చేసిన దుండగులను శిక్షించాలి

సీపీఎం పార్టీ మండల కన్వీనర్ కావేరి సుధాకర్

నవతెలంగాణ-కన్నాయిగూడెం

కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన ఆసరెల్లి పురుషోత్తం అనే రైతుకు చెందిన ఎకరన్నర మిర్చి పంటపై గుర్తుతెలియని వ్యక్తులు నిషేధిత గడ్డి మందు చల్లి మిర్చి పంటను నష్టపరిచారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆసరెల్లి పురుషోత్తం మిరప పంటను పరిశీలించారు. రైతుకు నష్టం కలిగించిన దుండగులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కావిరి సుధాకర్ మాట్లాడుతూ ఈగడ్డి మందు ప్రభుత్వం నిషేధిత జాబితాలో ఉన్నదని, ఫర్టిలైజర్స్ యజమానులు ఈ గడ్డి మందులు అమ్ముతున్నారని అన్నారు. మండలంలో అగ్రికల్చర్ ఆఫీసర్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే కన్నాయిగూడెం మండలంలో అగ్రికల్చర్ అధికారిని నియమించాలన్నారు. బాధిత రైతు పురుషోత్తంను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అలాగే గడ్డి మందు చల్లిన దుండగులను గుర్తించి వెంటనే శిక్షించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సడవలి, బౌతు రంజిత్, కావిరి రవీందర్, జనగాం సమ్మయ్య, రైతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గఢ్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందుకు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని చెప్పారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినంక ప్రధాని మోడీ ఇప్పుడు ఆ ప్రస్తావన కూడా లేకుండా వ్యవసాయాన్ని కార్పోరేట్ల కట్టపెట్టే మూడు నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం చేశారని వివరించారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం చేసిన సుదీర్ఘ పోరాట ఫలితంగా ఆ నల్ల చట్టాల్ని వెనక్కి తీసుకోక తప్పలేదని అయితే ఇప్పుడు మరో రూపంలో అమల్లోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టమని హామీ ఇచ్చి ఇప్పుడు దానికి భిన్నంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ చట్టం అమలయితే కరెంటు చార్జీలు పేదలపై రైతులపై అధిక భారం అవుతాయని కార్పొరేట్ల అనుకూల విధానాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆదానీ అంబానీ సేవలో తరిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ హయంలో దేశం అప్పులు కుప్పలుగా మారిందన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో కిసాన్ సంఘర్ష ర్యాలీలో రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి సమ్మయ్య రైత్సంగం మండల అధ్యక్షుడు కొండబోయిన అంజన్న, మండల కమిటీ సభ్యులు మూడిక కొమురయ్య, పిడుగు రాజు, కుమార్, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి : తాహసీల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బీరెల్లి గ్రామంలోని భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్థానిక తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ అన్నారు. బుధవారంవారం మండలంలోని బీరెల్లి గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ జాజ చంద్రం అధ్యక్షతన గ్రామస్తులతో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 34/1/ఎ, 65/1 సర్వే నెంబర్ గల పాలెపు జనార్ధన్ పేరుమీద ఉన్న సుమారు 250 ఎకరాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గతంలో ఇలా ఉండి బాధపడుతున్నట్టు రైతులు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.డీఎస్ (డిజిటల్ సైన్) పెండింగ్‌లో ఉన్న భూముల దరఖాస్తులను, తల్లిదండ్రులు మరణించిన వారివారసులకు పట్టాలు చేసే భూములను వారసత్వ పట్టాలకు అప్లికేషన్లను స్వీకరించారు. తాసిల్దార్ బీరెల్లి సిబ్బంది, పంచాయతీ పాలకమండలి, గ్రామపంచాయతీ అధికారులతో కలిసి గ్రామంలోని తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని ఉన్నత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాజ చంద్రం, పంచాయతీ కార్యదర్శి చందులాల్, కారోబార్ పుల్లయ్య, పిఏసిఎస్సి డైరెక్టర్ కాయితి లింగచారి, బీరెల్లి గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలను జయప్రదం చేయాలి

కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ పరిధిలో చాగల్లు గ్రామంలో నేటినుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి అన్నారు. ఈపోటీలు మండలంలోని చాగల్ గ్రామంలో జరుగనున్న నేపథ్యంలోనిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి క్రీడా స్థల ఏర్పాట్లను సందర్శించి ఆటల నిర్వహణను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సూచన సలహాలు మేరకు క్రీడలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కబడ్డీ ఆట ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుందని అన్నారు. 47 దేశాల్లో కబడ్డీ పోటీలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు. ఆసియా క్రీడలలో భాగంగా ఇండియా గెలుపొంది ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. రాష్ట్రంలో కూడా 3 సీజన్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించామని అన్నారు. ఆటగాళ్ళు తమ జీవనోపాధిని ఎలా సంపాదించుకోవాలనే చింత లేకుండా ఆటపై పట్టు కలిగి, ఆర్థికంగా బలపడాలని పలు దశలుగా కబడ్డీ అసోసియేషన్ తరపున పోటీలు నిర్వహించి,చేయూత నివ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు నైపుణ్యత, ప్రతిభ కనపర్చే విధంగా ఎల్లవేళలా సహకారం అందించి, ఉన్నత స్థితిలో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడు రోజులుగా జరిగే రాష్ట్రస్థాయి క్రీడలను క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇప్పటికే 80 జట్లు నమోదయ్యాయన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్లను మొదటి బహుమతిగా కడియం ఫౌండేషన్ సహకారంతో ఒక లక్షా, రెండో బహుమతి 50వేలు, 3వ బహుమతి 30వేలు, నాల్గవ బహుమతి 20వేలు, ఐదవ బహుమతి, ఆరవ బహుమతి పదివేల రూపాయల బహుమతి దాతల సహకారంతో అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఆటలు ముగిసేంత వరకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, కాగా అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలన్నారు.మరిన్నివివరాల కోసం 9966868076, 9701949689, 9010255898, 9963863436, 9966638001 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, ఆర్ఆర్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, రాష్ట్ర టెక్నికల్ బోర్డ్ కన్వీనర్ చంద్ర మోహన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కోశాధికారి చింతకింది సుధాకర్, స్వాగతయూత్ అధ్యక్షుడు కూన రాజు, ఉపాధ్యక్షుడు దోమల రమేష్, ప్రధాన కార్యదర్శి కూన రమేష్, యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, స్వాగత్ యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన కామారెడ్డిగూడెం నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

కామారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముల గుడి మరియు చుట్టూ ప్రహరీ గోడ కోసం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును బుధవారం హన్మకొండలోని కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా సనుకులంగా స్పందించిన మంత్రి వెంటనే గుడి నిర్మాణం కోసం సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజమ్మ యాదవ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి యాదవ్,ఉప సర్పంచ్ మరాటి కృష్ణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మహేష్,సీనియర్ నాయకులు బిల్లా వెంకట్రామరెడ్డి, ఓడపల్లి రవి,మొలుగురి రమేష్, దుద్దుల పరుశరాములు,గజ్జి సోమయ్య,దుద్దుల సత్తయ్య,బిల్లా రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే సదస్సులు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రైతుల సమస్యల పరిషకారానికే రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వై.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ జె. మల్లేశ్వరరావు తెలిపారు. బుధవారం రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలంలోని కత్తిగూడెం, అకినేపల్లి మల్లారం గ్రామాల్లో భూ సమస్యలపై సదస్సులు నిర్వహించి రైతులకు పరిష్కార మార్గాలు సూచించారు. ఈ సదస్సులో ఆర్ఐ కుమార స్వామి, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతలు పాల్గొన్నారు.

డబల్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని పాంనూరు గ్రామంలో రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక బుధవారం జరిగింది. కాగా గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో 70మంది దరఖాస్తు చేసుకోగా, గత గ్రామ సభలో ఇచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి, నేటి గ్రామసభలో 55మంది లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా లాటరీ పద్దతిలో ఎస్సీలలో 21, జనరల్ 16, మైనార్టీలలో 3 మొత్తంగా, 40మందిని పారదర్శకంగా ఎంపిక చేసినట్లు తహశీల్దార్ పూల్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోతి రేణుకా రాములు, ఎంపిటిసి ఇనుగాల రజిత రాజిరెడ్డి, ఆర్ఐలు అర్జున్, రవీందర్, పంచాయితీ కార్యదర్శి క్రిష్ణ, ఉపసర్పంచ్ జీవన్ రెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.





సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

ఐదవ వార్డ్ మెంబర్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సుధాకర్

నవతెలంగాణ-జఫర్‌గఢ్

జఫర్ గడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలనిఐదవ వార్డ్ మెంబర్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్లె పు వెంకట నరసింగ రావు, ఉప సర్పంచ్, కార్యదర్శి, పిఆర్ఏ కలిసి 2019-2022 వరకు గ్రామ అభివద్ధి కోసం మంజూరైన నిధులలో గ్రామ అభివృద్ధికి సక్రమంగా ఖర్చు పెట్టక, కుమ్మక్కై తప్పుడు పత్రాలు సృష్టించి నిధులను స్వాహా చేశారు. గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. తక్షణమే ఉన్నంత అధికారులు విచారణ చేపట్టి సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్ పలు అభివృద్ధి పనుల్లో 25 లక్షల వరకు అవినీతి పాల్పడినట్టు నా దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. పై అధికారులకు కూడా వినతి పత్రాలు అందించినట్లు తెలియజేశారు. తక్షణమే గ్రామపంచాయతీ సర్పంచ్ పై విచారణ చేపట్టాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీని ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కుక్కల ఎల్లయ్య, సిపిఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, మండల్ నాయకులు ఎగ్ బాల్, నల్ల తీగల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మకమైన విద్యను అందించాలి

కాటాపూర్ క్లస్టర్ నోడల్ ఆఫీసర్ జాఫర్ అలీ

నవతెలంగాణ-తాడ్వాయి

కాటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోగల వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు స్థాయికి తగిన గుణాత్మక విద్యను అందించాలని కాటాపూర్ క్లస్టర్ నోడల్ ఆఫీసర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి జాఫర్ అలీ సూచించారు. బుధవారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ పరిధిలోని బంజర ఎల్లాపూర్, గంగారం పాఠశాలలను తనిఖీ చేసి తొలి మెట్టు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా విద్యార్థుల తో రాయించడం, చదివించడం చేశారు. బ్లాక్ బోర్డుపై విద్యార్థులతో గుణకారం, భాగాహారం, తీసివేత, కూడికలు తదితర లెక్కలను చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జాఫర్ అలీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించి విద్యాభివద్ధికి కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని తెలిపారు.తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా సామర్థ్యాలతో విద్యను అందించాలని సూచించారు. పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే బాగా చదువుతారని తెలిపారు. నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరులని తెలిపారు.





రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌లో బాలయేసు ప్రతిభ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు మంగళవారం, బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర ఇన్స్పైర్ పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. 9వ తరగతి విద్యార్థిని కే.ఝాన్సీ భాయ్ అంధుల కోసంమాటలను బ్రెయిన్ లిపిలోకి మార్చే పద్ధతి ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైనట్లు బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు.ఈ సందర్భంగా మినిస్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ ముషరఫ్ ఫారుకీ విద్యార్థి ఝాన్సీ భాయ్ కి ప్రశంస పత్రాలను జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఝాన్సీ పై మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం సహకరించిన పాఠశాల యాజమాన్యం గైడ్ మదన్ మోహన్ సార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి

సర్పంచ్ గట్టు కుమారస్వామి



నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో చిర్ర రమేష్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చిర్ర సిద్ధార్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ బుధవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథి గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి హాజరై మాట్లాడుతూ క్రీడలు శరీర ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని పంచాలన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం నిలిచిన గణపురం క్రీడాకారులు శివ, తరుణ్‌లకు 10,000 నగదుతో పాటు షీల్డ్, ద్వితీయ స్థానం నిలిచిన పస్రా గ్రామానికి చెందిన భాను,సంతోష్‌లకు 5000 నగదుతో పాటు షీల్డ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బానోతు భాస్కర్ పత్రి లక్ష్మి దశరథం గ్రామస్తులు కారుపోతుల యాదగిరి బైరి సంతోష్ పాలెపు ప్రవీణ్ గోస్కుల వినయ్, బైరి.సంతోష్,ముక్కెర తిరుపతి గుండ్ల సుమన్ బీరెల్లి సంతోష్ అంబాల రజినీకాంత్ బీరెల్లి అరవింద్ గైని లక్ష్మణ్ గట్టు రానా ప్రతాప్ పాల్గొన్నారు.

తెలంగాణ జట్లకు క్రీడా దుస్తులు పంపిణీ

అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంగళపెల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 11,12,13 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరుగు రెండవ సౌత్ జోన్ జాతీయ క్రీడలకు తెలంగాణ జట్లకు క్రీడా దుస్తులు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బివి రావు అధ్యక్షతన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం సుమారు 1.50 లక్ష యాభై వేల రూపాయలు విలువగల క్రీడా దుస్తులు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మంగళపెల్లి శ్రీనివాస్ బుధవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలలో మంచి నైపుణ్యం పొంది విజేతలుగా నిలిచి మంచిపేరు సంపాదించాలని కోరారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమే అయినప్పటికీ గెలుపు కొరకై దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. క్రీడలలో సౌత్ జోన్ జూనియర్స్ బాల బాలికలు, సీనియర్స్ బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్ర తరుపున దాదాపు 30 జిల్లాల నుండి క్రీడాకారులు సుమారు 70మంది హాజరుకానున్నారు. వారందరికీ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఐలయ్య, ఉపాధ్యాయులు ఎం. రవి, సోమిరెడ్డి, వినోదరెడ్డి, విజయ, జ్యోతి, ఉప సర్పంచ్ పసులాది వెంకన్న, అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, బిఆర్ఎస్ మండల నాయకులు వల్లపు మల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, రాయిశెట్టి యాకేందర్, వంగాల శ్రీకాంత్, మంగలపెల్లి మురళి, తదితరులు పాల్గొన్నారు.

అనాథ శరణాలయంలో అన్నదానం



నవతెలంగాణ-దంతాలపల్లి

సమాజంలోని అవసరార్థులకు నిరంతరం సేవలందించడమే మానవ ధర్మం అని దంతాలపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మార్త సోమన్న జ్ఞాపకార్థం సందర్భంగా పెద్దముప్పారం అమ్మఒడి అనాధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మార్త శ్రీనివాస్ సహకారంతో అన్నదానం కార్యక్రమం చేట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనాధలను, వృద్ధులను ఆదరిస్తున్న అమ్మఒడి ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అన్ని దానాల్లో అన్నదానాన్ని మహాదానంగా అభివర్ణిస్తారని మనకు చేతనైనంత మేరకు పేదల కడుపు నింపే కార్యక్రమాలు చేపడితే అది మాధవ సేవతో సమానం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కారుపోతుల రాములు, పి.మధుసూదన్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వైద్యులు

నవతెలంగాణ-గూడూర్

గూడూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలోని హెూమియో డిస్పెన్సరీ ప్రాంగణంలో మెడికల్ మొక్కలను ఆయుష్ హెూమియో డాక్టర్ రజిత, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ స్రవంతి, డాక్టర్ భరత్ రెడ్డి, ఆయుర్వేదిక్ వైద్యులు వసుంధర, వైద్య సిబ్బంది ఇందుమతి, శైలజ సాంబయ్య సునీత తదితరులు పాల్గొన్నారు.





ముగ్గులు అంటే మహిళలకు మక్కువ

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

సంక్రాంతి ముగ్గులు మహిళలకు అత్యంత ప్రీతిపాత్ర మైనవని వారి అభిరుచని గమనించి ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు. బుధవారం మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతా మహాలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మానుకోట పట్టణ మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు. రంగురంగుల రంగవల్లులతో ముగ్గులను తీర్చిదిద్దారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ప్రతిబింబించే రీతిలో వివిధ కళారూపాలు పుష్పాలను ప్రదర్శింపజేశారు. అది అంత సుందరమైన ముగ్గులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బిడబ్లుఓ నర్మదా, వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవి, సిడిపిఓ డెబోరా, సూపర్వైజర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా ఉపకరణాలు పంపిణీ



నవతెలంగాణ-గూడూర్

గూడూరు మండలంలోని ఎంపీ యుపిఎస్ బొద్దు గొండ పాఠశాల, అపరాజు పల్లి పాఠశాల, జగన్ నాయకులగూడెం, సురేష్ నగర్, కొల్లాపురం, గుంజ్ జాతీయ స్వచ్ఛంద సంస్థ వారు పాఠశాల విద్యార్థులకు విద్య ఉపకరణాలను బుధవారం పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎడ్యుకేషన్ కిట్టును అందజేయడం జరిగింది. సుమారు 300 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. వద్దు మండలంలోని బొద్దుగొండ కొల్లాపురం సురేష్‌నగర్, జగన్నాయకులగూడెం, అప్పరాజుపల్లి పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అపరాత్, రాచకొండ ఎస్సై ప్రమోద్ బొద్దుగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, అప్పరాజ్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట వారు కూలి పనులు చేసే ఎల్లయ్య చనిపోతే వారి కుటుంబ సభ్యులకు మొహమ్మద్ ఫిరోజ్, క్లబ్ సభ్యుల సహాయంతో బియ్యంతో పాటు 1000 రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో ఈదులకంటి ప్రతాప్ రెడ్డి పూర్వ రీజియన్ చైర్ పర్సన్, డాక్టర్ ఆర్య జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్, జిల్లా రాజేశ్వర్ జోనల్ చైర్ పర్సన్,మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి ప్రెసిడెంట్, బొడకుంటి మల్లయ్య చార్టర్ ప్రెసిడెంట్, ఫిరోజ్ పూర్వ సెక్రెటరీ, శ్రీనివాస్ రెడ్డి సెక్రెటరీ, ముసిని రాజు కోశాధికారి, లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గాజులగట్టులో యూనానీ వైద్య శిబిరం



నవతెలంగాణ-గూడూరు

తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని గాజుల గట్టు సబ్ సెంటర్ గ్రామ పంచాయతీలో యునాని వైద్య శిబిరం డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రాంబాబు గారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 114 మందిని పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా యునానీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ శిబిరంలో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవాళ్లకి మరి కీళ్లనొప్పులకు, బీపీ, షుగర్, దగ్గు జలుబు, జ్వరము, పసకలకు, సంబంధించిన వాటికి, ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కీటకజనత వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ ఫైలేరియా, వ్యాధులు వ్యాపించకుండా ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, అదే విధంగా కంటి వెలుగు 18వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని, కంటి సమస్యల్లో ఉన్నవారిని అందరిని కూడా గుర్తించి వారికి పరీక్ష కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వబడిన పేర్కొన్నారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షాను బేగం, ఆరోగ్య కార్యకర్త వనమాల, హెల్త్ అసిస్టెంట్ దాసు, వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు హైమా, స్వరూప, రమా మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు ఆరోగ్యాన్ని పెంచుతాయి : ఎస్సై నవీన్ కుమార్



నవతెలంగాణ-బచ్చన్నపేట

క్రీడలు ఆరోగ్యాన్ని పెంచుతాయని ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యంతో పాటు మనసును కూడా ఎంతో ఉత్సాహంగా ఉంచుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నవ్య నరసింహారెడ్డి, నిర్వాహకులు రాజీ రెడ్డి,మహేష్ రెడ్డి,లోకేష్,మధు రెడ్డి,వివేక్ రెడ్డి,నవీన్,కొడ్వటూర్, లక్ష్మాపూర్ గ్రామాల క్రికెట్ టీమ్స్, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి : సర్పంచ్ మంజుల

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అవుతాపురం సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్ అన్నారు. బుధవారం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పది పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుండే పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. 10 జీపీఏ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్షీర సాగర్ రవి కుమార్, రమేష్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహ, రత్నం, సంతోష్ కుమార్, శ్రీనివాస్, సునీత, గోవర్ధన్, సురేష్, రామతార పాల్గొన్నారు.






కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

చిట్యాల : కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జెడ్పిటిసి గౌర్రెసాగర్లు అన్నారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద అధ్యక్షతన సమావేశంలో మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ సమ్మయ్య ఎంపీడీవో రామయ్య పాల్గొన్నారు.

పొరుగు సేవల ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో 34 జీఓ 300 ఓసియస్ కింద మంజూరైన పోస్టులలో తెలంగాణ అభ్యుదయ ఏజెన్సీ ద్వారా నియమించబడ్డ 35 మది పొరుగు సేవ ఉద్యోగులలో16 మంది ని విధులకు రావద్దని వరంగల్ ఎంజీఎం సూపర్ఇండెంట్ వి చంద్రశేఖర్ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో గత రెండు రోజులుగా తీసివేయబడ్డ పొరుగు సేవ ఉద్యోగులు విధుల్లోకి తిరిగి తీసుకోవాలని ఎంజీఎం సూపరిండెంట్ ఆఫీస్ ముందు నిరశన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో 15 సంవత్సరాలుగా సెక్యూరిటీ శానిటేషన్ విభాగాలలో పనిచేస్తున్న 35 మందికి ఆర్డర్ కాపీ రాగా మొదటి విడతలో 19 మందికి విధుల్లోకి తీసుకున్నారని ఈనెల మూడవ తేదీన మిగిలిన 16 మందికి అభ్యుదయ ఏజెన్సీ ద్వారా విధుల్లోకి తీసుకొని ఒక్కరోజు విధి నిర్వహించిన అనంతరం నాలుగవ తేదీన విధుల్లోకి రావద్దని సూపరిండెంట్ చెప్పారని వాపోయారు. తమని ఎందుకు వీధిలోకి తొలగించాలో చెప్పాలని సూపరిండెంట్‌కు అడగగా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగించినట్లు చెబుతున్నారని కలెక్టర్ దగ్గరకు వెళ్లి మొర పెట్టుకోగా మరోసారి పరిశీలించి సూపరిండెంట్ కు చెప్పుతామని చెప్పారని ఎన్ని రోజులు గడిచిన తమకు ఉద్యోగాలు లేకపోవడంతో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తయారయిందని అన్నారు. ఇకనైనా స్పందించి విధుల్లోకి రాకుండా ఆపిన పదారు మందికి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని కార్మికులు కోరుకుంటున్నారు.

కన్వీనర్ కోటా పీజీ వైద్య సీట్ల భర్తీకి ప్రకటన

నవతెలంగాణ-మట్టెవాడ

పీజీ వైద్య విద్య కన్వీనర్ కోటా సీట్లకు మరో వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కాళోజి హెల్త్ యూనివర్సిటీ తెలిపింది. ఇంకా ఖాలీగ ఉన్న సీట్ల భర్తీకి మరో అవకాశం కలిపిస్తూ తాజాగా ఎంసీసీ ఉత్తర్వుల జారీ చేసిన నేపథ్యంలో యూనివర్సిటీ స్పెషల్ స్ట్రె విడత ప్రవేశాలకు ప్రకటన విడుదల చేస్తూ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం తుది మెరిట్ జాబితాలోని అర్హులైన అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు ఇప్పటికే నాలుగు విడతల కౌన్సిలింగ్ పూర్తి అయింది. ఇంకా ఖాళీగా ఉన్న సీట్లను ఈ చివరి విడత కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. నేడు సాయంత్రం 5 గంటల నుండి ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రాధాన్యత క్రమంలో కళాశాలల వారిగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత, ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.knruhs.telangana.gov.inలో చూడాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

శ్రీనిధి కళాక్షేత్రానికి అవార్డుల పంట



నవతెలంగాణ-కాశిబుగ్గ

38వ జాతీయస్థాయి నవరస శాస్త్రీయ జానపద నాట్య కళారూపాల పోటీలలో నగరానికి చెందిన శ్రీనిధి కళాక్షేత్రం చిన్నారులు పాల్గొని అత్యధిక ప్రతిభ కనబరిచి పలు అవార్డులు కైవాసం చేసుకున్నారు. కాశిబుగ్గ లోని శ్రీనిధి నత్య కళాక్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ సరిత శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని చిలకలూరిపేట లోని కళ నిలయంలో ఈనెల 6,7,8 తేదీలలో రాజమోహన్ ఆధ్వర్యంలో జరిగిన 38వ జాతీయస్థాయి నవరస శాస్త్రీయ జానపద నాట్య కళారూపాల పోటీలలో శ్రీనిధి నత్య కళాక్షేత్రానికి చెందిన విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచి మూడు మొదటి స్థానం, రెండు ద్వితీయ స్థానం, మూడు తతీయ స్థానం బహుమతులతో పాటు జ్యూరి మరియు నాట్య మయూరి అవార్డులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా చిన్నారులను ఆమె అభినందించారు.

న్యూ లయోలా హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

న్యూ లయోల హైస్కూల్ కుమారిపల్లి మార్కెట్ , హనుమకొండలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా విద్యార్థులు, టీచర్లు, పేరెంట్స్ అందరు ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొని అద్భుతంగా ముగ్గులు వేశారు. ట్రెడిషనల్‌డే సందర్భంగా ట్రెడిషనల్ వేర్‌లోవిద్యార్థులు అలరించారు .ఈ కార్యక మంలో కరస్పాండెంట్ తాడిచెట్టు క్రాంతికుమార్, సుప్రజా, సౌజన్య,నాగలక్ష్మి , సునీత, ప్రసన్న, స్వప్న ప్రసున్న, శిరీష, మాధవి, గౌసియా, అఫ్రీన్, పేరెంట్స్ శ్వేతా,కల్పనా, శైలజ,మౌనిక, తదితరులు పాలుగొన్నారు .

జాతరను తలపిస్తున్న భూ పోరాటం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మాందారిపేట గుట్టల్లో వెలసిన గుడిసెలు మేడారం జాతరను తలపిస్తోంది. పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని 632/1, 633 లోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిపిఐ, దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రజలతో సమావేశాలు నిర్వహించి, ఇటీవల తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. చివరికి సిపిఐ నాయకులు ప్రభుత్వ భూమిలో ఎర్రజెండాలు పాతడంతో మండల పరిధిలోని గ్రామాలలోని ఇండ్లు లేని నిరుపేదలు వేల సంఖ్యలో రాత్రికి రాత్రి స్థలాలను కబ్జా చేసి గుడిసెలు వేశారు. ఖాళీ స్థలం లేకపోవడంతో గుట్ట పైన కూడా గుడిసెలు వేయడం గమనార్హం. ప్రస్తుతం మాందారిపేట మూలమలుపుల గుట్ట వద్ద వెలసిన గుడిసెలు అతిపెద్ద మేడారం జాతర ప్రాంగణాన్ని తలపిస్తోంది. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయిస్తుందో లేదో వేసి చూడాల్సిందే.

ఆదర్శలో అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-కాటారం

భోగి మంటలు, ముత్యాల ముగ్గులు.పతంగుల జోరు. హరిదాసుల కీర్తనలు బసవన్నల ఆటలు.పచ్చని తోరణాలు.వెరసి ఆనందోత్సవాల నడుమ మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో బుధవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని అందమైన రంగవల్లులు వేశారు. విద్యార్థులకు నిర్వహించిన కైట్‌ఫెస్ట్ (పతంగుల పోటీలు) ఆకట్టుకుంది. అనంతరం భోగి మంటల చుట్టూ ఆడి పాడారు.పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరెస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కషిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి





నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 18 నుండి అమలు చేస్తున్న కంటి వెలుగు-2 కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు భాగస్వాములై విజయవంతం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌లు పేర్కొన్నారు. బుధవారం కుడా సమావేశ మందిరంలో జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ప్రావీణ్య అధ్యక్షతన జరిగిన వరంగల్ జిల్లాలోని బల్దియా పరిధిలో గల వార్డులలో నిర్వహించే కంటి వెలుగు -2 సన్నాహక సమావేశంలో వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకాడే, కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్య, మునిసిపల్ నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైతే అద్దాలు ఇవ్వ డం, వారు తీసుకోవాల్సిన పోషకహారాలు, జాగ్ర త్తలు సూచించడం జరుగు తుందని అన్నారు. కమిషనర్ ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని జి డ బ్ల్యూఎంసీ పరిధిలో గల 32 డివిజన్లో శిబిరాలు ఏర్పాటు చేయుటకు పటిష్ట కా ర్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు.100 రోజులపాటు జరిగే కం టి వెలుగు కార్యక్రమంలో ప్రజల సౌకర్యార్థం 32 డివిజన్లోని 49 లోకేషన్లలో మొత్తం 17 మెడికల్ బృందాల ద్వారా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో డిఎం హెచ్ ఓ వెంకట రమణ, ప్రోగ్రాం అధికారి గోపాల్ రావు, అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎంహెచ్ఓ రాజేష్‌లు పాల్గొన్నారు.

వేలేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో కంటి వెలుగు పై సమీక్ష సమావేశం ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి నిర్వహించనున్న కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అంధత్వ రహిత తెలంగాణనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు కూడా చేస్తారని తెలి పారు. కంటి పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం కోసం 30 లక్షల రీడింగ్ గ్లాసెస్ మరియు 25 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కంటి పరీక్షలు చేసిన వెంటనే అక్కడికక్కడే రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరం ఉన్నవారికి కంటి పరీక్షలు చేసిన 30 రోజులకు ప్రెస్రిప్షన్ గ్లాసెస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ షాపులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో క్యాంపుల నిర్వహణ తేదీలు ప్రచురించాలని అధికారులకు సూచించారు. సెలవు దినాలలో తప్ప ప్రతి వర్కింగ్ డే లో ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు కంటి వెలుగు క్యాంపు కొనసాగించబడుతుందని తెలిపారు.

సూక్ష్మస్థాయిలో ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఏ రోజు ఎక్కడ క్యాంపుల నిర్వహణపై పకడ్బందీ కార్యాచరణ తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చాడ సరిత, డీప్యూటీ డీఎంఅడ్ హెచ్ఓ యాకుబ్ పాషా, వైస్ ఎంపీపీ అంగోతు సంపత్, ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జవహర్‌రెడ్డి, తహశీల్దార్ సమ్మయ్య కో ఆప్షన్ సభ్యులు జానీ, పీహెచ్‌సీ వైద్యాధికారి ఆనంద్‌కుమార్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సంగెం : అంధత్వ నివారణ కోసం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంతో అంధత్వాన్ని దూరం చేసి వెలుగులు నింపి,ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాన్ని సాకారం చేద్దామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సంగెం మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసి అంధత్వరహిత తెలంగాణగా మార్చడానికి రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని సిఎం కేసీఆర్ ప్రారంభించారన్నారు. గ్రామపంచాయతీ వార్డుకేంద్రంగా క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. అవసరం ఉన్న అందరికీ కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కండ్లద్దాలు, మందులు అందించాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులందరూ భాగస్వామ్యులవ్వాలని,మీరే కీలకపాత్ర పోషించాలని కోరారు.మొదటి విడతలో ఎదురైన సమస్యలను పరిగణలోకి తీసుకొని ఒక ప్రణాళికతో క్యాంపులు నిర్వహించాలని సూచించారు.నడవలేని పరిస్థితుల్లో ఉన్న వారికి ఆటోవాహనాలు గ్రామ ప్రజాప్రతినిధులు ఏర్పాటుచేయాలన్నారు. ఈనెల 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. వెలుగు ప్రారంభం నుంచి చివరి వరకు వందరోజుల పాటు ఉత్తేజంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. కంటి వెలుగు గిన్నిస్ బుక్ లో నమోదయ్యే విధంగా రాజకీయాలకు అతీతంగా కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, మండల రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాబు, తహశిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో కొమురయ్య, స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

కాసులు కురిపిస్తున్న మట్టి దందా !



- ప్రభుత్వ భూమి నుంచే రాత్రి వేళలో మట్టి తవ్వకాలు
- మత్తులో జోగుతున్న రెవెన్యూ, మైనింగ్ శాఖలు
- అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండదండలతో దండిగా వ్యాపారం
- ప్రభుత్వ ఆదాయానికి గండి - లక్షలు ఆర్జిస్తున్న వ్యాపారులు

నవతెలంగాణ-ఆత్మకూర్

హన్మకొండజిల్లా ఆత్మకూర్ మండలం పెద్దాపూర్ రెవిన్యూ పరిధిలోనీ పెద్దాపూర్ చెరువుల నుండి రాత్రికి రాత్రి అక్రమ మట్టి దందా జోరుగా సాగుతోంది. ప్రభుత్వానికి సంబంధించిన భూముల నుంచే ఈ మట్టిని తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత గ్రామాలలో అధికార పదవులను, పార్టీని అడ్డం పెట్టుకొని గ్రామాల ప్రజాప్రతినిధుల సాయంతో మట్టి అక్రమ వ్యాపారులు రోజుకు వందకు పైగా ట్రాక్టర్ల మట్టిని ఇటుక బట్టీలకు,కొత్తగా నిర్మిస్తున్న ఫ్యాక్టరీలకు, ఇండ్లకు యథేచ్ఛగా తరలిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు.అయినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూముల గుట్టలు కరిగి పోతూ ఉండడమే కాక గ్రామం నుండి మట్టి ట్రాక్టర్లు తిరుగుతూ ఉండటంతోవీధులు, రహదా గుంతలుగా మరే పరిస్థితి ఉందని ట్రాక్టర్ల రాకపోకలతో వచ్చే దుమ్ము ధూళి ఇళ్ల లోకి వస్తుండటంతో తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత కాలంగా ప్రభుత్వ భూముల్లో నుండి అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో అక్రమ మట్టిదందా విక్రయలు జోరుగా సాగుతుండటంతో కొందరు దళారులు మట్టిని అక్రమరవాణ వ్యాపారంగా మార్చుకున్నారు. దీంతో మట్టి ధరలకు రెక్కలు వచ్చి రూ.800 నుండి రూ.1000 వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. యదేచ్ఛగా మట్టి తరలిస్తున్నప్పటికీ ఇటు రెవెన్యూ అటు మైనింగ్ శాఖలు పట్టించుకున్న దాఖలాలు లేక ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.

చలనం లేని రెవెన్యూ,మైనింగ్ శాఖలు

ఇదే విషయంపై కొన్ని రోజులుగా అక్కంపేట గ్రామస్తులు దుమ్ముధూళితో అవస్థలు పడుతున్నామని అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాలని చరవాణిలో రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు.గ్రామాలలో సామాన్యులు ఇల్లు కట్టుకోవాలంటే అనుమతులు కావాలంటూ నిబంధనలు పెట్టేఅధికారులకు అక్రమ మట్టి రవాణా కనిపించడం లేదా అంటూ పలువురు ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు. ఇప్పటికైనాఅధికారులు మట్టిఅక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి అక్రమార్కు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం : ఏఈ నిషాంత్

మట్టి తరలింపు దారులపై చర్యలు తీసుకునే బాధ్యత మండల మేజిస్ట్రేట్ ఆఫీసర్ గా తహసిల్దార్ కి కూడా ఉంటుంది.వెంటనే స్థానిక సిఐ తో మాట్లాడి పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని మట్టిని అక్రమంగా తరలించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా కెంద్రంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్‌ను, డయాస్‌ను పోలిస్, రెవెన్యూ, సింగరేణి అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్ మెంట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని, అర్బన్ తహశిల్దార్ ను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలతో కూడిన శకటలాలు స్టాళ్లను, ఫోటో ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి,విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, మున్సిపాల్ అధికారులను ఆదేశించారు. కరోనా దష్యా పోలిస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రతి ఒక్కరికి థర్మల్ స్క్రీనింగ్ చేయాలని, చేతులను శానిటైజ్ చేసుకొనుటకు శానిటైజర్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరు మాస్కు ధరించేలా మాస్కులను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆయన ఆదేశించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం పెంపోందెలా సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ఎన్‌సిసి వారి పరేడ్ అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రసంశ పత్రాలను ప్రధానంచేయుటకు ఇంతవరకు ప్రశంస పత్రములు పొందని ఉత్తమ సేవలందించిన అర్హులైన ఉద్యోగులను ఎంపిక చేసి జనవరి 20లోగా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర , ఏఓ మహేష్ బాబు ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2023 నూతన క్యాలెండర్, డైరీ ని బుధవారం కలెక్టర్ భవేష్ మిశ్రా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభివద్ధిలో తమ వంతు పాత్రగా ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులకు అత్యుత్తమమైన గుణాత్మక విద్యను అందించి దేశ ప్రగతిలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని కోరారు. భారత దేశంలో 13 నుంచి 35 ఏళ్ల యువజనులు 40 శాతం మంది ఉన్నారని శరవేగంగా మారుతున్న ప్రపంచ పోకడల నేపథ్యంలో జాతి నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిస్తుంది కనుక వారిని ఎప్పుడూ అప్రమత్తం చేస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు. విద్యార్థులను సాంకేతికతలు, క్రీడలు, కళలతో ఉన్నత స్థానాలు అందుకునేలా ప్రేరణ కల్పించాలని, అలాగే నాయకత్వం అంటే ఏమిటో వ్యక్తిగతంగా సమాజపరంగాదాని అవసరం ఎంత ఉందో యువతకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఒంటేరు చంద్రశేఖర్, మండల విద్యాధికారులు అజ్మీరా దేవా, చిలువేరు సురేందర్, కొడెపాక రఘుపతి, వేల్పుల ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు బానోతు జుమ్ము మండల రవీందర్ రెడ్డి, ఉప్పలయ్య, సీఎంఓ అనవేని కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి భజన, భక్త కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

శ్రీ శివపంచాయతన సహిత భక్త ఆంజనేయ స్వామి దేవాలయం భజన భక్తుల కమిటీని మండలంలోని మల్లారం గ్రామ భక్తజన భక్తుల ఆధ్వర్యంలో నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.అధ్యక్షుడుగా కోట సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడుగా గొనె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడుగా లింగన్నపేట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా లింగన్నపేట శ్రీనాత్, కోశాధికారిగా లింగన్నపేట శేఖర్, సంయుక్త కార్యదర్శిగా జంబోజు నర్సింగం, ప్రచార కార్యదర్శిగా లింగన్నపేట రమేష్, కమిటీ సభ్యులుగా గొనె రాజేశ్వరరావు, మెచినేని సాగర్ రావు, వేల్పుల రవి, లింగన్నపేట చైతన్య, కోట లక్ష్మన్, మంథని సమ్మయ్య, కడారి సజన్, మంథని లింగయ్య ఎన్నికయ్యారు.

ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ బుధవారం స్వర్ణలత వారిని మర్యాదపూర్వక స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం పార్వతి దేవి అమ్మవారి దర్శనం అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చిట్యాల

నూతన సంవత్సర డీటీఎఫ్ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎంపీపీ దావూ వినోద జెడ్పీటీసీ గౌర్రె సాగర్ బుధవారం మండల కేంద్రంలో డిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ ఎంపిడివో రామయ్య, రామకృష్ణ తహశీల్దార్ సమ్మయ్య ,టీచర్స్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలానికి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ సమ్మయ్యను మర్యాదపూర్వకంగా మండల ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కామిడీ రత్నాకర్‌రెడ్డి అందుకుతండా సర్పంచ్ సిద్దంకి భాస్కర్ చిట్యాల ఇంచార్జి సర్పంచ్ ఆకుల రవీందర్ లక్ష్మీపురం తండా సర్పంచ్ జవహర్ నాయక్ వరికోల్ పల్లి సర్పంచ్ పేండం సాంబయ్య గోపాలపుర్ సర్పంచ్ దుప్పటి రజిత శ్రీను కొత్తపెట్ సర్పంచ్ గజ్జి రవి తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల :మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం డె మోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు ఈ రమేష్ ఆధ్వర్యంలో 20 23 డిటిఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి వీరేశ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 4 కరువు భత్యాలను, పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ కోడెపాక రఘుపతి, డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జయ,డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఇంద్రగోపాల్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సువర్ణరాణి, రవి తదితరులు పాల్గొన్నారు.

కాటారం : డిటియఫ్ కాటారం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్త సంవత్సరపు డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ జడ్పిహెచ్ఎస్ కాటారం పాఠశాల ఆవరణలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పి.రమణరెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.తిరుపతి హాజరై మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా బదిలీలు ప్రమోషన్లు చేపట్టక ఉపాధ్యాయులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారన్నారు. వెంటనే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనేక పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేక బోధన జరగడం లేదని వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించి బోధన జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాలలు సమస్యల నిలయాలుగా మారాయని, రోజురోజుకు బలహీన వర్గాలకు ప్రభుత్వ విద్య అందని మిద్దె అయిందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జె కరుణాకర్ రావు, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ ఎం రవి శంకర్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే రాజేశం, టి సంపత్‌కుమార్,అనిల్, రాజయ్య సమ్మయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణంతో సంస్థను బతికించండి

భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



ఆర్టీసీ బస్సులో ప్రయాణం సంస్థను కాపాడాలని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి ప్రయాణికులను కోరారు. బుధవారం రోజున మహాదేవపూర్ మండలంలోనిరా పెళ్లకోట ఎనకపల్లి, కృష్ణరావు పేటా ప్రయాణికుల వద్దకు ఆర్టీసీ అనే నినాద కార్యక్రమంలో మాట్లాడుతూప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తేక్షేమముగా ఇంటికి చేరుతారని ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించకూడదనిఆమె కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా తల్లిదండ్రులఆర్థిక ఇబ్బందుల వలన ప్రైవేట్ వాహనాల్లో అధికంగా కిరాయిలు పెట్టలేకపోవడంతో వ్యవసాయ పనులకు వెళ్లి తమ కిరాయిల డబ్బులు సంపాదించుకుంటున్నామని విద్యార్థులు ఆర్టీసీ డిఎం ముందు విద్యార్థులు తమ బాధలు విన్నవించారు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా పాఠశాలలకు కాలేజీలకు వెళ్లాలని సంక్రాంతి పండుగ తర్వాత బస్సు సౌకర్య కల్పిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోసర్పంచులు రాజక్క సమ్మయ్యయాదవ్ కిష్టయ్య ఉపసర్పంచ్ శ్రీశైలం యాదవ్మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే లచ్చయ్యయాదవు తుడుం దెబ్బ నాయకులు మేకల తిరుపతిగ్రామ నాయకులు తిరుపతి రాజయ్యబలయ్యబాపు తదితతరులు పాల్గొన్నారు.


అనారోగ్యంతో జర్నలిస్టు మృతి

నవతెలంగాణ- కాటారం



మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు వేముల శ్రీశైలం బుధవారం మృతిచెందారు. వేముల శ్రీశైలం భూపాలపల్లి ప్రజాజ్యోతి పేపర్‌లో జర్నలిస్టుగా పని చేస్తున్నారు. అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం కన్ను మూశారు. శ్రీశైలం సూర్య దినపత్రికలో కొంతకాలం పని చేశారు. ప్రజాజ్యోతిలో జర్నలిస్టుగా విధులను నిర్వహిస్తున్నారు. శ్రీశైలం మృతితో మండలంలో విషాదం నెలకొంది. శ్రీశైలం మృతి తీరని లోటు అని అన్నారు. శ్రీశైలం కు ఇద్దరు కుమారులు, భార్యా ఉన్నారు.

నవతెలంగాణ



జనగామ, మహబూబాబాద్, ములుగు

6 గురువారం 12 జనవరి 2023



భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

తహశీల్దారుకు వినతి - జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం దృష్టి సారించాలి

నవతెలంగాణ-గార్ల

సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే నష్టపరహారాన్ని చెల్లించాలని రైతు సంఘం మండల నాయకులు భాగం లోకేశ్వరరావు, కందునూరి శ్రీనివాస్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా పుల్లూరు, బుద్దారం రెవెన్యూ ప్రాంతాలకు చెందిన బాధిత రైతులకు భూ నష్టపరిహారం క్రింద ప్రభుత్వం ప్రకటించిన నష్టపరహారాన్ని చెల్లించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రెవెన్యూ ప్రాంతాలకు చెందిన సన్న, చిన్న కారు రైతులు సుమారుగా 125 మంది రైతులకు ఒక్కొక్క ఎకరానికి 10.50 లక్షల రూపాయలు మూడు నెలల లోపు ఇస్తామని చెప్పిన రెవెన్యూ ఉన్నతాధికారులు మూడున్నర సంవత్సరాల వ్యవధిలో ఇప్పటి వరకు కేవలం పది మంది రైతులకు మాత్రమే నష్టపరిహారాన్ని ఇచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు. అనేకసార్లు రైతులు అందోళనలు చేసి రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రాలు ఇచ్చామని, ఇటీవల డోర్నకల్ పర్యటనకు వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు సైతం వినతి పత్రాలు ఇచ్చిన నేటి వరకు రైతులకు ఇస్తామన్న నష్టపరిహారాన్ని చెల్లించలేదని అందోళన వ్యక్తం చేశారు. అటు తమ సాగు భూములలతో రైతులు పంటలు పండించుకోక... ఇటు ప్రభుత్వం నుండి నష్టపరిహారం రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని వాపోయారు.గురువారం జిల్లా పర్యటనకు వస్తున్న సిఎం కేసీఆర్ దృష్టి సారించి భాధిత భూ నిర్వసిత రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించేందుకు చొరవ చూపాలని తహశీల్దారు ఈ.రాముకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు భూక్య నంద్యా, దేవర వెంకన్న, వి.మోహన్, బి.రాందాసు, రాజు, సంతులాల్, యం. శ్రీను, బంగారి, బుల్లీ, పంతులు, హన్మంత్, సిపిఎం నాయకులు వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలను బడిలో చేర్పించాలి



నవతెలంగాణ-పెద్దవంగర

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. బుధవారం గంట్లకుంట, అమర్ సింగ్ తండాల్లో బడి బయట పిల్లల ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తమ పాఠశాలల్లో విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఈనెల 18 వరకు ఇంటింటి సర్వే చేపడుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యచరణతో 0-14 సంవత్సరాలు, 15-19 సంవత్సరాల వయస్సు గల బడి బయట పిల్లల వివరాలను సేకరించి, స్థానిక పాఠశాలలో చేర్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు రమాదేవి, అంగన్వాడీ టీచర్ స్వరూప పాల్గొన్నారు.

13న రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 13 వతేదీన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ 3వ వసంతోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు క్లబ్ కన్వీనర్ చింత కోండల్ రావు, కో- కన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.3వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం గంటలకు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత బ్లడ్ డోనేషన్ క్యాంప్ నిర్వహణ, సాయంత్రం 6 గంటలకు జబర్దస్త్, రెలారే రేల టిమ్‌తో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా హజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు,విద్యార్థి, యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి



నవతెలంగాణ-కొత్తగూడ

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి పోనుక విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో తహసిల్దార్ చందా నరేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రయ్య, సీనియర్ బాధ్యులు ధనసరి అంజయ్య, నాగరత్న, వాసం పాపయ్య, జాడి ప్రభాకర్, కృష్ణమూర్తి, అశోక్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దేవరుప్పుల

గౌడ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్-గోపా 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలో గోపా మండల కమిటీ అధ్యక్షులు తీగల సత్యనారాయణ గౌడ్, ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి గౌడ్, గోపా జనగామ జిల్లా కార్యదర్శి అంబటి అంజయ్య గౌడ్, మండల కమిటీ కార్యదర్శి బస్వ వెంకన్న గౌడ్, కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గౌడన్నల అభివృద్ధి కోసం హైదరాబాదులో ప్రారంభించబోయే నిరా కేఫ్‌కు వేదామృతం అనే పేరు పెట్టడాన్ని, కొని సంఘాలు అవివేకంగా, వ్యతిరేకించడం సరికాదని, సురాపానకంగా కళ్ళును ఆయుర్వేదంగా స్వీకరించారని, ఉదయం సూర్యోదయం కంటే ముందుగా తాటి చెట్ల ద్వారా సేకరించే పానీయాన్ని, నీరా అంటారని, అది కళ్ళు కాదని దానిలో ఎన్నో రోగ నిరోధక శక్తిని పెంపొందించే సుగుణాలున్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన వేదామృతం అనే పదం సరైనదేనని స్పష్టం చేశారు.ఈ కార్యక మంలో గోపా మండల ఉపాధ్యక్షులు తీగల యాదగిరి గౌడ్, ఎల్లేష్ గౌడ్, గౌడకుల మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి గౌడ్, గొల్లపల్లి అధ్యక్షులు జక్కి నర్సయ్య గౌడ్, బస్వ సోమనరసయ్య గౌడ్, చీకటి యాదయ్య గౌడ్, మామిండ్ల శంభయ్య గౌడ్, రంజిత్ గౌడ్, రాగిపెల్లి యాకన్న గౌడ్, తీగల యాకన్న గౌడ్, అశోక్ గౌడ్,గోడిశాల మల్లేష్ గౌడ్, కారుపోతుల సారంగపాణి గౌడ్, పాల్గొన్నారు.



అందరికీ సేవ చేసే కార్యక్రమం 'కంటి వెలుగు'







నవతెలంగాణ-బచ్చన్నపేట

సీఎం కేసీఆర్ ఆలోచనల నుంచి వెలువడిన కంటి వెలుగు కార్యక్రమం అందరికీ సేవ చేసే మహత్తర కార్యక్రమమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని అధికారులు, సర్పంచులు ఎంపిటిసిల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈనెల 18 నుండి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమంలో వార్డు మెంబర్ మొదలుకొని నాయకులు అధికారులు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి పరీక్షలు చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీపీ భావనల నాగజ్యోతి, కృష్ణంరాజు, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఎంపీడీవో రఘు రామ కృష్ణ, తాసిల్దార్ వినయలత, డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల మండల అధ్యక్షుడు దూడల కనకయ్య, సర్పంచులు వడ్డేపల్లి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత శ్రేణి ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి గంపల హరికృష్ణ రెడ్డి అధ్యక్షతన వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో ఏర్పాటు చేసిన కంటి వెలుగు అవగాహన సమావేశానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి పుస్కురి శ్రీనివాసరావు తో కలిసి ఎంపీపీ నల్ల నాగిరెడ్డి హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగపేట : ఈ నెల 18 నుండి మండలంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి తుల రవి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైద్యులు నిఖిల్ కుమార్, యమున, స్వప్నిత, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు కంటి వైద్యం అందించాలనే సంకల్పంతో రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందన్నారు. మండలంలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ వై.శ్రీనివాసులు, ఎంపిడిఓ కె.శ్రీధర్, ఎంపీఓ పి.శ్రీనివాస్ పాల్గొ న్నారు.

వెంకటాపూర్ : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసి విజయవంతం చేయాలని ములుగు జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కంటి వెలుగు అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పై మండలంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకోనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, ఎంపీపీ బుర్ర రజిత, తాసిల్దార్ మంజుల, ఎంపీడీవో శ్రీనివాస్, వైద్యాధికారులు శ్రీకాంత్, రిషిత, భవ్య, ఎంపీటీసీ జంగిలి శ్రీలత, ఎంపీఓ మమత, సిహెచ్ఓ సదానందం, పిహెచ్ఎన్ శోభ, ఏఎన్ఎంలు, ఆప్తమాలజిస్టులు శ్రీనివాస్, సుమ, డిఈఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం నూకలుగా మార్చి నూజీవీడుకు తరలింపు

గుట్టు... రట్టు... చేసిన అధికారులు

నవతెలంగాణ-జనగామ



అతి తెలివిగా పిడిఎస్ బియ్యాన్ని నూకలుగా మార్చి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సివిల్ సప్లై అధికారులు పిడిఎస్ బియ్యాన్ని నూకలుగా మారుస్తున్న కేంద్రమైన జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో నీ షెటర్లో బుధవారం ఆకస్మికంగా దాడి చేశారు. ఇక్కడ జనగామ ప్రాంత వివిధ ప్రాంతాల నుండి సేకరించిన పిడిఎస్ బియ్యంను గుట్టు చప్పుడు కాకుండా లోకల్‌గా మార్చి ఆంధ్ర ప్రాంతంలోని నూజీవీడుకు నూకల తరలిస్తున్న ముఠాను అధికారులు పట్టుకున్నారు. ఈ దాడుల్లో 500 బ్యాగులు, 17 బ్యాగ్‌లో 8 క్వింటాల పిడిఎఫ్ బియ్యం, 268 క్వింటాల్ల నూకలను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిసిఎస్ఓ ఎం.రోజా రాణి మాట్లాడుతూ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎవరికి అనుమానం రాకుండా రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి నూజీవీడుకు తరలిస్తున్నట్లు తెలిపారు. పిడిఎఫ్ నూకలుగా మార్చే సరఫరా చేస్తున్నట్లు గుర్తించినామని అందులో నూకలుగా మార్చే యంత్రాలు సామాగ్రి దానికి సంబంధించిన వస్తువులను గుర్తించి సీల్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో దొరికిన బియ్యాన్ని, నుకలు, జనగామ ఎంఎల్ఎస్ పాయింట్‌కి తరలించి లారీని పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పిడిఎఫ్ బియ్యం అక్రమంగా తరలిస్తే, అమ్మినా, కొనుగోలు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అక్రమ రవాణాలో భాగస్వాములైన కాసులమ్మ, నాగులు, లింగమూర్తి, వెంకటేష్‌లపై క్రిమినల్ కేస్ నమోదు చేసి చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అలాగే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు నివేదించినట్లు తెలిపారు.ఈ దాడుల్లో పౌర సరఫరాల డిప్యూటీ తాసిల్దార్లు విజయ్ కుమార్, లక్ష్మీ నాయక్, దేవా తదితరులు పాల్గొన్నారు.

డీఏలను వెంటనే మంజూరు చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డిఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరి చేసి ఉత్తర్వులు జారీ చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర ధరల పెంపునకు అనుగుణంగా ప్రభుత్వం ఉద్యోగా, ఉపాధ్యాయులకు ప్రతి 6 నెలలకు ఒకసారి డిఏను ఇవ్వాలి దీనికి విరుద్ధంగా ఇప్పటివరకు 9.10 శాతాన్ని 3 డీఏ లను ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచడం సరైనదికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం 6 నెలలకు ఒకసారి డిఏలు ఇస్తుంటే ధనిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మనది ధనిక రాష్ట్రమని చెబుతూఉద్యోగులకు ఉపాధ్యాయులకు డిఏలు ఇవ్వకుండా జాప్యం చేయడం శోచనీయమని అన్నారు. ఉద్యమాల ధార సాధించుకున్న తెలంగాణలో పాలకులు మాత్రం లక్షల కోట్ల అప్పుచేశారు. న్యాయంగా ఉద్యోగులకు రావలసిన వాటికి ఎగనామా పెట్టి అద్భుతమైన పరిపాలన అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 3 డిఏలను వెంటనే మంజూరు చేసి ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినులకు ఉపకారవేతనాల పంపిణీ



నవతెలంగాణ-మంగపేట

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక బాధ్యత పథకంలో భాగంగా ఎక్కటి సరోజనీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థినుల లక్షా 36 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య తెలిపారు. బుదవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒక్కొ విద్యార్థినికి 8వేల చొప్పున అందజేసినట్లు తెలిపారు. ఉపకార వేతనాలకు కళాశాల విద్యార్థినిలు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య, అధ్యాపక బృందం రేణుకాదేవి, జ్యోతిర్మయి, సంతోష్ కుమార్, శైలేందేర్, లక్మణ, అశోక్, సతీష్ కుమార్, అనిల్ కుమార్, చిరంజీవి, శ్యామ్, నరేష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

పోరాటాల ద్వారానే విద్యావ్యవస్థ పటిష్టత

పీఆర్‌టీయూ స్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు



నవతెలంగాణ-తాడ్వాయి

విద్యా వ్యవస్థ ప్రతిష్ఠతకు కృషి చేస్తామని పిఆర్‌టియూ స్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు పాయం మానేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని కామారంలో పిఆర్‌టియూ మండల అధ్యక్షుడు కొర్నెబెల్లి నారాయణరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో పిఆర్టియు మండల జనరల్ సెక్రెటరీగా తాటి దేవి వరప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్టియు స్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ మాట్లాడుతూ విద్యావ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. గురుకులాల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని శాఖలను కలిపి మొత్తం 80 వేల ఉద్యోగాల భర్తీకి విడుతల వారిగా నోటిఫికేషన్ విడుదల చేస్తుందని తెలిపారు. ఉద్యోగార్థుల సౌకర్యార్థం పుస్తక పఠన కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌తో పాటు, ఇతర పుస్తకాలు, వార్తాపత్రికలు చదవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి,భూక్య బాబురావు, శ్రీనివాస్, కీర్తి మంతరావు, ఆగబయిన లక్ష్మయ్య, నాగార్జున్, చంద్రారెడ్డి, నరసింహులు, ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నీరాకు వేదామృతం పేరు పెడితే... కించపరిచినట్లు ఎలా అవుతుంది..?

గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్

నవతెలంగాణ-రఘునాథపల్లి

నీరాకు వేదామృతం పేరు పెట్టడంపై బ్రాహ్మణ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేయడం అనుచితమని గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్అర్ ఫంక్షన్ హాల్లో బుధవారం గోపా మండల అధ్యక్షుడు పుల్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గోపా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన హాజరై మాట్లాడుతూ ప్రకృతి పానీయమైన ఔషధ గుణాలు గల నీరాకు ప్రభుత్వం వేదామతం అని పేరు పెడితే కించపరిచినట్లు ఎలా అవుతుందని ఆయన అన్నారు. నీరా ఆయుర్వేదానికి చెందినదనే వాస్తవాన్ని బ్రాహ్మణ సంఘాలు గుర్తించాలన్నారు. పురాణాలను సాహిత్యాన్ని మన ఋషులు పూర్వపు సాహితీవేత్తలు తాటి చెట్టు ఆకుల పైనే లిఖించినట్లు వేదాల్లో మరెన్నో పురాతన గ్రంథాలలో లికించారన్నారు. బ్రాహ్మణ సంఘాలు తమ అభ్యంతరాలను వెనక్కు తీసుకొని గౌడ సంఘాలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సుమారు 360 సంవత్సరాల క్రితమే రాజ్యాధికారాన్ని రుచి చూపించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ కులస్తులు ఐక్యతగా ముందుకు సాగుతూ రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, నామాల బుచ్చయ్య గౌడ్, బైరగోని శ్రీనివాస్ గౌడ్, సుధగాని సంజీవ్ గౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, గడ్డమీది కిరణ్ గౌడ్, నాసగోని శ్రీనివాస్ గౌడ్, మాచర్ల శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక నాగేష్ గౌడ్, కార్తీక్ గౌడ్, మల్కాపురం అన్వేష్ గౌడ్, దుబ్బాక భాస్కర్ గౌడ్, రంగురాజు గౌడ్, సురుగు హరీష్ గౌడ్, పూజారి నరేష్ గౌడ్, చెరుకు అజయ్ గౌడ్, దైతల రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల కోసం జిఎంపిఎస్ పనిచేస్తుంది

జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణలో జేడీ మనోహర్‌జి



నవతెలంగాణ-జనగామ

గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం కేవలం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) పనిచేస్తుందని పశుసంవర్ధక శాఖ జెడి మనోహర్ అన్నారు. బుధవారం జనగామ జిల్లాకేంద్రంలోని పశుసంవర్ధకశాఖ (జెడి) కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం క్యాలెండర్ ను జీడి మనోహర్ ఏడి నరసయ్య సిఐ శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు పేర్ని స్వరూప, శ్రీశైలం జిల్లా డైరెక్టర్ కావటి యాదగిరిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీడి మాట్లాడుతూ గొల్ల కురుమలను ఐక్యం చేసి వారి అభివృద్ధికి జిఎంపిఎస్ పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ సంఘం పేరుతోక్యాలెండర్ గొల్లకురుమల ఐక్యతకు ఉపయోగపడుతుంది అని అన్నారు. దీనికి పరోక్షంగా కొంతమంది పరోక్షంగా సహకరిచి మద్దతు తెలుపుతున్న ప్రజాప్రతినిధులకు అధికారులకు సొసైటీ అధ్యక్షులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు.



పేదలకు దుప్పట్ల పంపిణీ


నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ హరికిషన్ రెడ్డి సహకారంతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య అన్నారు.బుధవారంస్థానిక ఎస్సీకాలనీలో ప్లాన్స్ క్లబ్ అధ్యక్షులు మాదారపు వేణుగోపాల్ అధ్యక్షతన దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పేద వారి కోసం మా కాలనీలోని వారి సీజనల్ అవసరాలను గుర్తించి అడుగకనే మా వారికి ఏమి కావాలో తెలుసుకొని దుప్పట్లు పంపిణీ చేయడం, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారికి వ్యవస్థాపకులు పూర్వపు గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ రేవూరి వెంకన్న, ప్రతాపని వెంకటేశ్వర్లు, క్లబ్ ప్రధాన కార్యదర్శి నాళ్ళ కృష్ణమూర్తి, కోశాధికారి తమ్మి రమేష్, సభ్యులు బిజ్జాల శ్రీనివాస్, దారం కుమారస్వామి, ఇంజమూర్ సుధాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికే సదస్సు

సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ సత్యనారాయణ

నవతెలంగాణ-పెద్దవంగర



విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం కోసమే వినియోగదారుల ఫోరం సదస్సు నిర్వహిస్తున్నామని సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోదారుల సదస్సు నిర్వహించారు. మండల విద్యుత్ వినియోగదారులు, రైతులు తమ కరెంట్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులు తమ సమస్యలను వినతి పత్రం ద్వారా గాని, లేదా వాట్సాప్, ఫోన్‌ల ద్వారా గాని ఫోరం దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలను అందించేందుకే ఇటు వంటి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సర్పంచ్ జగ్గా నాయక్, రైతులు, వినియోగదారులు తమ సమస్యలను వినతి పత్రాల ద్వారా అందజేశారు. వడ్డెకొత్తపల్లి గ్రామానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, లో వోల్టేజ్, అదనపు స్తంభాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామాల్లో, పొలాల్లో కరెంట్ వైర్లు లూజుగా వుండి కిందకి వేలాడుతున్నాయని దీని కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని,మధ్యలో కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరారు. లో ఓల్టేజీ సమస్యలు వస్తున్నాయని కొందరు ఫిర్యాదు చేశారు.15రోజుల్లోగా సమస్యలు పరిష్కరించి సంబంధిత వినియోగదారునికి సమచారం ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఫోరం టెక్నికల్ సభ్యులు తిరుమలరావు, ఫైనాన్ససభ్యులు చరణ్‌దాస్,సభ్యులు నరేందర్, డీఈఈ మధుసూదన్, ఏడీఈ సత్యనారాయణ ఏఈలు రమేష్ బాబు, యాకయ్య, వంశీ, ప్రజాప్రతి నిధులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

గడప.. గడపకు... తీసుకువెళ్లాలి : రామారావు

నవతెలంగాణ-గార్ల



భారత్ జోడో మేళా పేరుతో ఈనెల 26వ తేదీ నుంచి హాత్ సే హాథ్ జోడో యాత్ర ద్వారా యువతను లక్ష్యంగా చేసుకొని గడపగడపకు రాహుల్ గాంధీ సందేశాన్ని తీసుక వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.స్థానిక వర్తక సంఘం భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రామారావు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేయి చేయి కలుపుదాం యాత్రలు ఈ నెల 26 నుంచి రెండు నెలల పాటు జరుగుతాయని, బ్లాక్‌లోని ప్రతి గ్రామం పోలింగ్ బూత్ వరకు యాత్ర వెళుతుందన్నారు. సాదా బైనామలో దరఖాస్తుదారులందరికీ రైతుబంధు, భీమా, యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన దళితులు అందరికీ దళిత బంధు పథకాన్ని వర్తింప చేయాలని, కేంద్రంలోబిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగడతామన్నామని తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సంస్థ గత ఎన్నికలపై చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిటీసిలు మాళోత్ వెంకట్‌లాల్, ధనియాకుల రాజకుమారి, పసుపు లేటి సుజాత, నాయకులు జె.శ్రీనివాస్, టి. కష్ణ గౌడ్, జి.శ్రీను, శంషాద్‌బేగం,రామారావు,యం.రాముగౌడ్,భీముడు,బి.అర్జున్, మాణిక్య రావు, కమల, పార్వతి, వినోద తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ

నవతెలంగాణ-గార్ల

చిన్నారులకు ఏడు నెలల నుండి పెట్టాల్సిన పోషకాహార విలువ లపై ప్రతి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డోర్నకల్ సిడిపివో ఎల్లమ్మ అన్నారు. మండలంలోని ముల్కనూరు, గార్ల సెక్టర్‌లకు బుధవారం సంయుక్తంగా నిర్వహించిన పోషణ అభియాన్ శిక్షణలో మాట్లాడారు. తల్లులు నవజాత శిశువుల సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకునేలా అంగన్‌వాడీలు నిరంతరం పర్యవేక్షణ జరపాలని చెప్పారు. శిశువులకు ఎలాంటి ఆహారం పెట్టాలి,రోజుకు ఎన్ని సార్లు పెట్టాలనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శారదా, పిసి చక్రవర్తి, అంగన్ వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు అయిన మహిళలకు కేసీఆర్ కిట్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, సర్పంచ్ భూక్య బుజ్జిలు కోరారు. పిహెచ్‌సి ఆధ్వర్యంలో మండలంలోని మర్రిగూడెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో బుధవారం మాత శిశు సంరక్షణా అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. పి హెచ్‌సీలలో కాన్పులు, సాధారణ కాన్పులు పట్ల గర్భిణీలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సదస్సులో వైద్య అధికారి, సిబ్బంది ఇస్మాయిల్, రాధాకృష్ణ, బుజ్జమ్మ, ఏఎన్‌యంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలి

రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి తూపు రాణి సీతారాం

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ ఆల్ పేన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మహబూబాద్ జిల్లా మూడవ రాష్ట్ర మహాసభలు ఈనెల 18న మానుకోట పట్టణంలో జరగనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి తూపురాని సీతారాం తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో బుధవారం జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఈనెల 18న మానుకోటలోని గంగపుత్ర భవనం హనుమంతుని గడ్డ ప్రాంతంలో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకా అవిష్కరణ, ఉద్యమ పతాకావిష్కరణ చేయబడతాయన్నారు. ఈ మహాసభలకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజర్ అవుతుండగా, జిల్లా కలెక్టర్ కే.శశాంక్ విశిష్ట అతిథిగా పాల్గొంటారని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కాగిత వీరయ్య, మండల కార్యదర్శి గోడిశాల వీరయ్య, మం డల అధ్యక్షులు వై.రామ్మూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సమ్మెట వీరస్వామి, మండల కోశాధికారి కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

చదువుకు మించిన ఆస్తి లేదు : ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని తానంచర్ల హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు పి.జనార్దన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏకాగ్రతతో కష్టపడి చదివితే అసాధ్యం కానిది ఏదీ లేదని, ప్రస్తుత తరుణంలో చదువుకు మించిన ఆస్తి ఏదీ లేదని, పై స్థాయికి ఎదగడానికి పదవ తరగతి పరీక్షలు దిక్సూచి లాంటివన్నారు. పదవ తరగతి విద్యార్థులకు అదనపు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థుల అల్పాహారం కోసం కళాశాల తరపున రెండు వేల రూపాయలు అందించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఈ రకంగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మరిపెడ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి.వీరస్వామి,బి.మురళీమోహన్,డి.రమణ, డి.చంద్రబాను, పాఠశాల ఉపాధ్యాయులు బి.దేవేందర్, పి.త్రివేణి, బి.రాజు, పి. యాదగిరి, వి.సాంబశివరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై 'నవతెలంగాణ' నిరంతర పోరాటం
ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ప్రజా సమస్యలపై నవతెలంగాణ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. బుధవారం నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జర్నలిస్ట్ చీకటి వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ అంజయ్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాసమస్యలు వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేస్తుందని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో ఈ పత్రిక ముందుంటుందని కొనియాడారు. కష్టజీవులకు బాసటగా నిలిచి కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బిజ్జాల వెంకటరమణ, నారాయణ రాజు, మెరుగు రమేష్, గౌడ్, లకావత్ యాదగిరి నాయక్, పంజాల శ్రీకాంత్, చిలుకమారి భాస్కర్, పంజాల శ్రీకాంత్, నల్లపు రాజు, కస్తూరి పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు ముమ్మరంగా ఏర్పాట్లు
ట్రాఫిక్ దారి మళ్లింపు - వాహనదారులకు సూచనలు పోలీస్ ఆంక్షలు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మహబుబాబాద్ జిల్లాలో నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభత్సవనికి ఈనెల 12న వస్తున్న సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర ఆదేశాల మేరకుపోలీసులు వాహనాలను దారి మళ్లించారు. మానుకోట చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పాలకుర్తి నియోజకవర్గం, నెల్లికుదురు, తోర్రురు, కేంద్రల నుండి మీటింగ్ కు వచ్చే వాహనాలు నెళ్ళికుదురు, ఇనుగుర్తి కేసముద్రం మీదీగా ఎన్‌టీఆర్ స్టేడియం నుండి నర్సంపేట బైపాస్, పూలే జంక్షన్, ఫ్లైఓవర్ మీదుగా పార్కింగ్ ప్లేస్‌కి వెళ్లాలని, మరిపెడ, సీరోలు, కురవి నుండి వచ్చే వాహనాలు. సలార్ తండ మీదిగా మొగిలిచర్ల నుండి అనంతారం టెంపుల్ రైల్వే గేట్ నుండి ఫ్లైఓవర్ మీదుగా పార్కింగ్ ప్లేస్ కి వెళ్లాలని ఎస్పీ శరచంద్ర సూచించారు. గుడూరు, బయ్యారం నుండి వచ్చే వాహనాలు జ్యోతిరావు పూలే జంక్షన్ నుండి ఫ్లైఓవర్ మీదుగా పార్కింగ్ ప్లేస్‌కి వెళ్లాలని సూచించారు. చిన్నగూడురు నుండి వచ్చే వాహనాలు మూడుకోట్లు సెంటర్ నుండి సీపీఐ ఆఫీస్ నుండి రైల్వేగేట్ మీదగా ఎఫ్‌ఆర్‌వో సెంటర్ నుండి పూలే జంక్షన్ నుండి ఫ్లైఓవర్ మీదుగా పార్కింగ్ ప్లేస్ కు వెళ్లాలని సూచించారు. మహబూబాబాద్ పట్టణంలోని మీటింగ్ కు వచ్చే వాహనదారులు ముత్యాలమ్మ టెంపుల్ నుండి రైల్వే గేట్ మీదుగా ఫ్రో సెంటర్,పులే జంక్షన్ నుండి ఫ్లైఓవర్ మీదుగా వెళ్లాలని సూచించారు. పాస్‌లు ఉన్న వాహనాలు మాత్రమే మీటింగ్ కు అనుమతి ఉన్నట్లు తెలిపారు. డ్రైవర్లు వాహనాలను రోడ్లపైన, పక్కన ఆపకూడదు అని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, ఓవర్ లోడ్‌తో నడపరాదు అని, ఫ్లైఓవర్ నుండి సలార్ తండకి ఎటువంటి వాహనాలు అనుమంతించబడవు హనీ ఎస్పీ తెలిపారు. కలెక్టరేట్ పక్కనున్న ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్ పక్కన వెనుకాల పార్కింగ్ స్తలము ఉంటుందని తెలిపారు. ఇల్లందు, బయ్యారం నుండి మరిపెడ రూట్ కి వెళ్ళు వాహనాలు అనంతారం గేట్ నుండి మొగిలిచర్ల నుండి సాలర్ తండ్ మీదుగా వెళ్ళవలెన అని సూచించారు. గూడురు నుండి మరిపెడ రూట్ కి వెల్లు వాహనాలు నర్సంపేట బైపాస్ నుండి పూలే జంక్షన్ నుండి ఆర్తి గార్డెన్ నుండి అనంతారం గేట్ మీదుగా మొగిలిచర్ల నుండి కురవి మీదిగా వెళ్ళవలెను అని సూచించారు. మరిపెడ నుండి గూడూరు వెళ్ళు వాహనదారులు సలార్ తండా అనంతరం గేట్ మీదుగా వెళ్ళగలరు అని ఎస్పీ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఉదయం 9:00 నుండి మధ్యా హ్నం 2:00 వరకు వాటిని తల్లపూసపల్లి రోడ్ వైపు నుండి మూడుకోట్లు నుండి ముత్యాలమ్మ టెంపుల్ నుండి నెహ్రూ సెంటర్ అండర్ బ్రిడ్జి నుండి కురవి గేట్ నుండి వచ్చే వాహనాలను అనుమంచించబడవు. జిల్లా ప్రజలు పోలీస్ వారికి సహకరించగలరు.

రాజమ్మకు ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోనిఇర్సులావురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కేశ నిరంజన్ నాయనమ్మ కేశ రాజమ్మ (81) స్వర్గస్తులయ్యారు. వారి భౌతిక కాయానికి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి, ఎంపిటిసి మోహన్ జీ బానోత్ పూలమాలతో నివాళులర్పించి, ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాట్ల సంపత్, మధుకర్ రాజు, వెంకన్న, ఉపేందర్, మహేష్, కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నిరంజన్ కుటుంబానికి పరామర్శ

మండలంలోని ఇర్సులాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బుత్ ఎన్ రోలర్ కేస.నీరంజన్ నాయనమ్మ కేస రాజమ్మ (కాంగ్రెస్ పార్టీ నాయకురాలు) బుధవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మహిళ నాయకురాలు గుండెబోయిన నాగమణి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కేస.రాజమ్మ పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామానికి చెందిన ర డపాక ఎల్లయ్య ఇటీవల కాలంలో మతి చెందాడు. బుధవారం ఎంపీపీ రడపాక సుదర్శన్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రవి, విద్య కమిటీ చైర్మన్ రాజు, సునీల్ తదితరులు ఉన్నారు.

కన్నవారు వదిలేస్తే అక్కున చేర్చుకున్న పోలీసులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి





నూతనంగా గృహ నిర్మాణం చేసి అప్పగించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని ఇందిరా నగర్ గ్రామానికి చెందిన గొర్రె మార్తమ్మ,, ఆమె కూతురు భూమి అమ్ముకొని వెళ్లిపోయింది. ఆమెకు ఇల్లు లేక బస్టాండ్‌లో జీవనం సాగిస్తుండగా, దాన్ని పరిశీలించిన కాజీపేట ఏసీపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, ఎలుకతుర్తి సిఐ శ్రీనివాస్,ఎస్సై జక్కుల పరమేష్, ములుకనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్,వంగర ఎస్సై మౌనిక, ధర్మసాగర్ సిఐ రమేష్‌లు సహాయం చేసి దాతల సాయంతో, నూతన గృహం నెల రోజుల్లో, నిర్మాణం చేసి, బుధవారం డిసిపి అశోక్ కుమార్ చేతుల మీదగా గృహప్రవేశం చేయించారు. అదే కాకుండా బ్రతకడానికి నిత్యావసర వస్తువులతో, పాటు చలికాలం దృష్టిలో చెద్దర్లు, బట్టలను సైతం అందించారు. అనంతరం ముఖ్య అతిథి డిసిపి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసులు భాగంగా పోలీసులు ప్రజలతో మమేకం కావడంతోపాటు సామాజిక సేవలో ముందుంటున్నారు. ఇదే కాకుండా ఇంతకుముందు కాజీపేట ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు 28 ఫ్యాన్లు బహుకరించారని తెలిపారు. అదేవిధంగా అన్నాసాగర్ నుండి సూరారం స్టేజి వరకు కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై గుంతలను పూడ్చి వేశారు. ఎల్కతుర్తి నుండి చింతలపల్లి రోడ్డును మరమ్మత్తు చేశారు. ఇంద్ర నగర్, కొత్తపెల్లి స్టేజి వద్ద ప్రమాదవశాత్తు వాహనాలు ఢీకొని ఇద్దరు మరణించారు. దీని దష్టిలో పెట్టుకొని రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయడంతో, ఇప్పటివరకు ఒక ప్రమాదం జరగలేదు. అదే విధంగా భీమదేవర పల్లి మండలం మానిక్యాపూర్ గ్రామానికి చెందిన ఐశ్వర్య అనే అమ్మాయికి ఎంబిబిఎస్‌సీట్ రావడంతో ఆర్థికంగా పేదవారు కావడం వల్ల చదువుల తల్లికి ఎంత కష్టం అనే వార్తను చూసి, కాజీపేట ఏసీబీ శ్రీనివాస్ స్పందించి 50 వేల ఆర్థిక సాయంతో పాటు దాతలతో మూడు లక్షల వరకు సహాయం చేయించారని పేర్కొన్నారు. ఇదేకాకుండా ఇంకాఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టిన పోలీసులను, ఏసిపి శ్రీనివాసును, సిఐ శ్రీనివాసును, ఎస్సై జక్కుల పరమేష్‌ను అభినందించారు. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడారి రమాప్రసాద్, ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ , సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత రాజు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం
అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం - జీఎస్సార్

నవతెలంగాణ-టేకుమట్ల

రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్క రోజు ధర్నా నిరసన కార్యక్రమానికికాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయని, ఎన్నికల్లో హామీ ఇచ్చినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.

ఎన్నికల ముందు ఐదు లక్షలతో ఇల్లు ఇస్తామని చెప్పి, ఇప్పుడు మూడు లక్షలు ఇస్తామనడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గంలో 3000 మంది మాత్రమే అర్హులు ఉన్నారా అని ప్రశ్నించారు. ఇల్లు లేని నిరుపేదలకు తక్షణమే ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ దుర్మార్గమైన పాలన చేస్తున్నారని మండిపడ్డారు. దేశానికి దశ దిశ నిర్దేశించే గల బలమైన నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేద ప్రజల పక్షాన ఎప్పుడూ ఉంటుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, చిట్యాల మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్, చిట్యాల మాజీ జెడ్పిటిసి రూరల్ సమ్మయ్య, చిట్యాల మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి, మండల నాయకులు సంపత్, కృష్ణారెడ్డి, లింగయ్య, రాజమౌళి, కిరణ్, దయాకర్, రమేష్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

